ninadamnews.com

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఆగస్టు 7, 2026 | సంపుటి - 22 | సంచిక 310 | వెల - 7 | పేజీలు - 12 - 8

Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



6

### విదేశీ విరాళాలపై ఆంక్షల కత్తి

కొత్త బిల్లుతో దేశంలో సేవా కార్యక్రమాలకు గండి

కేంద్రం తీరుపై మండిపడ్డ ఎంపి శశిథరూర్

### ఉమెన్ సేఫ్టీ వింగ్ కస్టడీలో ఉదయ్ కృష్ణారెడ్డి




2

- ట్రైనీ ఐపిఎస్‌ను ప్రశ్నిస్తున్న పోలీసులు
- నేటితో ముగియనున్న పోలీస్ కస్టడీ

వివరాలు 2లో..

### బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం





2

రూ.23,731 కోట్ల 'గోబర్దన్ పథకం

కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

తెహల్కా ఎడిటర్‌కు

### పదేళ్ల జైలు



- లైంగిక దాడి కేసులో శిక్ష ఖరారు చేసిన కోర్టు
- రెండువారాల్లోగా లొంగిపోవాలని ఆదేశం
- రాజకీయంగా తనపై కక్షసాధింరన్న తేజ్‌పాల్

వివరాలు 6

## ఆగస్టు 15 నుంచి కొత్త తెల్ల రేషన్ కార్డుల పంపిణీ



**హైదరాబాద్,ఆగస్టు6(నినాదం):** తెలంగాణలో తెల్లరేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 15 నుంచి కొత్త తెల్ల రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.అర్హులైన 1.05 కోట్ల మంది పేదలకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేషన్‌కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజున మొత్తం 119 నియోజకవర్గాల్లో ఒకేసారి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని చెప్పారు.

# శరవేగంగా..

## యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు

కులమతాలకతీతంగా విద్యార్థులందరికీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యా అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల (YIIRS) నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో బాలురు, బాలికలకు ఒక్కోటి చొప్పున ఈ స్కూళ్లను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు.

- 105 నియోజకవర్గాల్లో ఆధునిక విద్యా ప్రాంగణాలు
- వివిధ దశల్లో 86 పాఠశాలలు
- ఇప్పటికే రూ.1,144.85 కోట్ల నిధుల విడుదల



**హైదరాబాద్,ఆగస్టు6(నినాదం):** రాష్ట్రంలో ఇప్పటి వరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు వేర్వురుగా వసతిగృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లు ఉండేవి. ఇవి విద్యార్థుల మనుస్సుల్లో చిన్నతనం నుంచే తామంతే వేర్వేరనే భావన కల్పించేవి. ఈ హద్దులను చెరిపివేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులందరినీ ఒకే చోట చేర్చి వారికి నాణ్యమైన విద్యను అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ పాఠశాలలకు రూపకల్పన చేశారు. మొదటి విడతగా 105 నియోజకవర్గాల్లో ఒక్కో స్కూల్ చొప్పున నిర్మించనున్నారు. ఇందులో ఇప్పటికే 86 స్కూళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉండగా, 19 పాఠశాలలకు పరిపాలన పరమైన అనుమతుల ప్రక్రియ తుది దశకు చేరుకుంది.

ప్రభుత్వం తొలి దశల్లో 86 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. వీటిలో 78 పాఠశాలల నిర్మాణ పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. వీటి పనులు జోరుగా సాగుతున్నాయి. ఆదిలాబాద్, గజ్వేల్ నియోజకవర్గాల్లో టెండర్ల ప్రక్రియ పూర్తయి, పనుల ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ముథోల్, బోథ్, నిర్మల్ నియోజకవర్గాల్లో టెండర్ల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోంది. సిర్పూర్, కామారెడ్డి, దుబ్బాక నియోజకవర్గాల్లో పాఠశాలల నిర్మాణానికి అవసరమైన స్థలాలను ఇటీవలే కేటాయించగా, ప్రస్తుతం వాటికి సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్‌లు) సిద్ధమవుతున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని గుర్తించగా, చాంద్రాయణగుట్టలో స్థల ఖరారు ప్రక్రియ కొనసాగుతోంది.

### భారీగా నిధుల విడుదల

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.1,144.85 కోట్ల నిధులు విడుదల చేసింది. నిధులు అందుబాటులో ఉండటంతో అనేక నియోజకవర్గాల్లో నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. పలు ప్రాంతాల్లో ఫౌండేషన్ పనులు పూర్తవగా, మరికొన్ని చోట్ల భవన నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి.




### పరిపాలన అనుమతులకు మరో 19 పాఠశాలలు

మొత్తం 105 నియోజకవర్గాల్లో ఇప్పటికే 86 పాఠశాలల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతుండగా, మిగిలిన 19 నియోజకవర్గాలకు సంబంధించిన ప్రక్రియ కూడా వేగంగా ముందుకు సాగుతోంది. కోరుట్ల, జనగామ, హుజురాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, అలంపూర్, సిద్దిపేట, నర్సాపూర్, సంగారెడ్డి, జహీరాబాద్, ఎల్.బి.నగర్, మహేశ్వరం, సూర్యాపేట, ఉప్పల్, బాల్కొండ, నిజామాబాద్, కూకట్‌పల్లి, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేసి, పరిపాలన అనుమతుల కోసం ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. ఈ అనుమతులు లభించిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభం కానుంది.

### విద్యా రంగంలో మైలురాయి..

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తోంది. పరిపాలన అనుమతులు, టెండర్లు, నిధుల విడుదల, నిర్మాణాల పురోగతి అన్నీ సమాంతరంగా సాగుతుండటంతో రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఈ ఆధునిక విద్యా ప్రాంగణాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

### పారదర్శకంగా అంచనాలు..

ఇంజనీరింగ్ డిజైన్లు, ప్రస్తుత షెడ్యూల్ ఆఫ్ రేట్స్ ను ఆధారంగా చేసుకుని నిర్మాణ వ్యయ అంచనాలను పారదర్శకంగా రూపొందించారు. ఫలితంగా గతంలో నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాల కంటే తక్కువ నిర్మాణ వ్యయంతోనే అత్యాధునిక వసతులతో ఈ స్కూళ్ల నిర్మాణం సాధ్యమవుతోంది. ఒక్కో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో సుమారు 2,650 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా రూపకల్పన చేశారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం సుమారు 5.36 లక్షల చదరపు అడుగులు ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

### అత్యాధునిక ప్రమాణాలు..

గ్రామీణ ప్రాంతాలతో పాటు వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు కూడా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల మేరకు విద్యను అందించేలా ఈ పాఠశాలలకు రూపకల్పన చేశారు. ఆధునిక తరగతి గదులు, డిజిటల్ బోధన–అభ్యసన సౌకర్యాలు, అత్యాధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, విశాలమైన డార్మెటరీలు, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన క్రీడా మైదానాలు, డైనింగ్ బ్లాక్‌లు, బోధన, బోధనేతర సిబ్బందికి నివాస గృహాలతో సుమారు 25 నుంచి 30 ఎకరాల విస్తీర్ణంలో ఈ విద్యా ప్రాంగణాలు రూపుదిద్దుకుంటున్నాయి.

## నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక

- రాజ్‌పూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు
- సింగరేణి చరిత్రలో మరో మైలురాయి
- బొగ్గు రాకపై డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆనందం



**మంచిర్యాల,ఆగస్టు6(నినాదం):** సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ`10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు.

తరువాయి 2లో..



### ఎల్‌కెజికే లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారు


- విద్య వ్యాపార వస్తువుగా మారింది
- నిరుద్యోగం, ఫీజుల దోపిడీ,ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యంపై పోరు
- క్యా బోల్తీ పబ్లిక్ పేరిట.. దేశ వ్యాప్త పర్యటనలు
- ప్రెజర్ గ్రూపుగా పనిచేసేందుకే నిర్ణయం
- కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే

2




### నకిలీ ఎన్‌వోసిలపై కొనసాగుతున్న విచారణ

- మరో 48 కాలేజీల చిట్టాను అందచేసిన హైడ్రా
- కాలేజీలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం



### జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్,ఆగస్టు6(నినాదం):** ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సిద్దాంతకర్తగా తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని ఆయన కొనియాడారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## జగన్ అండ్ కోని కంట్రోల్ చేయడం 2 నిముషాల పని

### రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తున్న వైకాపా

- డిఎస్పీపై కావాలనే నానా యాగీ చేస్తున్నారు
- పొగాకు రైతుల వద్దకు వెళ్లి హంగామా చేశారు
- రైతన్నల పొలాలను ధ్వంసం చేసి..వారిని క్షోభ పెట్టారు
- జగన్ అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలి
- కేబినేట్‌లో మంత్రులతో సిఎం చంద్రబాబు



వివరాలు 5లో..

## గోదావరి ప్రాజెక్టులకు సమాధి

### ఎపి డైరెక్షన్‌లో నడుస్తున్న జీఆర్‌ఎంబీ

- తెలంగాణకు జై అనని రేవంత్ సిఎంగా ఉన్నారు
- జయశంకర్ ఆరాటం.. కెసిఆర్ పోరటంతోనే తెలంగాణ సాకారం
- జయశంకర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన హరీష్ రావు



వివరాలు 2లో..

సచివాలయం ప్రాంగణంలో

## ఘనంగా బోనాల ఉత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వివరాలు 2లో..



# సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**హైదరాబాద్,ఆగస్టు6(నినాదం):**
తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచివాలయ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో ప్రధాన కార్యదర్శి పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సుభిక్షం, శాంతి, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు.

# 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

**అర్హులకు ఆహార భద్రతను విస్తరించచడమే లక్ష్యం**

**పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్ : తెలంగాణలో నూతన పీడీఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం తుది ముహూర్తం ఖరారు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏక కాలంలో పంపిణీ ప్రక్రియ మొదలవుతుంది. స్వాతంత్య□ దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమాలు సాగుతాయి. కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రతి నియోజకవర్గంలో పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఆర్డీవోలకు అప్పగించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ వేడుకలు జరగనున్నాయి. కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.




# ఉమెన్ సేఫ్టీ వింగ్ కస్టడీలో ఉదయ్ కృష్ణారెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు6(నినాదం):**
ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటల వరకు కస్టడీ కొనసాగనుంది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉమెన్ సేఫ్టీ డీసీపీ లావణ్య నాయక్ ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో డీసీపీ .. అత్తాపూర్ పీఎస్‌కు చేరుకున్నారు. కృష్ణారెడ్డిని డీసీపీ పర్యవేక్షణలో సీఐ జ్యోత్స్న విచారిస్తున్నారు. కస్టడీలో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. విచారణలో కీలక ఆధారాలు సేకరించే దిశగా పోలీసులు దృష్టి సారించారు. ప్రధానంగా మిస్సైన మొబైల్ ఫోన్‌పై పోలీసులు ఫోకస్ పెట్టారు. ఉదయ్ కృష్ణారెడ్డి రెండో మొబైల్ పైన ఆరా తీస్తున్నారు. మిస్సైన రెండో మొబైల్ దొరికినట్లయితే మరికొన్ని కీలక అంశాలు బయటపడే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఉదయ్‌కు సంబంధించిన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్‌ను పోలీసులు సీజ్ చేసి ఎఫఎసఎల్‌కు పంపించారు. హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణారెడ్డిని గత నెల 28న పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ అధికారులు ఉప్పరపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. రెండు రోజుల పాటు కస్టడీకి న్యాయస్థానం అనుమతిచ్చింది. ఈ నేపథ్యంలోనే ఉదయ్ కృష్ణారెడ్డిని కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. మహిళా ట్రైనీ ఐపీఎస్‌తో పరిచయం, లైంగిక వేధింపులు, తదితర అంశాలపై పోలీసుల విచారణ కొనసాగనుంది.

# బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

**న్యూఢిల్లీ, నినాదం:**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయించారు. రూ.23,731 కోట్ల 'గోబర్ధన' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2026`27 నుంచి 2035`36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి చేయనుంది. దేశీయ అఃఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.

# గోదావరి ప్రాజెక్టులకు సమాధి

**సిద్దిపేట,ఆగస్టు6(నినాదం):**
కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు.గోదావరిలో 380 టిఎంసిల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం ముఖ్యంగా నీళ్ల కోసమే వచ్చిందని గుర్తుచేసిన హరీశ్ రావు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మ డేళ్లయినా ప్రాజెక్టులకు సంబంధించి ఒక్క అనుమతి కూడా తీసుకురాలేకపోయిందని దుయ్యబట్టారు. గతంలో 18 సార్లు జీఆరఎంబీ సమావేశాలు జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించినా,ఆనాడు తెలంగాణ ప్రభుత్వం వాటిని తిప్పికొట్టి అన్ని అనుమతులు సాధించిందన్నారు. కానీ నేడు చరిత్రలో తొలిసారిగా గతంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసి, రివ్యూ చేయాలనే అంశాన్ని జీఆరఎంబీ అజెండాలో చేర్చడం శోచనీయమన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులు, నీళ్లపై కనీస సోయి లేదని, ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆరఎంబీ అజెండాను మార్పించాలని, ప్రభుత్వం వద్ద చిత్తశుద్ధి ఉంటే ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు. సమ్మక్క` సారక్క ప్రాజెక్ట్‌కు హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చాక ప్రభుత్వం ఎందుకు వదులు కుంటుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఖాఖ స్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించే విషయంలో ఏపీ సర్కార్‌తో తెలంగాణ సర్కార్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు.జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పూర్తిగా త్యాగం చేశారని, కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని హరీశ్ రావు తెలిపారు. మొదట అజెండాలో లేదన్నారని, ఆ తర్వాత ఢిల్లీ విటింగ్‌లో చేర్చారని, సమావేశానికి హాజరుకామని చెప్పి వెళ్లి సంతకాలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం కోర్టులలో వేసిన పిటిషన్ల నిర్వహణ రాక అట్టర్ ఎ `లాప్ అయిందని, కనీసం రిట్ పిటిషన్ వేయడం కూడా ఈ ప్రభుత్వానికి రావడం లేదని ఎద్దేవా చేశారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి**

బోధన్ : నాటిన ప్రతీ మొక్కను సరంక్షించాలని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి అన్నారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆమె అధికారులు, కౌన్సిలర్లతో కలిసి గురువారం వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ అధ్యాపకులు నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలను విద్యార్థులకు అప్పగించాలని అన్నారు. నాటిన మొక్కలు ఏపుగా పెరిగి వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు దోహదం చేస్తాయని ఆమె అన్నారు. మొక్కలు నాటడం ముఖ్యం కాదని, నాటిన ప్రతీ మొక్క సంరక్షించాలని, ఇందుకు మనమందరం బాధ్యతగా మెదలాలని పద్మావతి అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో సుమారు వందకు పైగా వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, అంకుదామోదర్, గుమ్ముల అశోక్ రెడ్డి నాయకులు పాషా మొయినొద్దీన్, తలారి నవీన్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్యా బోల్తీ పబ్లిక్ పేరిట.. దేశ వ్యాప్త పర్యటనలు

**విద్య వ్యాపార వస్తువుగా మారింది**

**ఎల్‌కెజికే లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారు**

**నిరుద్యోగం, ఫీజుల దోపిడీ,ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యంపై పోరు**

**ప్రెజర్ గ్రూపుగా పనిచేసేందుకే నిర్ణయం**

**కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే**

**ముంబై,ఆగస్టు6(నినాదం):**
<

కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక' అంటే ప్రజలు ఏమంటున్నారు... పేరుతో కొత్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. విద్యార్థి నిరసనలతో దేశం దృష్టి ఆకర్షించిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కీలక ప్రకటన చేసింది. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 'క్యా బోల్తీ పబ్లిక' పేరిట జాతీయస్థాయి ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించింది. ప్రజల ఆందోళనలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవడం, అభిప్రాయాలను తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని స్పష్టం చేసింది. సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా పర్యటించి ప్రతి ఒక్కరితోనూ మమేకమవుతామని తెలిపారు. సీజేపీ ఒక రాజకీయ పార్టీగా మారకుండా ఒక ఒత్తిడి బృందంగానే కొనసాగుతుందని దీప్కే ప్రకటించారు. మహారాష్ట్రలో నిర్వహించిన పార్టీ ప్రధాన బృంద



సమావేశం అనంతరం దీప్కే ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశం లేదని, ప్రజల తరపున ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రెషర్ గ్రూప్‌గా పనిచేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో తగ్గుతున్న విశ్వాసం వంటి అంశాలపై ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మన దేశంలో సంస్థాగత జవాబుదారీతనం ప్రమాదకర స్థితిలో ఉంది. ఇది మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రమాదకర సంకేతం. గతంలో ఓటర్లు ప్రభుత్వాన్ని ఎన్నుకునేవారు. ఈ రోజు ఎవరు ఓటు వేయాలో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ప్రజాస్వామ్యం ఇలా పనిచేయదు. మనం ఎన్నికల సంఘం జవాబుదారీతనాన్ని సరిదిద్దాలి. మనం ఇది చేసేంత వరకు దేశంలో ఎన్నికల అవకతవకలు కొనసాగుతాయి' అని దీప్కే పేర్కొన్నారు. నిరుద్యోగం దేశంలో ఒక ప్రధాన సమస్య అని, దీనిని దేశవ్యాప్త సమస్యగా పరిగణిస్తామని దీప్కే తెలిపారు. భారతీయ కుటుంబాలకు నాణ్యమైన విద్య రోజురోజుకూ భారంగా మారుతోందని, అందుకే ఆ అంశంపైనే తొలుత తాము దృష్టిసారిస్తామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తెలిపారు. సెప్టెంబర్ నుంచి ప్రజల్లోకి వెళ్తామని వి□డియా వేదికగా తెలియజేశారు. ఒకటో తరగతికే ఫీజులు రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని పాఠశాలల్లో ఇంకా ఎక్కువే ఫీజులు ఉంటున్నాయి. మధ్యతరగతి కుటుంబాలు ఆ మొత్తాన్ని ఎలా భరిస్తాయి. ఈ ఖర్చుల వల్ల ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఆ భారం తగ్గాలని మా పార్టీ కోరుకుంటోంది. తల్లిదండ్రులు పిల్లలకు ఉన్నత విద్య అందించాలనుకున్నప్పుడు దానిని వారు భారంగా భావించకూడదు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చెప్పిన ప్రకారం.. విద్య ప్రాథమిక హక్కు. గత కొన్నేళ్లుగా అది ఒక వ్యాపారంగా మారిపోయిందని దీప్కే ఆందోళన వ్యక్తంచేశారు. తమ ప్రచారంలో పాల్గొనాలనుకునేవారు అధికారిక క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయాలని సూచించారు. ఆ క్యూఆర్ కోడ్‌లను విడియా సమావేశంలో ప్రదర్శించారు. సభ్యత్వం పూర్తిగా ఉచితమని చెప్పారు. మోసపూరిత చెల్లింపు అభ్యర్థనల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా... ఒత్తిడి తెచ్చే సంస్థగా సీజేపీ పనిచేస్తుందని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రజలు ఉదయం ఒక పార్టీకి ఓటేస్తే సాయంత్రంకల్లా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఆయన అన్నారు.

# నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక

మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ`10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ



ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోవిOటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ`10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది.

# నకిలీ ఎన్‌వోసిలపై కొనసాగుతున్న విచారణ

**మరో 48 కాలేజీల చిట్టాను అందచేసిన హైడ్రా**

**కాలేజీలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం**

హైదరాబాద్ : ఇంటర్ కాలేజీల నకిలీ ఫైర్ ఎనఓసీల వ్యవహారంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది. మరో 48 కాలేజీల చిట్టాను హైడ్రా అధికారులు పోలీసులకు అందజేశారు. విచారణలో భాగంగా ఒకే తరహాలో నకిలీ ఎనఓసీలు తయారు చేసినట్లు గుర్తించారు. దాదాపు 56 కాలేజీలు నకిలీ ఎనఓసీలు సమర్పించినట్లు గుర్తించిన హైడ్రా.. మరో 176 కాలేజీలపై విచారణ జరుపుతోంది. ఐదు అంతస్తులలోపు ఉన్న భవనాల అనుమతుల కోసం ఫైర ఎనఓసీలను హైడ్రా ఇస్తుంది. ఆఫ్‌లైన్‌లో ఎనఓసీలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఎనఓసీల కోసం హైడ్రాకు దరఖాస్తు చేయకుండానే నకిలీలు సృష్టించి ఇంటర్ బోర్డుకు కాలేజీలు సమర్పించినట్లు విచారణలో వెల్లడైంది. ఒక్కొక్క యOనివర్సిటీకి రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలను కాలేజీ యాజమాన్యాలు ఖర్చుపెట్టినట్లు తెలుస్తోంది. ఎన్‌వోసీల కోసం జీహెచఎంసీ, హైడ్రా, ఫైర్ మాజీ డీజీల సంతకాలను ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. ఆయా కళాశాలల యాజమాన్యాలను అదుపులోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు. హైడ్రా నివేదిక, పోలీసుల విచారణలో బయటపడ్డ అంశాలను ఆధారంగా చేసుకుని కాలేజీ యజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# గోవా లైంగిక దాడి కేసు

**తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు**

ముంబై : 2013 నాటి లైంగిక దాడి కేసులో తెహెల్కా మాజీ సంపాదకుడు తరుణ్ తేజ్‌పాల్‌ను బాంబే హైకోర్టులోని గోవా ధర్మాసనం దోషిగా నిర్ధారించింది. 2021లో మాపుసా కోర్టు ఇచ్చిన తీర్పును ఈ ధర్మాసనం రద్దు చేసింది. జస్టిస్ డాక్టర్ నీలా గోఖలే, జస్టిస్ అమిత్ జమ్సందేకర్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ తీర్పును వెలువరించింది. ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. అతడికి విధించిన శిక్షను ధర్మాసనం ప్రకటించనుంది. గోవా ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. కుమార్తె వయస్సు ఉన్న యువతితో అతడు ఈ విధంగా వ్యవహరించారని తెలిపారు. బాధితురాలు పదే పదే తిరస్కరించినప్పటికి తేజ్‌పాల్ తన ప్రయత్నాలను కొనసాగించాడని పేర్కొన్నారు. అదీకాక మ్యాగజైన్ సంపాదకుడిగా అతడు గౌరవమైన స్థానంలో ఉన్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిందితుడు తరుణ్ తేజ్‌పాల్‌కు గరిష్టంగా శిక్ష విధించాలని ఈ సందర్భంగా కోర్టుకు తుషార్ మెహతా విజ్ఞప్తి చేశారు. 2013లో గోవాలోని ఓ రిసార్ట్ వేదికగా తెహెల్కా పత్రిక థింక్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా మ్యాగజైన్ సంపాదకుడు తరుణ్ తేజ్‌పాల్ తనపై లైంగిక దాడి చేశాడని సహోద్యోగి ఆరోపించారు. మరికొద్దిసేపట్లో కోర్టు అతడికి శిక్ష విధించనుంది. ఈ నేపథ్యంలో తేజ్‌పాల్ స్పందించారు. తనపై దయ చూపాలని ధర్మాసనాన్ని అభ్యర్థించారు. తన వయస్సు 62 ఏళ్లని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తాను బాధితుడిని నమ్ముతున్నానని అన్నారు. తనకు భార్య కూడా ఉందని పేర్కొన్నారు. అంతకు మించి చెప్పడానికి ఏవిO లేదంటూ తేజ్‌పాల్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా జయశంకర్ సార్ జయంతి

**పలు గ్రామాల్లో సార్‌కు నివాళి**

నిజామబాద్ : ఉమ్మడి జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. స్వర్ణకార సంఘం భవనంలో ఆయన చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు హనుమాన్లు చారి మాట్లాడుతూ జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ప్రధాన సిద్ధాంతకర్త అని గుర్తు చేశారు. తన జీవితాన్ని ప్రాంతీయ హక్కుల పరిరక్షణకు అంకితం చేశారని, కాకతీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సిలర్‌గా పనిచేసిన గొప్ప విద్యావేత్త అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు చిరస్మరణీయమని పిట్లం తహసీల్దార్ మహేందర్ అన్నారు. పిట్లం తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మహేందర్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మేధోబలాన్ని అందించిన మహనీయుడు అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా చాటి చెప్పి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. నిరాడంబర జీవనం, నిజాయితీ, నిబద్ధతతో సమాజానికి ఆదర్శంగా నిలిచిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. బాన్సువాడ డివిజన్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త, ప్రొపెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను బీఆరఎస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారం, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, బీఆరఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మక్బూల్, తదితరులు పాల్గొన్నారు.

# మా టీచర్ మాకే కావాలి.. విద్యార్థుల ఆందోళన

**విద్యార్థుల కోరిక మేరకు టీచర్‌ను రప్పించిన ఎంఇవో**

ఖమ్మం : 'మా టీచర్ మాకే కావాలి' అంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు గురువారం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల ఉన్నత పాఠశాల గేటుకు తాళం వేసి చేపట్టిన ఆందోళనకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఆందోళన విషయం తెలుసుకున్న ఎంఈఓ మురళీమోహన్‌రావు పాఠశాల వద్దకు చేరుకుని విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో జరిగిన పరిణామాలపై చర్చించిన ఎంఈఓ పొరపాటు జరిగిందని అంగీకరించినట్లు ఆందోళనకారులు తెలిపారు. అనంతరం సోషల్ ఉపాధ్యాయురాలు స్రవంతిని తిరిగి రేమిడిచర్ల ఉన్నత పాఠశాలకు పిలిపించి, అక్కడే విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు బోధన కొనసాగించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. స్రవంతి రేమిడిచర్ల పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు బోధిస్తున్నారని, ఆమెను ఇతర పాఠశాలకు కేటాయించడంతో విద్యార్థుల చదువుకు ఇబ్బందులు ఏర్పడతాయని తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ డిమాండ్‌పై అధికారులు సానుకూలంగా స్పందించడంతో ఆందోళన విరమించినట్లు తెలిపారు. ఈ నిర్ణయంపై అంతా హర్షం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించిన ఎంఈఓకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# అరుణాచల్ ప్రదేశ్‌లో భూప్రకంపనలు

**రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 5.1గా నమోదు**

ఇటానగర్ : అరుణాచల్‌ప్రదేశ్‌లోని అప్పర్ సియాంగ్ జిల్లాలో గురువారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 5.1గా నమోదయింది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కానీ జరగలేదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. ఈ రోజు తెల్లవారుజాము 5.45 గంటలకు అప్పర సియాంగ్ జిల్లాలోని పాంగిన్‌కు 116 కిలో విOటర్ల దూరంలో.. 11 కిలోవిOటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. అయితే ఈ భూకంపానికి ముందు మOడు చిన్న ప్రకంపనలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. అవి ఉదయం 3.40 గంటలకు 5 కిలోవిOటర్ల లోతులో 2.8 తీవ్రతతో ఒకటి.. దీని తర్వాత 3.55 గంటలకు 3.2 తీవ్రతతో మరొకటి వచ్చిందని వివరించింది. అలాగే ఉదయం 4.34 గంటలకు 2.8 తీవ్రతో ఇంకొకటి వచ్చిందని తెలిపింది. రోవైపు ఇదే రాష్ట్రంలోని షి యోమి జిల్లాలో బుధవారం భూకంపం సంభవించింది.

# మెటా తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

**తన ఖాతాను నియంత్రిండంపై ఆక్షపణ**

**ప్రధాని మోడీ ఒత్తిళ్లకు తలొగ్గద్దని సూచన**

న్యూఢి : ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌లో తన ఖాతాను ఎందుకు నియంత్రించారని ఆయన ప్రశ్నించారు. తన అకౌంట్ నియంత్రణపై మెటా అధికారులను ప్రశ్నిస్తే సరిగా సమాధానం ఇవ్వడం లేదని, ఈమెయిల్ పంపినా కూడా స్పందించడం లేదన్నారు. ప్రధాని మోదీ ఒత్తిళ్లకు తలగొద్దని మోటా సంస్థకు కేజ్రీవాల్ సూచించారు. తన సోషల్ విOడియా ఖాతాను భారత్‌లో ఎందుకు నిలిపివేశారో సంస్థ నుంచి ఎలాంటి స్పష్టత రాలేదని కేజ్రీవాల్ మండిపడ్డారు. మెటా ఇండియా కార్యాలయంలో మౌఖికంగా విచారించినా ఎలాంటి సరైన సమాధానం రాలేదని, తాము పంపిన ఈమెయిల్స్‌కు సాధారణ రసీదులు మాత్రమే వస్తున్నాయని ఆరోపించారు. ఇది చాలా చెత్త సేవ అంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ఒత్తిళ్లకు తలవంచకండి.. లేదంటే భవిష్యత్తులో దేశంలో ప్రధాని ఖాతా ఒక్కటే నడుపుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తారు' అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

## పాలకవర్గాలు లేకుండానే ముగుస్తున్న

# మండల సర్వసభ్యసమావేశాలు

### వికారాబాద్ సర్వ సభ్య సమావేశానికి హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్, ఆగస్టు 6(నినాదం ):** స్థానిక సంస్థలకు ప్రాతినిధ్యం వహించే మండల పాలక మండలి, ఎం పి పి, జడ్పిటీ సీ, ఎం పి టీ సీ లు లేకుం డానే మండల సర్వసభ్య సమావేశాలు ముగుస్తు న్నాయి. గౌరవ సభ్యులు సర్పంచ్ లు, అధికారులతో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నే గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీడి వో కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ లు హాజరైయ్యారు. శాఖల వారిగా వారి నివేదికలను నివేదించారు. ముందుగా ఏవో ప్రసన్న, ఉద్యాన వనశాఖ అధికారి ఆంజనే యులు శాఖపరమైన నివేదించారు. ఎం పి డి వో వినయ్ కుమార్ వికసిత భారత్ గ్యారంటీ రోజ్గార్ అజీవిటీ కమిషన్, గ్రామీణ వి బీ జీ రాంజీ ఉపాధి హామీ పథకం జలసిరి కార్యక్రమం వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా స్పీకర్ స్పందిస్తూ 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పనికి ఆహార పథకంగా మొదలు పెట్టినట్లు గుర్తు చేశారు. 2005లో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంగా చట్టం చేశారని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం పథకాన్ని నీరుగార్చే యత్నంలో భాగమే పేరు మార్పు చేసిందని ఆయన ఆరోపించారు. అనంతరం ఏ పి వో పథకం పనులను నివేదించారు. ఇందిర మ్మ ఇళ్ళ ప్రస్తావన వచ్చిన నేపథ్యంలో పీరంపల్లి సర్పంచ్ గురువారెడ్డి మాట్లాడుతూ మా ఊరిలో ఆరు ఇళ్ళు మంజూరైయ్యాయని ఇతర గ్రామానికి ఏకంగా 43 ఇళ్ళు ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేశారు. ట్రాన్స్ కో ఏ ఈ నరేష్ గృహజ్యోతి, తదితర సమస్యలపై నివేదించారు. ఆయా సర్పంచ్ లు, ఆయా శాఖల అధికారులు,పలు సమస్యలను అమా వేశం దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ అన్ని నియోజక వర్గాలలో సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని చర్చించి పరిష్కారకోసం కృషి చేయాలన్నారు. మంచి నీటి సమస్య పరిష్కారం కోసం భూగర్భ జల బోరు బావుల తవ్వకాలకు నీటి అన్వేషన పరీక్షలు చేయాలని అన్నారు. జిల్లా జాతీయ ఫ్యామిలి బెనిఫిట్ స్కీమ్ లో ఐదవ స్థానంలో ఉందని చెప్పారు. ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ జిల్లా లో శాంతి భద్రతలు బాగున్నాయని అన్నారు. స్పీకర్ మాట్లాడుతూ ఇరిగేషన్ ఏఈ వికారాబాద్ లో ఎన్ని చెరువులు ఉన్నాయో గుర్తించి సందర్శించాలని అన్నారు. ఫీల్డ్ ఫిటినెస్ చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ రోడ్ల నిర్మాణనికి 400 కోట్ల రూపాయలు మంజురైనట్లు చెప్పారు. వికారాబాద్ కు తన ఆయాంలో పంచాయతీ రాజ్ కు 600 కోట్ల రూపాయలు నిధులు వచ్చి నట్లు చెప్పారు. జిల్లా లో ప్రతి నియో జకవర్గానికి ఇంటిగ్రెటెడ్ స్కూల్ వస్తుందని అన్నారు. కోట్ పల్లి ప్రాజెక్ట్ కోసం 90 కోట్ల నిధులు విడుదలైనట్లు చెప్పారు. తదితర నిధుల వివరాలు ఆయన నివేదించారు. ఈ సమావేశం లో సర్పంచ్లు, అధికారులు పాల్గొన్నారు.

---

## మద్రాస్ వద్ద హై కోర్టు ఆఫ్ జూడికేచర్‌లో
**(సాధారణ అసలు సివిల్ అధికార పరిధి)**

**App. No.3264 of 2026**
**IN**
**Arb.Op (Comm Div) No.189 of 2026**

టాటా క్యాపిటల్ లిమిటెడ్
ప్రాతినిధ్యం వహించువారు దాని అధీకృత ప్రతినిధి శ్రీ మనోజ్ ...పిటిషనర్
వర్సెస్
రితిహ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులు
...ప్రతివాదులు

దిగువ వారికి,
**1) రితిహ్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్**
ప్రాతినిధ్యం వహించువారు దాని మేనేజింగ్ డైరెక్టర్ ఎంఎస్ డబ్ల్యు ఆర్ సోని, 311, 6వ మెయిన్, 6వ క్రాస్, ఎస్‌టి బెడ్ లేఅవుట్ కోరమంగళ, 4వ బ్లాక్, బెంగళూరు (బెంగళూరు) అర్బన్, కర్ణాటక– 560034.
**2) డబ్ల్యు ఆర్ సోని,**
7–21/1, శాంతి నగర్, తిరుపతి (అర్బన్), చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 517502.
**3. కార్తీక్ బాలకృష్ణన్,**
08, యమునా, ఆర్.ఎం.పి. కాలనీ, ఆదిచుంచనగిరి రోడ్, కువెంపు నగర్, మైసూర్, కర్ణాటక – 570023. ...ప్రతివాదులు
పైన తెలిపిన కేసు మీ హాజరు నిమిత్తం తేది : 01.09.2026న విచారణకు వాయిదా వేయబడినది. గౌ॥ మద్రాస్ హై కోర్టు సమక్షంలో తేది : 01.09.2026న ఉ.10.30 గం.లకు హాజరు కావలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు విషయం మీ గైర్హాజరులో విచారించబడుతుంది.

సం/–
ఎంఎస్. అబితా బాను
పిటిషనర్ తరపు న్యాయవాది
శ్రీ రామ్ అరవింద్ అపార్ట్‌మెంట్
నెం. 356, (1వ బ్లాక్),
4వ అంతస్తు, లాయిడ్స్ రోడ్, గోపాలపురం,
చెన్నై 600 086

---

**INTHECOURTOFTHEHON'BLEIIND ADDITIONAL SENIORCIVIL JUDGE-CUM- ADDL. CHIEF JUDICIAL MAGISTRATE., MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI**
**I.A. NO. 215 of 2026**
**in**
**O.S.No.363of2025**

BETWEEN:
Deepak Ganesh Abyanaker& 2 Others
**...Petitioners/Plaintiffs**
**And**
The Tahsildar &All Concerne
**...Respondents/Defendants**
To,
**All Concerned**
**...Respondent/Defendant No. 2**
Dear Sir,
The general public notice is intimated that theabove plaintiffs filed suit for declaration to declare plaintiffs i.e.,1) Deepak Ganesh Abyanaker **S/o Late Ganesh Vinayak Abyankar**, Aged about 74 years, Occ: Sr Citizen, R/o H.No. 3-6-638, Flat No.104, Street No.-9, Himayath Nagar, Hyaderabad, T.G. 500029. 2).Arun Ganesh Abyanaker S/o Late Ganesh Vinayak Abyankar, Aged about 71years, Occ: Sr Citizen, R/o H.No. 6-2-101/6, Flat No.203, Padma Plaza, New Boiguda, Secunderabad, Hyaderabad, T.G. 500003. 3)Asha Date W/o Manoher, Aged about 75 Years years, Occ: Sr Citizen,R/o H.No. 80, DhanvantriNagar, Indore, Madya Pradesh-452012 as the legal heirs of Late Sudha Abyankar. When the matter is coming for consideration of I.A. **No. 215 of 2026** amendment petition (O6 R17 Of C.P.C.), the Hon'ble Court was pleased to direct the Petitioners/Plaintiffs to issue service of notice through Paper Publication to youand posted the matter for appearance in I.A. No. 215 of 2026on **12.08.2026 at 10.30 A.M**. before the above hon'ble Court either in person or through your Counsel. If none of the parties appear on the above date on the above court the matter will be heard as per law.

**(By order of the Court)**

**N. NARESH**
Advocate
Contact No: 9703654003

---

ఫారం నెం.14
(రెగ్యులేషన్ 33(2) చూడుము)

**రికవరీ ఆఫీసర్ -I/II వారి కార్యాలయం**
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ హైదరాబాద్ (DRT-1)**
3వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001.

## డిమాండ్ నోటీసు

**రికవరీ ఆఫ్ డెట్స్ & బ్యాంక్రప్టసీ యాక్ట్, 1993లోని సెక్షన్లు 25 నుండి 28 మరియు ఆదాయపు పన్ను చట్టం, 1961లోని రెండవ షెడ్యూల్ యొక్క రూల్ 2 క్రింద నోటీసు**

**RC/342/2025** **24-07-2026**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వర్సెస్
శ్రీ ములగాల వెంకటేష్

దిగువ వారికి,
**(CD 1) : శ్రీ ములగాల వెంకటేష్ తండ్రి వెంకటేశ్వర రావు,** వయస్సు : 30 సంవత్సరాలు, వృత్తి : ఉద్యోగి, నివాసం : ఇం.నెం.4–4–15, బుచ్చమ్మ అగ్రహారం, సామల్‌కోట్, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ –533201.

**OA/78/2025** లో డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, హైదరాబాద్ (డిఆర్‌టి-1), ప్రిసైడింగ్ ఆఫీసర్ ద్వారా జారీచేసిన ఉత్తర్వును అనుసరిస్తూ రికవరీ సర్టిఫికేట్ ప్రకారం **రూ.23,48,240/- (రూపాయలు ఇరవై మూడు లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల నలభై మాత్రమే)** మొత్తాన్ని, దానిపై **15.02.2025** తేది నుండి చెల్లింపు జరిగే వరకు సంవత్సరానికి సాధారణ వడ్డీ 13.30% వంతున భవిష్య వడ్డీ మరియు పెండెంటిలైట్‌తో పాటు మరియు ఖర్చులు **రూ. 49,777/- (రూపాయలు నలభై తొమ్మిది వేల ఏడు వందల డెబ్బై ఏడు మాత్రమే)**లను మీరు (ఉమ్మడిగా మరియు విడివిడిగా/ పూర్తిగా/ పరిమితంగా) చెల్లించవలసిఉన్నది.

2. కావున ఈ నోటీసు స్వీకరణ నుండి **15 రోజులలోగా** పైన తెలిపిన మొత్తమును చెల్లించవలసిందిగా ఆదేశిస్తూ, విఫలమైనచో రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టూ బ్యాంక్స్ మరియు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993 మరియు రూల్స్‌ను పరిశీలిస్తూ వసూలు చేయబడును.
3. కావున తదుపరి విచారణ తేదిలోగా మీ ఆస్తులపై పూర్తి వివరములతో ఒక అఫిడవిట్ దాఖలు చేస్తూ ప్రకటించవలసిందిగా మిమ్ముల్ని ఆదేశించడమైనది.
4. కావున తదుపరి ప్రొసీడింగ్స్ కొరకు **తేది : 23.09.2026న ఉ॥ 10.30గం॥లకు** ఈ క్రింది సంతకందారు సమక్షములో హాజరు కావలసిందిగా మిమ్ముల్ని కోరడమైనది.
5. పైన తెలిపిన మొత్తమునకు అదనముగా మీరు చెల్లించవలసిన మొత్తము :
(ఎ) సర్టిఫికెట్/ అమలుచేయు ప్రొసీడింగ్స్ యొక్క ఈ నోటీసు తరువాత వెంటనే ప్రారంభమగు కాలమునకు వడ్డీ చెల్లించవలెను.
(బి) బకాయి మొత్తము వసూలు చేసుకొనుటకు అన్ని ఇతర ప్రొసీడింగ్స్ చేపట్టుటకు మరియు ఇతర ప్రాసెస్‌లు, వారెంట్లు మరియు ఈ నోటీసు సేవలకు సంబంధించి అన్ని ఛార్జీలు, ధరలు మరియు వ్యయములతో చెల్లించవలెను.

**తేది : 24.07.2026న** నాచే సంతకం చేసి మరియు ట్రిబ్యునల్ సీలు వేసి జారీచేయడమైనది.
సం/– రికవరీ ఆఫీసర్,
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, హైదరాబాద్ (DRT-1)

---

**punjab national bank**
Together for the better

బి-1,జిఎల్-34, గల్లెరియా, హీరానందని గార్డెన్స్, పోవై, ముంబై 400076
బిఓ: ముంబై- పోవై 063210
టెలిఫోన్ నం: 022-25703976
BO063210@PNB.BANK.IN

## స్వాధీనతా ప్రకటన

**(రూల్ 8(1))**
**ఒక రుణగ్రహీత విషయంలో స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన**
**(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదవబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **పంజాబ్ నేషనల్ బ్యాంక్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **తేది: 11.05.2026 తో** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీత శ్రీ నరేష్ మాదిశెట్టి మరియు శ్రీమతి మాదిశెట్టి సులోచన (063210NC00000461)** వారిని నోటీసులో తెలిపిన మొత్తము **రూ. 2,10,71,780.18 (రూపాయలు రెండు కోట్ల పది లక్షల డెబ్బై ఒక్క వేల ఏడు వందల ఎనభై మరియు పైసలు పద్దెనిమిది మాత్రమే)** + పైన తెలిపిన మొత్తంపై ఒప్పంద రేటు వంతున భవిష్య వడ్డీ, అనుషంగిక వ్యయాలు, ఛార్జీలు, ఖర్చులు మొదలైన వాటిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజుల** లోపుగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని దిగువ తెలిపిన **తేది: 04 ఆగస్టు, 2026** న క్రింది సంతకందారు **స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే **పంజాబ్ నేషనల్ బ్యాంక్,** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 2,10,71,780.18 (రూపాయలు రెండు కోట్ల పది లక్షల డెబ్బై ఒక్క వేల ఏడు వందల ఎనభై మరియు పైసలు పద్దెనిమిది మాత్రమే)** మరియు దానిపై భవిష్య వడ్డీ, ఛార్జీల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 లోని నిబంధనలను గమనించవల్సిందిగా సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులను కోరడమైనది.

### స్థిరాస్తి వివరణ

ముంబయి జిల్లా 400051, అంధేరి తాలూకా, ఖేర్ నగర్, బాంద్రా ఈస్ట్ వద్దగల CTSN No. 607(PT) గల భూమి మరియు ప్లాట్ సం. 17పై నిర్మించబడిన ఒక కారు పార్కింగ్ స్థలంతో పాటు మయూర్ సిహెచ్ఎస్ఎల్ గా పిలువబడే భవనంలో 780 చ.అ.ల RERA Carpet, 72.46 చ.మీ.ల విస్తీర్ణం, బిల్డింగ్ నెం.17, బి వింగ్, 3వ హాబిటబుల్ ఫ్లోర్‌పై ఫ్లాట్ నెం.304 గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు:**
**ఉత్తరం** : రోడ్డు,
**దక్షిణం** : నిర్మాణంలో ఉన్న భవనం,
**తూర్పు** : బిల్డింగ్ నం.16,
**పడమర** : నిర్మాణంలో ఉన్న భవనం.

**తేది: 04.08.2026**
ప్రదేశం: పూణె
సం/–
శ్రీ జితేంద్ర కుమార్
(చీఫ్ మేనేజర్)
అధీకృత అధికారి

---

**punjab national bank**
Together for the better

బి-1,జిఎల్-34, గల్లెరియా, హీరానందని గార్డెన్స్, పోవై, ముంబై 400076
బిఓ: ముంబై- పోవై 063210
టెలిఫోన్ నం: 022-25703976
BO063210@PNB.BANK.IN

## స్వాధీనతా ప్రకటన

**(రూల్ 8(1))**
**(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదవబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **పంజాబ్ నేషనల్ బ్యాంక్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **తేది: 11.05.2026 తో** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీత శ్రీ మైదం తిరుపతి మరియు శ్రీమతి మైదం భాగ్యలక్ష్మి** వారిని నోటీసులో తెలిపిన మొత్తము **తేది.28.04.2026 నాటికి 1,80,53,437.39 (రూపాయలు ఒక కోటి ఎనభై లక్షల యాభై మూడు వేల నాలుగు వందల ముప్పై ఏడు మరియు పైసలు ముప్పై తొమ్మిది మాత్రమే)** + పైన తెలిపిన మొత్తంపై ఒప్పంద రేటు వంతున భవిష్య వడ్డీ, అనుషంగిక వ్యయాలు, ఛార్జీలు, ఖర్చులు మొదలైన వాటిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజుల** లోపుగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు డిమాండ్ నోటీసులో రుణగ్రహీత యొక్క రెండు ఎన్‌పిఏ ఖాతాలలో రావలసిన బకాయి మొత్తాలు చేర్చబడి ఉన్నవి.

1. ఖాతా నం. 063210NC00000531 రావలసిన బకాయి మొత్తం రూ.90,26,962.30 (తేది.28.04.2026 నాటికి).
2. ఖాతా నం. 063210NC00000522 రావలసిన బకాయి మొత్తం రూ.90,26,475.09 (తేది.28.04.2026 నాటికి).

**మొత్తం రావలసిన బకాయి : రూ. 1,80,53,437.39 (రూపాయలు ఒక కోటి ఎనభై లక్షల యాభై మూడు వేల నాలుగు వందల ముప్పై ఏడు మరియు పైసలు ముప్పై తొమ్మిది మాత్రమే)**

సదరు రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని దిగువ తెలిపిన **తేది: 04 ఆగస్టు, 2026** న క్రింది సంతకందారు **స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే **పంజాబ్ నేషనల్ బ్యాంక్,** వారికి చెందవలసిన బకాయి మొత్తము **తేది.28.04.2026 నాటికి రూ. 1,80,53,437.39 (రూపాయలు ఒక కోటి ఎనభై లక్షల యాభై మూడు వేల నాలుగు వందల ముప్పై ఏడు మరియు పైసలు ముప్పై తొమ్మిది మాత్రమే)** మరియు దానిపై భవిష్య వడ్డీ, ఛార్జీల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులను కోరడమైనది.

### స్థిరాస్తి వివరణ

1. ముంబయి జిల్లా 400080, కుర్లా తాలూకా, నాహూర్ గ్రామం వద్దగల CTS No 635 & 637 (భాగం) గల భూమిపై నిర్మించబడిన అశోక్ హైట్స్‌గా పిలువబడే భవనంలో RERA Carpet, 601 చ.అ.లు, 55.83 చ.మీ.ల విస్తీర్ణం, బి వింగ్, 4వ అంతస్తులో, ఫ్లాట్ నం.404 (రుణ ఖాతా 063210NC00000522) కొరకు.
2. ముంబయి జిల్లా 400080, కుర్లా తాలూకా, నాహూర్ గ్రామం వద్దగల CTS No 635 & 637 (భాగం) గల భూమిపై నిర్మించబడిన అశోక్ హైట్స్‌గా పిలువబడే భవనంలో RERA Carpet, 601 చ.అ.లు, 55.83 చ.మీ.ల విస్తీర్ణం, బి వింగ్, 7వ అంతస్తులో, ఫ్లాట్ నం.704 (రుణ ఖాతా 063210NC00000531) కొరకు.

**సరిహద్దులు:**
**ఉత్తరం** : మురికివాడ,
**దక్షిణం** : భవనం,
**తూర్పు** : నాహూర్ గ్రామం రోడ్డు,
**పడమర** : భవనం.

**తేది: 04.08.2026**
ప్రదేశం: ముంబయి
సం/–
శ్రీ జితేంద్ర కుమార్
(చీఫ్ మేనేజర్)
అధీకృత అధికారి

---

## ఘనంగా తెలంగాణ సాయి"

# జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి జన్మదిన వేడుకలు గాజులరామారం డివిజన్ మల్లారెడ్డి నగర్ లోని ఆయన నివాసం వద్ద కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు, పార్టీ ముఖ్య నేతల మధ్య ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాయి జన్మదిన వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై, కేక్ ను కట్ చేయించి శాలువా కప్పి ప్రజా సేవలో మరింత చురుకుగా పాల్గొంటూ మరింత అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. అనంతరం తెలంగాణా సాయి జన్మదిన వేడుకలకు హాజరైన కుటుంభ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు షాలువాలు కప్పి, మిఠాయి లు తినిపించి జెన్మదిన శుభాకాశంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, నవాబ్ భాయ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

---

# ఐజ ప్రజలకు వరం.. నేడు ఉచిత కంటి పరీక్షలు

### అర్హులకు ఉచిత క్యాటరాక్ట్ ఆపరేషన్లు



**గద్వాల ప్రతినిధి ఆగస్టు 06 (నినాదం) :** కందుకూరి రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం -- ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి పిలుపు నిచ్చారు. మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి, ఛత్తీస్‌గఢ్ ఇన్‌చార్జ్ డా. ఎస్.ఏ. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు కందుకూరి రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి, ఏనుగొండ-- మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న (శుక్రవారం) ఐజ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో ఉచిత కంటి పరీక్షలు, క్యాటరాక్ట్ ఆపరేషన్ ఎంపిక శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి మరియు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలు, వృద్ధులు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన వారికి ఉచిత క్యాటరాక్ట్ ఆపరేషన్లు, ఐఓఎల్ ( ఐ ఓ యల్ ) లెన్స్ అమరికతో పాటు నిపుణులైన వైద్యుల సేవలు అందించనున్నట్లు తెలిపారు. శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన వారికి వైద్య సలహాలు, అర్హులకు ఉచిత శస్త్రచికిత్సలను నిర్వాహకులు చేస్తారని ఆయన తెలిపారు. ఐజ మండల, ఐజ టౌన్ ప్రజలు తమ కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఎస్. మద్దిలేటి, మహబూబ్ పాషా, సులోచనమ్మ, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

---

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం..

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్..
పటాన్‌చెరు నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
ఘనంగా పటాన్‌చెరు నియోజకవర్గ 3వ మహాసభలు
అధ్యక్షుడిగా బాదిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కొత్తకొండ సత్యం ఎన్నిక







**పటాన్చెరు, ఆగస్టు 6 (నినాదం) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ అన్నారు. కష్టకాలంలో ప్రతి జర్నలిస్టుకు అండగా నిలిచి, సంక్షేమ పథకాలు అందే వరకు సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. గురువారం పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో ఐబీ అతిధి భవనంలో టీడబ్ల్యూజేఎఫ్ 3వ మహాసభల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలకు జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి సురేందర్, రాష్ట్ర నాయకులు మేకల కృష్ణయ్య, ప్రభు, జాతీయ కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. జర్నలిస్టుల ఐక్యత, హక్కుల సాధన, సంక్షేమ కార్యక్రమాల అమలులో టీడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి పటాన్ చెరు నియోజకవర్గ వివిధ మండల జర్నలిస్టులు హాజరై నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు. వృత్తి గౌరవాన్ని కాపాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సాధన కోసం సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, సంఘ బలోపేతానికి అంకితభావంతో కృషిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ..**
గౌరవ సలహాదారులు: వాసుదేవ్, శ్రీనివాస్, అధ్యక్షుడు: బాదిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి: కొత్తకొండ సత్యం, ఉపాధ్యక్షులు: రవీందర్ చారి, నరసింహారెడ్డి, సంగమేశ్వర్ సహాయ కార్యదర్శులు: గిరి, ప్రసాద్, కృష్ణగౌడ్, రాము కోశాధికారి: భానుచందర్, ప్రచార కార్యదర్శి: ముద్దంగుల ఎల్లయ్య, ఈసీ కమిటీ సభ్యులు: గణేష్, రాజు, రాజశేఖర్, విజయ్, రమేష్ ను ఎన్నుకున్నారు.

---

## జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా

# ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి

### జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని, సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, 1934 ఆగస్టు 6న జన్మించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కులు, స్వాభిమానం, సమాన అభివృద్ధి కోసం అంకితం చేశారని తెలిపారు. ఆయన కేవలం విద్యావేత్త మాత్రమే కాకుండా తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, గొప్ప ఆలోచనాపరుడిగా, సమాజ సంస్కర్తగా చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. తెలంగాణ సమస్యలను చారిత్రక, ఆర్థిక, సామాజిక కోణాల్లో విశ్లేషించి, వాస్తవాలను ఆధారాలతో ప్రజల ముందుంచారని తెలిపారు. ఆయన ఉద్యమం ద్వేషానికి కాదు, ప్రజాస్వామ్యానికి, న్యాయానికి, సమానత్వానికి ప్రతీకగా నిలిచిందన్నారు. అందుకే ఆయనను తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్తగా ప్రజలు చిరస్థాయిగా గౌరవిస్తున్నారని పేర్కొన్నారు. జయశంకర్ సార్ బోధించిన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజ సేవ వంటి ఆదర్శాలను యువత ఆచరణలో పెట్టాలని, సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోలీసు శాఖ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు రాజ్యాంగ విలువలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందని, జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలతో కలిసి శాంతియుత, సురక్షిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మావతి, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐ డానియెల్, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.

---


# ఐజ ప్రజలకు వరం.. నేడు ఉచిత కంటి పరీక్షలు

### అర్హులకు ఉచిత క్యాటరాక్ట్ ఆపరేషన్లు

**గద్వాల ప్రతినిధి ఆగస్టు 6 (నినాదం) :**
కందుకూరి రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం --ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి పిలుపు నిచ్చారు. మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి, ఛత్తీస్‌గఢ్ ఇన్‌చార్జ్ డా. ఎస్.ఏ. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు కందుకూరి రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి, ఏనుగొండ–మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న (శుక్రవారం) ఐజ ఇంటిగ్రే టెడ్ మార్కెట్ యార్డులో ఉదయం 10 గంటలకు ఉచిత కంటి పరీక్షలు, నిర్వహి స్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి మరియు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలు, వృద్ధులు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకో వాలని సూచించారు. అర్హులైన వారికి ఉచిత క్యాటరాక్ట్ ఆపరేషన్లు, ఐఓఎల్ ( ఐ ఓ యల్ ) లెన్స్ అమరికతో పాటు నిపుణులైన వైద్యుల సేవలు అందించనున్నట్లు తెలిపారు. శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన వారికి వైద్య సలహాలు, అర్హులకు ఉచిత శస్త్రచికిత్సలను నిర్వాహకులు చేస్తారని ఆయన తెలిపారు. ఐజ మండల, ఐజ టౌన్ ప్రజలు తమ కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఎస్. మద్దిలేటి, మహబూబ్ పాషా, సులోచనమ్మ, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.


---

## పోలీస్ స్టేషన్ నీ తరలిస్తే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

# ఉద్యమం ఉధృతం చేస్తాం

### మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు గణేష్ రావు



**కల్వకుర్తి ఆగస్టు 6 (నినాదం) :** వంగూరు మండలం గత 40 సంవత్సరాల క్రితం మాజీ మంత్రిగా ఉన్న మహేంద్ర నాథ్ ఆశీస్సులతో వేనేపల్లి నరసింహారావు, సంపత్ రావు, నరసింహ గుప్త పట్టుదలతో వంగూరు మండలం కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగింది ఎంతో మంది పెద్దలు చారకొండను, రఘుపతి పేటను, మండలం గా ఏర్పాటు చేయాలని ఒత్తిడి ఉన్నా కూడా మహేంద్రనాథ్ ఆశీస్సులతో వంగూరు ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగింది. అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు మాజీ మండల అధ్యక్షుడు గణేష్ రావు అన్నారు మండల కేంద్రంగా అయిన తర్వాత ఎన్నో ఆఫీసులు ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఇప్పుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ పోలీస్ స్టేషన్ ని వంగూరు గేటు దగ్గర స్థల పరిశీలన చేయడం జరిగింది. దాన్ని వ్యతిరేకిస్తూ వంగూరు ప్రజానీకం ప్రజా సంఘాలు, యువజన సంఘాలు, వివిధ పార్టీల నుండి వ్యతిరేకించి ఎమ్మార్వో గారికి ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ కాంగ్రెస్ పార్టీ మండల ఆణిముత్యం ఏవేవో ఆరోపణలు చేస్తూ, వేనే పల్లి గణేష్ రావు ని ఉద్దేశిస్తూ నూతన పోలీస్ స్టేషన్ ని అడ్డుకుంటే ఉద్యమం చేస్తామని ఆయన తెలిపారు గత 26 సంవత్సరాల క్రితం నేను అడ్వకేట్ గా పనిచేస్తున్న సమయంలో మా నాయన ని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లో అడుగు పెట్టాను. అన్నారు. అదే సమయంలో సర్పంచ్ గా గెలిచి ఇప్పటివరకు ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాను అన్నారు. కానీ నీవు 2004 నుండి 2014 వరకు వంశీకృష్ణ దగ్గర స్వలాభం కోసం, ఎన్నో పదవులు పొంది. మళ్ళీ 2014 తర్వాత ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అధికారంలో కి వచ్చిన తర్వాత నన్ను ఎంత ప్రాధేయపడి టిఆర్ఎస్ పార్టీ లో చేరావో నాకు తెలుసు అన్నారు. అప్పటి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎమ్మెల్యే అయిన తర్వాత ధాన్యం తీసుకొని బయట అమ్ముకుని ఐదు కోట్ల రూపాయల స్కాం చేసి ఆ స్కామ్ ఎక్కడ బయటపడుతుందో అని తప్పించుకోవడానికి మళ్లీ ఎమ్మెల్యే వంశీకృష్ణ చెంతన చేరిది నిజమా కాదా ..?? అని గణేష్ రావు అన్నారు ఎవరు ఎమ్మెల్యే గెలిచి అధికారం లోకి వస్తే వాళ్లచెంత చేరే నైజాం నిది అని ఆయన అన్నారు నేను ఎవరిని వ్యక్తిగతంగా ఇంతవరకు విమర్శించి మాట్లాడలేదు కానీ నువ్వు నా గురించి వ్యక్తిగతంగా మాట్లాడావు గత 26 సంవత్సరాల నుండి నేనేంటో ప్రజలందరికీ తెలుసు నా మీద నీవు ఆరోపణలు చేయడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం అన్నారు. నువ్వు చేస్తున్న ఆరోపణలకు నేను సిద్ధమే నీవు సిద్ధమా అని గణేష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ బండపల్లి భాస్కర్, మాజీ సర్పంచులు గంధం కౌసల్య లింగయ్య, అక్కి లావణ్య ఎల్లా గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ బండపల్లి జంగయ్య, వార్డు సభ్యులు సుమన్, అక్కి మురళి, నారమోని జంగయ్య, బండపల్లి శివ కుమార్, లట్టుపల్లిమురళి, మరియు భాషమోని కృష్ణ, దామోదర్, బండపల్లి శ్రీశైలం, సాయిలు, బుచ్చి రాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఫీజు బకాయి బిజెపి లడాయి

# లక్ష సంతకాలు సేకరణ కార్యక్రమం



**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు6 (నినాదం):** ఫీజు బకాయిల సమస్యను తక్షణమే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, నిర్మల్ జిల్లాలో "ఫీజు బకాయి బీజేపీ లడాయి – లక్ష సంత కాల సేకరణ" కార్యక్రమాన్ని నిర్వ హిం చారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలోని పలు డిగ్రీ కళాశాలలను సందర్శించి, విద్యార్థుల నుంచి ఫీజు బకాయిల సమస్య పరిష్కారానికి మద్దతుగా సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా (దీజీవీ) జిల్లా అధ్యక్షుడు దొడ్డికింది నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు సూరజ్ నాయక్, సాత్విక్, దీజీవీ నాయకులు కందుల హరీష్, వెంకటేష్, భరత్, విజయ్, సృజన్, బంటి, చరణ్, దీక్షిత్, అనిల్, శ్రీకాంత్, మధు, ప్రణయ్, నాగరాజు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషిచేసిన జయశంకర్

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల బ్యూరో ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసి, తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిలు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. జయశంకర్ ఉద్యమ నాయకుడిగానే కాక తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ రాష్ట్ర భవిష్యత్ దిశను సైద్ధాంతికంగా నిర్దేశించిన మహా మేధావి అని ప్రశంసించారు. ప్రొఫెసర్ జయశంకర్ రచనలు, ఉపన్యాసాలు, పరిశోధనలు తెలంగాణ ఉద్యమానికి మేధస్సుతో పాటు మార్గదర్శకత్వాన్ని కూడా అందించాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణం వెనుక ఉన్న జయశంకర్ విద్యారంగంలో చేసిన కృషి, సమానత్వం, ప్రాంతీయ న్యాయం వంటి అంశాలపై ఆయన చేసిన అధ్యయనాలు ఈ తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయి అన్నారు. కొత్తపల్లి జయశంకర్ జీవితాంతం తెలంగాణ హక్కుల కోసం పోరాడిన మహనీయులలో ప్రముఖులుగా నిలిచిపోతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మంజుల, పలువురు జిల్లా అధికారులు, నేతలు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం నా బాధ్యత

## మెగా జాబ్ మేళాతో 2వేలకు పైగా ఉద్యోగాలు

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ (ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం):** యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9వ తేదీన జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్ లో గల శ్రీ రామ గార్డెన్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో 60 కి పైగా ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ప్రధానంగా 2 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, బీటెక్, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని కోరారు. పరిశ్రమలకు నిరుద్యోగు లకు మధ్య వారధిగా నిలిచి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. నిజామాబాద్ యువతలో ఎంతో ప్రతిభ ఉందని, వారికి సరైన మార్గదర్శనం అందించడం తన బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ బెంగళూరు వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించేందుకు ప్రముఖ కంపెనీలను నేరుగా ఇందూరుకు తీసుకురావడం కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి అభ్యర్థి బయోడేటా విద్యార్హతల ధ్రువపత్రాల ప్రతులు, ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో ఉదయం 9 గంటల నుంచి హాజరుకావాలని కోరారు. అలాగే జాబ్ మేళా కు సహకరిస్తున్న కంపెనీలు, వాలంటీర్లు, భాగస్వామ్య సంస్థలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కలెక్టరేట్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 6, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని కలెక్టర్ ప్రియాంక అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, రచనలు, పరిశోధనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, ఏవో అనిల్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్‌వో రషీద్, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పవన్‌కుమార్ రెడ్డి



**కల్వకుర్తి ఆగస్టు 6 (నినాదం):** తలకొండపల్లి మండలం రాంపూర్‌లో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మానికి ఈ ఓ స్నేహలత, ఇన్స్పెక్టర్ ప్రణీత్ వచ్చి పాలకమండలి సభ్యు లచే ప్రమాణ స్వీకారం జరిపించారు. సభ్యులం దరూ కలిసి చైర్మన్ గా జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నాపై నమ్మకంతో చైర్మన్ బాధ్యతలు అప్పగించిన గ్రామ పెద్దలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల–శ్రీశైలం యాదవ్ గ్రామ మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాసచారి, గ్రామ పెద్దలు రామ్ రెడ్డి కృష్ణ హనుమాన్ దేవాలయం వెంకట్ రెడ్డి చిన్నా హరి మోహన్ రెడ్డి కృష్ణారెడ్డి పెంటయ్య రంగా రెడ్డి అశోక్ రెడ్డి లక్ష్మయ్య తిక్కల కృష్ణ వెంకటయ్య రాములు వార్డ్ మెంబర్సు జంగిలి సుధాకర్ రమేష్ డైరెక్టర్ కాకి జయమ్మ కటికల జంగయ్య బాలరాజు ప్రవీణ్ రెడ్డి వెంకటయ్య రమేష్ యువకులు శివ వెంకటేష్ శ్రీకాంత్ రాము జగదీష్ కుమార్ శివ గణేష్ వంశీ కిరణ్ శివ చందు తదితరులు ఈ పాల్గొన్నారు.

# జయశంకర్ సార్‌కు భారతరత్న ఇవ్వాలి

## ఆల్ ఇండియా ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ చైర్మన్ వంగూరు జయశంకర్



**నాగర్ కర్నూల్ ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ కు భారతరత్న ఇవ్వాలని ఆల్ ఇండియా ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ చైర్మన్ వంగూరి జయశంకర్. ధనోజు అరవింద చారి కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉయ్యాలవాడ అంబేద్కర్ విగ్రహం దగ్గర. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ 92 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి వెళ్లి అక్కడ చదువుతున్న చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంగూరు జయశంకర్ అరవింద చారి మాట్లాడుతూ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. నీళ్లు నిధులు. నియామకాలలో జరుగుతున్న అన్యాయాన్ని నాటినుండి లెక్కలతో సహా ప్రజలకు మేధావులు విద్యావంతులను చైతన్యం చేసి నిరంతరం తెలంగాణ కోసం తపించేవాడని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రజానీకానికి ఆయన విజ్ఞప్తి చేశారు కేంద్ర ప్రభుత్వం. గుర్తించి తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. ఉయ్యాలవాడ ప్రభుత్వ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనాథ్. రాజేందర్ రాధిక శ్రీలత నికిత స్వర్ణలత టీచర్స్ తో పాటు. ట్రస్ట్ ట్రెజరర్ మహేష్. సభ్యులు జంపుల్. కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంజన్. బాలస్వామి తదితరులు పాల్గొన్నారు..

# 'విజయసాయి'లో తెలుగు భాషా ప్రదర్శన



**బోధన్ ప్రతినిధి, (నినాదం ):** తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బోధన్‌లోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా గొప్పతనాన్ని చాటుతూ ప్రదర్శన నిర్వహించారు. ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పాఠశాల అకాడమిక్ ఇంచార్జి సువర్చల, యాజమాన్యం అధ్యాపక బృందం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు తెలుగు భాష ప్రాముఖ్యత చాటుతూ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. తెలంగాణ మాండలికం పదాలు, ఆటల ద్వారా తెలుగు అక్షరాలు, పదాల కూర్పు, సామెతలు, తెలుగు భాషా పరిజ్ఞానాన్ని చాటే పటాలు, తెలంగాణ సాంప్రదాయ కళారూపాలతో అద్భుతమైన ప్రదర్శనను చాటారు. విద్యా ర్థులు వివిధ వేషధారణలతో విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్,మేనేజర్ చక్రవర్తి అకాడమిక్ ఇంచార్జ్ సువర్చల తెలుగు విభాగం అధిపతి శిరీష , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నారాయణ రెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 6 (నినాదం):** కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వ కుర్తి పట్టణంలో నిర్వహించిన పలు అభివృ ద్ధి, కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. విద్యా, పర్యావరణ సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా సుమారు రూ. 1.30 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మినీ స్టేడి యం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యువతకు క్రీడల్లో మెరుగైన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత యూనిఫాంలను పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను



నిర్దేశించుకొని విద్యతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. తదుపరి మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.



కార్యక్రమాల్లో, మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు, మీడియా ప్రతినిధులు , ప్రజలు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

## నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ చెన్నయ్య

**నాగర్ కర్నూల్ ఆగస్టు 6 (నినాదం) :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురు వారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయం తి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ శాఖల అధికా రులు, ఉద్యోగులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి సేవలను స్మరించుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య మాట్లాడుతూ. తెలం గాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ప్రొఫెసర్ జయ శంకర్ ఆలోచనలు, ఉద్యమ స్ఫూర్తి, అచం చల సంకల్పం కీలక పాత్ర పోషించాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలనే లక్ష్యంతో ఆయన జీవితాంతం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, ఉద్యమకారుడిగా జయశంకర్ సమాజానికి అందించిన సేవలు అమూల్యమైనవని చెన్నయ్య తెలి పారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యా యం, సమాన అవకాశాల కోసం ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతాలు నేటికీ సమకా లీనమైనవేనని అన్నారు. యువత ముఖ్యంగా జయశంకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా



సేవా భావంతో ముందుకు సాగాలని సూచిం చారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడం ద్వారా జయశం కర్ ఆశయాల సాధనకు తమ వంతు పాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక సమానత్వం సాధనలో ఆయన చూపిన మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పాండు, జిల్లా వెనుకబడిన తరగతుల సం క్షేమ శాఖ అధికారి ఇందిర, జిల్లా గిరిజన సం క్షేమ శాఖ అధికారి కోటయ్య, ఏవో చంద్ర శేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుకు విద్యార్థి మృతి

**ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి మృతి**
**ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం**
**బాధ్యులను వెంటనే సస్పెండ్ చేయాలి**
**– తెలంగాణ రక్షణ సేన**



**నారాయణ పేట ప్రతినిధి, ఆగస్టు 6, (నినా దం):** నారాయణ పేట్ మండలం ఎక్లాస్ పూర్‌కి చెందిన పిచ్చకుంట్ల రంజిత్ కుమార్ అనే మూడో తరగతి విద్యార్థి ప్రభుత్వ పాఠ శాలలో పాము కాటుకు గురై మృతి చెందడం అత్యంత విషాదకరమని, ఇది ప్రభుత్వ, విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలం గాణ రక్షణ సేన పార్టీ జిల్లా అధ్యక్షులు, నారాయణ పేట నియోజకవర్గ ఇంచార్జి గవినోళ్ల శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబానికి చెందిన అమా యక బాలుడు చదువుకోవాలనే ఆశతో పాఠశాలకు వెళ్లి తిరిగి శవంగా ఇంటికి రావడం ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోందన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచకుండా, విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం వహించిన క్లాస్ టీచర్, ప్రధానోపాధ్యాయుడు సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మృతి చెందిన బాలుడి కుటుంబానికి రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, అలాగే కుటుంబానికి అన్ని విధాలా ప్రభుత్వ సహాయం అందించా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పుడు పాఠశాలల్లో పాము కాటుకు కూడా చిన్నారులు బలవుతున్న పరిస్థితి అత్యంత దురదృష్టకరమన్నారు. విద్యార్థుల భద్రతను కాపాడాల్సిన ప్రభుత్వం ఈ ఘటనపై పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, పొదలు, చెత్త, పాములు ఇతర విషజంతువులు సంచరించే ప్రాంతాలను పూర్తిగా తొలగించి, విద్యార్థు లకు సురక్షితమైన వాతావరణం కల్పించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ తరఫున జిల్లా అధ్యక్షులు, నారాయణ పేట నియోజకవర్గ ఇంచార్జి గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# మహిళాసంఘాల సభ్యులు ఉపాధి అవకాశాలతో బలోపేతం కావాలి

## రుణాలను సద్వినియోగం చేసుకుంటేనే ఆర్థిక సాధికారత.

## రుణాల వసూలులో పురోగతి ఉండాలి.. స్త్రీ నిధి జిల్లా కమిటీ సమీక్ష సమావేశంలో కలెక్టర్

**గద్వాల బ్యూరో ఆగస్టు 6 ( నినాదం):** మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలతో వ్యాపార, ఇతర ఉపాధి అవకాశాలు పొంది ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన స్త్రీ నిధి జిల్లా కమిటీ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. సెర్ప్, మెప్మా ద్వారా ప్రతి ఏటా పెద్ద ఎత్తున మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నప్పటికీ ఎంతమంది వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రుణాలతో చిన్నచిన్న వ్యాపారాలు కాకుండా ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులను తయారు చేసేలా సృజనాత్మకతతో ఆలోచించి ముందుకెళ్లాలన్నారు. పౌల్ట్రీ, డెయిరీ, ఫిషరీస్, తదితర పాడి పరిశ్రమ అభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర ఉండేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని రవాణా సౌకర్యాలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మహిళా సంఘాల సభ్యులే సొంతంగా ఎలక్ట్రికల్ ఆటోలు, మినీ వ్యాన్లు వంటి వాహనాలు కొనుగోలు చేసి ఆదాయం పొందేందుకు కృషి చేయాలన్నారు. పాత సంఘాలకే రుణాలు ఇవ్వడం కాకుండా స్నేహ కమిటీలు, ఇతర సంఘాల సభ్యులు సైతం వడ్డీ లేని రుణాలను పొంది ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకుంటే ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. ఈ విషయంలో సంబంధిత సీసీలు, ఏపీఎంలు పురోగతి సాధించాలన్నారు. జిల్లాలో మొత్తం 9600కు పైగా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, ఇందులో కొంతమంది తీసుకున్న రుణాలను



చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించడంతో ఈనెల 30వ తేదీలోగా చెల్లించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రుణాల వసూలులో పురోగతి ఉండేలా సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలు తీసుకునే రుణాల సద్వినియోగంకు పకడ్బందీ యాక్షన్ ప్లాన్ అవసరమని పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు కుడుతున్న ఏకరూప దుస్తులను విద్యార్థులకు సకాలంలో అందజేసేలా ప్రక్రియను వేగవంతం చేయించాలన్నారు. గ్రామైక్య సంఘాల భవనాల నిర్మాణాల పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, ఏపీడి శ్రీనివాస్, స్త్రీ నిధి జోనల్ మేనేజర్ రవికుమార్, రీజనల్ మేనేజర్ సందీప్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతమ్మ, డిపిఎంలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ప్రొఫెసర్ జయంతి వేడుకలు

**కల్వకుర్తి ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది కలిసి ప్రొఫెసర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంచార్జీ ఎంపిడిఓ గాలి యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే టీవీయూవీ లక్ష్యం

## దశాబ్ది ఉత్సవాల్లో విద్యార్థులకు ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదానం

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) :** తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయూవీ) దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదానోత్సవం గురువారం నిజామాబాద్ లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీవీయూవీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డా. నిజ్జన రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆవిర్భావం, గత పదేళ్లుగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఉద్యమాలు, సేవా కార్యక్రమాలను వివరించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి వారిని మరింత ఉన్నత శిఖరాలకు చేరేలా ప్రోత్సహించడమే అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డుల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్య అతిథి డా. కవిత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే విజయం తప్పకుండా సాధించగలరని అన్నారు. ముఖ్యంగా మహిళా విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. టీవీయూవీ దశాబ్ద కాలం పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు.



డీఐఓ రవికుమార్ మాట్లాడుతూ చదువులో కష్టపడితే విజయం సొంతమవుతుందని పేర్కొన్నారు. టీవీయూవీ ఆధ్వర్యంలో అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డులు అందుకుంటున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ టీవీయూవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకాడమిక్ ఎక్సెన్స్ అవార్డుల కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తి దాయకమని అన్నారు. అడ్వకేట్ ఆశ నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో టీవీయూవీ నాయకులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈ వేదిక నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. టీవీయూవీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామవత్ లాల్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఏర్పాటై నేటితో పది సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి సంవత్సరం అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డులను నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి సన్మానిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తూ, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. టీవీయూవీ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని డిసెంబర్ నెలలో ఘనంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హభా అధ్యక్షులు విశ్వతేజస్ నవీన్, కావ్య, టీవీయూవీ జిల్లా అధ్యక్షులు రాంపూర్ అజయ్, నగర అధ్యక్షులు సుభాష్, వేణు, నిశ్వంత్, బన్ని, జస్వంత్, పండు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.3.50 కోట్ల విలువైన 696.1 కిలోల గంజాయి దహనం



**కొత్తగూడెం, ఆగస్టు 6(నినాదం)** ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో స్వాధీనం చేసుకున్న రూ. 3.50 కోట్ల విలువైన 696.1 కిలోల గంజాయిని గురువారం దహనం చేశారు. వివరాల ప్రకారం, కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 316.07 కిలోలు, భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 329.51 కిలోలు, పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 43.62 కిలోలు, మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 6.90 కిలోల గంజాయిని ప్రభుత్వ అనుమతి పొందిన ఏడబ్ల్యూఎస్ కన్సల్టెన్సీ గోపాల్‌పేట (తల్లాడ మండలం)లోని గంజాయి దహన కేంద్రంలో నిబంధనల ప్రకారం కాల్చి వేశారు. నాలుగు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 32 కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిని ఖమ్మం డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్ మెంట్ సూపరింటెండెంట్ (ఈఎస్) శ్రీనివాసరెడ్డి, ఎక్సైజ్ సీఐలు మరియు ఇతర సిబ్బంది సమక్షంలో దహనం చేసినట్లు అధికారులు తెలిపారు.

# విద్యార్థులకు బంగారు బాట చూపాలి

## జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) :** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాట చూపే విధంగా అధ్యాపకులు బోధన చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ అధ్యక్షతన అధ్యాపకులకు రెండు రోజుల ఓరియంటేషన్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభు త్వ జూనియర్ కళాశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యా బోధన చేయాలని అన్నారు. తెలుగు, హిందీ, సివిక్స్, ఎకనా మిక్స్ సబ్జెక్ట్ లలో జరుగుతున్న శిక్షణ తరగతులకు జిల్లాలోని పలు ప్రాంతాల అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నర్సయ్య తదిత రులు పాల్గొన్నారు. అంతకు ముందు జయశంకర్ జన్మదినం సందర్భంగా విద్య అధికారి, కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్, పలువురు అధ్యాపకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# వర్షాభావానికి అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

## సబ్సిడీపై కంది విత్తనాల పంపిణీ చేసిన కలెక్టర్ అంకిత్



**లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 6 (నినాదం):** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వరికి బదులుగా కంది, పెసర, మినుము, శనగ వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మనిర్భరత మిషన్ కింద సబ్సిడీపై కంది విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు విత్తన ప్యాకెట్లను అందజేశారు. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ సాగు పద్ధతులు, నీటి సంరక్షణ చర్యలు పాటించాలని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు మాట్లాడుతూ పప్పుధాన్యాలు, ఆయిల్ పామ్ సాగు రైతులకు మెరుగైన ఆదాయం అందిస్తాయని తెలిపారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# జగన్ అండ్ కోని కంట్రోల్ చేయడం 2 నిముషాల పని

**రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తున్న వైకాపా**

**డిఎస్సీపై కావాలనే నానా యాగీ చేస్తున్నారు**


**పొగాకు రైతుల వద్దకు వెళ్లి హంగామా చేశారు**

**రైతన్నల పొలాలను ధ్వంసం చేసి..వారిని క్షోభ పెట్టారు**

**జగన్ అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలి**

**కేబినేట్‌లో మంత్రులతో సిఎం చంద్రబాబు**

**అమరావతి, ఆగస్ట్ 6 (నినాదం)**
జగన్ అండ్ కో చేస్తున్న అరాచకాలను కంట్రోల్ చేయడానికి తనకు రెండు నిమిషాలు చాలని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. కానీ రాజకీయ ముసుగులో వారు నేరాలు చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా అందరూ గమనిస్తున్నారని తెలిపారు. అన్ని విషయాలు డీఎస్సీపై మనం ప్రజలకు వివరించామని అన్నారు. వైసీపీ నేతలు కోర్టులతో కూడా చీవాట్లు పడ్డారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మూడున్నర గంటల పాటు ఆయా అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. స్థానిక ఎన్నికలకు మంత్రులు, కూటమి నేతలు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కోర్టుల చీవాట్లు పెట్టినా వైసీపీ నేతలు యాగీ చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై వైసీపీ నేతలు ఇప్పుడు ధర్నాలు చేయడం ఏంటని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వైసీపీ నేతలకు అసలు రిజర్వేషన్ల గురించి తెలియదని విమర్శించారు. డీఎస్సీలో హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్లపై.. అందరికీ తెలపాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆదేశించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిన్న దేవరపల్లిలో పర్యటన సందర్భంగా రైతన్నల పొలాలను గొడ్డలి పార్టీ శ్రేణులు నాశనం చేశాయని ధ్వజమెత్తారు. ఓ మహిళ చిరు వ్యాపారి పొట్టగొట్టడంతో పాటు హిందూ దేవుళ్ల చిత్ర పటాలు పగలకొట్టడం ఆక్షేపణీయమని అన్నారు. పొగాకు బేళ్లను తొక్కి నాశనం చేసి పరామర్శ ముసుగు తగిలించుకున్నారని ఆగ్రహించారు. అనేకమంది రైతులు తనకు మెసేజ్‌లు పంపారని తెలిపారు. తమ పంట దెబ్బతిందని అన్నదాతలు తనకు వివరించారని అన్నారు. చివరకు జగన్ పరామర్శలు అంటే జనం భయపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ఈ నెలాఖరుకు వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రకాశం జిల్లా ప్రజలకు తాగునీటి కోసం నీళ్లు ఇస్తామని వెల్లడించారు. ఎల్‌నినో గురించి మంత్రులు ప్రజలకు తెలపాలని సూచించారు. ఇంత వర్షాభావం ఉన్న కూడా మంచినీటికి కూడా మనం నీళ్లు ఇస్తున్నామనేది ప్రజలకు వివరించాలని అన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా తొలిసారి థింసా గిరిజన నృత్యానికి గిన్నిస్ రికార్డు వచ్చిందని ప్రస్తావించారు. ఈ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర ప్రజల్లో ఓ సెంటిమెంట్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. తమ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అక్కడ ల్యాండింగ్ కూడా సముద్రం మీద నుంచి వచ్చే విధంగా ఏర్పాటు చేశామని వివరించారు. స్వర్ణాంధ్ర, వికసిత భారత్ ఈ రెండు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంత్రుల ప్రసంగాల్లో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. క్వాంటం వ్యాలీ జనవరిలో ప్రారంభమవు తుందని ప్రకటించారు. 'దిశా' అనేది అసలు చట్టం రూపం నోచుకోలేదని సీఎం తెలిపారు. అయినా 'దిశా' పోలీస్ స్టేషన్లు, వాహనాలని చెప్పి హడావుడి చేశారని దుయ్యబట్టారు. 'దిశా' చట్టం అని పంపితే కేంద్రప్రభుత్వం తిరస్కరించి వెనక్కు పంపిందని ప్రస్తావించారు. రాజకీయ పార్టీల ముసుగులో క్రిమినల్స్ తయారవుతున్నారని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ మీటింగ్ అంటే లైసెన్స్ ఇచ్చినట్లుగా మందు తాగించి ప్రజలను తరలిస్తున్నారని ధ్వజమెత్తారు. గంజాయి బ్యాచ్‌ను జెన్ జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న లబ్దిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను మంత్రులే తీసుకోవాలని ఆదేశించారు. ఆక్వా రైతులకు ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ అనే తేడా లేకుండా రూ.1100కోట్లు విద్యుత్ రాయితీలు ఇచ్చామని ప్రస్తావించారు. ఆక్వా ఫీడ్ ఎక్స్‌పోర్ట్ 50శాతం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిందని తెలిపారు. అగ్రిగోల్డ్ అంశంపై కేబినెట్‌లో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. అగ్రిగోల్డ్ వ్యవహారంలో కేబినెట్ సబ్ కమిటీ చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులు 11 రాష్ట్రాల్లో ఉన్నారని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులకు సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. భూములు వేలం వేయడంలో సరైన ధర రావాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వేలంతో పాటు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా చూడాలని కేబినెట్ సబ్ కమిటీకు సూచించారు. ఇప్పటికే 15 ఏళ్లు పూర్తి అయిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. కేబినెట్ సబ్ కమిటీ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఈ నెల 13వ తేదీన సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. సీడ్ యాక్సెస్ రోడ్డులో సీఎం కాన్వాయ్ ప్రయాణించి నేరుగా ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు వస్తుందని వెల్లడించారు. అక్కడ వాటి తాళాలను ముఖ్యమంత్రికి అందజేస్తారని చెప్పారు. విజయదశమి నాటికి మంత్రుల క్వార్టర్స్‌ను సిద్ధం చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
PALAKONDA
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
07.11.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, Main Road,
Opp:Palakonda Judicial Court,
Palakonda, Parvathipuram Manyam District,
Andhra Pradesh State, Pin – 532440.
Ph: 08941260047 / 09188904285 / 09633590807.
Email: mgpal3201@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

## పులిని చంపి గోళ్లు తీసుకెళ్లిన వేటగాళ్లు.. ఏడుగురి అరెస్ట్

**అమరావతి, ఆగస్ట్ 6 (నినాదం)**
నల్లమల అటవీ ప్రాంతంలో ఇటీవల మృతిచెందిన రెండు పులులలో ఒకదాన్ని వేటగాళ్లు చంపినట్లు అటవీ శాఖ సలహాదారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఛైర్మన్ మల్లికార్జునరావు తెలిపారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో పులుల మృతిపై ఆయన వివరణ ఇచ్చారు. "నల్లమల అడవుల్లో రెండు పులులు మరణించాయి. ఆత్మకూరు రీజియన్‌లో ఒకటి, గిద్దలూరు అటవీ ప్రాంతంలో మరొకటి మృతిచెందాయి. గిద్దలూరులో పులిని వేటగాళ్లు చంపారు. తుపాకీతో కాల్చడంతో బుల్లెట్ తగిలి మరణించింది. పులి మృతిచెందిన తర్వాత దాని గోళ్లు తీసుకెళ్లారు. ఈ ఘటనలో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశాం. వారి నుంచి పులిగోళ్లు స్వాధీనం చేసుకున్నాం. ఆత్మకూరు రీజియన్‌లో చనిపోయిన పులిది సహజ మరణమే. ముళ్లపందిని తినబోయి.. దాని ముల్లు గుచ్చుకోవడంతో చనిపోయింది" అని మల్లికార్జునరావు వివరించారు.

## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కండి

**బ్రేక్ ఫాస్ట్ మీట్‌లో మంత్రులకు లోకేశ్ పిలుపు**

**అమరావతి, ఆగస్ట్ 6 (నినాదం)**
స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని మంత్రులకు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో కూటమి జయకేతనం ఎగరేసేలా మంత్రులంతా కష్టపడాల్సి ఉంటుందన్నారు. గురువారం కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులతో లోకేశ్ బ్రేక్ ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకోవాలన్నారు. ఈ ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసం, కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిన తీరును అందరికీ తెలియాలని చెప్పారు. ప్రతి ఇంటి వద్దా కనీసం 3 నిమిషాలైనా ఉండి వివరించాలంటూ మంత్రులకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీలో చర్చించాల్సిన అంశాలపై లోకేశ్ వద్ద మంత్రులు చర్చించారు. ఎల్‌నినో పరిస్థితులను ప్రజలకు



అసెంబ్లీ వేదికగా వివరిద్దామని మంత్రి తెలిపారు. జలాశయాల్లోకి వరద రావడం కాస్త ఊరటనిచ్చే అంశమని చెప్పుకొచ్చారు. తొలి ప్రాధాన్యం తాగునీరు, ద్వితీయ ప్రాధాన్యం పశుగ్రాసానికి ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారానికి అసెంబ్లీని వేదిక చేసుకుందామని మంత్రులకు లోకేశ్ వివరించారు.

## జోసెఫ్ రావణ్ కస్టడీ పిటిషన్.. విచారణ సోమవారానికి వాయిదా

**నేతలు, హిందూ మతంపై అనుచిత వ్యాఖ్యలు**

**ప్రస్తుతం జైల్లో ఉన్న జోసెఫ్ అలియాస్ రావణ్**

**రావణ్ తరపున వాదనలు వినిపించిన పొన్నవోలు**

**విజయవాడ, ఆగస్ట్ 6 (నినాదం)**
చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు బచ్చల కూరి జోసెఫ్ అలియాస్ రావణ్ ప్రస్తుతం జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. ఆయన కస్టడీ పిటిషన్‌పై విచారణను గన్నవరం కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. రావణ్‌ను విచారించేందుకు తమ కస్టడీకి ఇవ్వాలంటూ గన్నవరం పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రాసిక్యూషన్ వాదనలు పూర్తయ్యాయి. వాదనలు పరిశీలించిన న్యాయస్థానం... ప్రాసిక్యూషన్ వినిపించిన వాదనలపై ప్రతివాదుల అభ్యంతరాలను వినేందుకు వీలుగా విచారణను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. గత నెల 28న నిందితుడి తరపున ప్రముఖ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి తన వాదనలను కోర్టుకు వినిపించారు. కీలక నేతలతో పాటు హిందూ మతం, ఆచారాలపై



వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో రావణ్‌పై ఏపీలోని పలు ప్రాంతాల్లో వరుస కేసులు నమోదైన సంగతి తెలిసిందే. వీటి ఆధారంగా పోలీసులు అతడిని అరెస్ట్ చేయగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ క్రమంలో ఈ కేసులన్నింటిపై సమగ్ర విచారణ జరిపేందుకు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరుతుండగా, కోర్టు సోమవారం తుది నిర్ణయం తీసుకోనుంది.

## ఇంటింటికీ తెలుగుదేశం
# 11వ రోజూ విజయవంతం

**మంగళగిరి, ఆగస్ట్ 6 (నినాదం)**
కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం – 2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం విజయవంతంగా 11వ రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11వ రోజున రాష్ట్రవ్యాప్తంగా 3.40 లక్షల గృహాలను టీడీపీ శ్రేణులు సందర్శించాయి. కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ఒకే రోజులో ఇంత పెద్ద సంఖ్యలో ఇళ్లను సందర్శించడం ఇదే ప్రథమం. దీంతో గత 11 రోజుల్లో మొత్తంగా 30.38 లక్షల గృహాలకు చేరుకుని, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల అమలు తీరును ప్రతి ఇంటికీ చేరవేశారు. 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిరంతరం సమీక్షిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇంటింటి సందర్శనలు, పార్టీ శ్రేణుల పనితీరుపై ఆయన ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తూ క్షేత్రస్థాయి పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలను నారా లోకేశ్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేసేందుకు లోకేశ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

**దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024ల ఉపసంహరణ.. యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదం**

**రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు.. కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు**

**అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపు.. వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**

**అమరావతి, ఆగస్ట్ 6 (నినాదం)**
పలు కీలక నిర్ణయాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్`2026, ఏపీ పీపీపీ పాలసీ`2026 ముసాయిదాకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దిశ బిల్లు`2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు`2024లను ఉపసంహరించి.. మరింత పటిష్ఠ చట్టాల రూపకల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ అనంతరం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. మున్సిపల్ భూముల లీజు గడువు పెంపునకు చట్టసవరణల ప్రతిపాదన, యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. పాదచారుల భద్రత పాలసీ`2026, రెండు కొత్త [ ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు, కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు, అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపునకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ట్విన్ టవర్స్ నిర్మాణ బాధ్యతలను ఎల్అండ్‌టీకి అప్పగించేందుకు అంగీకారం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు డిజైన్ల కోసం అదనపు నిధులు, అమరావతి భూ కేటాయింపులపై జీవోఎం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ`టెండర్లకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏదుల ముస్తూరులో 19.55 ఎకరాలు ఎపిఐఐసికి బదిలీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. తిమ్మసముద్రంలో 13.45 ఎకరాలు సియుడిఎకు బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా యుడిఎ పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని, వాటి సంఖ్య 21 నుంచి 23కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కండలేరు నుంచి పరిశ్రమల క్లస్టర్‌కు నీటి సరఫరాకు కేబినెట్ ఆమోదముద్ర వేసిందన్నారు. విజయవాడ ఆటోనగర్ కాలనీవాసులకు హక్కులను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. 400 హౌసింగ్ యూనిట్ల భూ సమస్యకు కేబినెట్‌లో పరిష్కారం చూపామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా



పెండింగ్ భూ వివాదాల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అమరావతి 'ఐ' ప్రాజెక్టుకు సవరించిన టెండర్లకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఎత్తయిన అమరావతి ఐ నిర్మాణానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు 'ఆమ్నిబస్ చట్టం`2026' చట్టాన్ని తీసుకొచ్చామని, పెట్టుబడులకు అడ్డంకుల తొలగింపే ఆమ్నిబస్ చట్టం లక్ష్యమని పార్థసారథి స్పష్టం చేశారు. కుప్పం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు ప్రత్యేక పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. డి`ఫామ్ లేని సాగుదారులకు ఎకరాకు రూ.12.44 లక్షల పరిహారం అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అమరావతిలో 47 అంతస్తుల ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆమోదం లభించిందని, ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం రీ`డిజైన్ ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఏపీ పిపిపి పాలసీ`2026కు మంత్రిమండలి నుంచి ఆమోదం ముద్ర పడినట్లు చెప్పారు. ఖఖఖ ప్రాజెక్టులకు రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. భారీ పెట్టుబడుల ఆకర్షణే కొత్త పిపిపి పాలసీ లక్ష్యమని తెలిపారు. మొతడకలో 2,344 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్‌కు ఆమోద ముద్ర పడిందన్నారు. హైస్పీడ్ రైలు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూముల సమీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

# జగన్ అరాచకాలతో జనం బెంబేలు

**పరామర్శల పేరుతో శాంతిభద్రతల సమస్య... గంజాయి, తాగుబోతు బ్యాచ్‌లతో వీరంగం**

**రెండున్నరేళ్లలో అనేక రకాలుగా అకృత్యాలు... ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయినా పాశ్చాత్తాపం ఏదీ**

**మీడియా సమావేశంలో మండిపడ్డ హోంమంత్రి అనిత**

**అమరావతి, ఆగస్ట్ 6 (నినాదం)**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పారామర్శల పేరుతో రాష్ట్రంలో అరచాకం సృష్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత నుంచి పరామర్శల పేరుతో జగన్ సృష్టించిన విధ్వంసాన్ని వివరిస్తూ మీడియాకు ఆమె ప్రజెంటేషన్ ఇచ్చారు. జగన్ పర్యటనల్లో సృష్టించిన అరాచకాల వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ... తన రాజకీయం కోసం పేదలను గొడ్డలి పార్టీ అధ్యక్షుడు ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్లలో జగన్ చేసిన పర్యటనలతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. పరామర్శల పేరుతో విధ్వంసం, అరాచకం సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ బూటకపు పరామర్శలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. మంచి, చెడు రెండింటిని ప్రజలు గమనిస్తారని తెలిపారు. ఈ రెండేళ్లలో రెండు వేర్వేరు నడవడిక ఉన్న నాయకులను ప్రజలు చూశారని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు రోజుకు 18 గంటలు కష్టపడుతు న్నారని, సీఎం కృషితోనే పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని వివరించారు. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తోందని వెల్లడించారు. మరోవైపు గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బయట అడుగు పెడితే విధ్వంసం, అరాచకం జరుగుతోందని ఆగ్రహించారు. ఆయన బయట అడుగుపెడితే మహిళలకు రక్షణ లేదని, సామాన్య ప్రజలు వ్యాపారాలు చేసుకోలేరని చెప్పుకొచ్చారు. పోలీసులను సైతం బెదిరించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఏపీలో అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏదో ఒక పరామర్శ పేరుతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని దుయ్యబట్టారు. భవిష్యత్తు మన బిడ్డలదని... మన చుట్టూ ఎలాంటి నాయకులు ఉన్నారో గమనించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ధర్నాలు, నిరసనలు చేసే హక్కు ప్రతిపక్షానికి ఉందని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలు బాధ్యతాయుతమైన ప్రశ్నలు అడగాలని.. తాము సమాధానం చెబుతామని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పనినైనా ఆయన చేస్తున్నారా ప్రజలు ఆలోచించాలని పేర్కొన్నారు. దిశాబిల్లు ఉపసంహరణపై హోం మంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో దిశా చట్టం లేకుండానే పోలీస్ స్టేషన్లు పెట్టారని, పోలీసులకు బాధ్యతలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. పోలీసులకు ఫింగర్ ప్రింట్ అథంటికేషన్ ఎక్యూప్‌మెంట్ కూడా వైసీపీ హయాంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఎంతమంది వస్తారు, బారికేడ్లు ఎంత ఎత్తులో ఉండాలో పోలీసులే చెబుతారని అన్నారు. చట్టాలను గౌరవించేవారికి అవి వర్తిస్తాయని చెప్పారు. వారు నిబంధనలను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. విధ్వంసం సృష్టించాలనే ఆయన బయటకు వస్తున్నారని మండిపడ్డారు. 2019కు ముందు ఒక్క ఛాన్స్ అని చెప్పి అరాచకం సృష్టించారని ఆగ్రహించా రు. శుక్రవారం వస్తే చాలు ఎవరిని జైల్లో పెడతారో తెలియని పరిస్థితి వైసీపీ హయాంలో ఉందని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ పనుల గురించి చెప్పుకోవడానికి ఎన్ని పేజీలైనా సరిపోవని తెలిపారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని జగన్ చూడలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎక్కడికి వచ్చినా విధ్వంసాలు, ఉద్రేకాలు సృష్టిస్తున్నారని అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించే తాము చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. జగన్ వెనుక ఉన్నది జన్‌జీలు కాదని.. గంజాయిలు అని ఎద్దేవా చేశారు. జగన్‌కు అర్హత మేరకే సెక్యూరిటీ కల్పించామని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. డీఎస్సీ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కోర్టులు చెప్పాయని ప్రస్తావించారు. వైసీపీ నేతలకు మంత్రి నారా లోకేశ్ అంటే భయమని విమర్శించారు. భస్మాసురుడికి అహం తలకెక్కినట్లే జగన్ ప్రవర్తన ఉందని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చిన ప్రజల నాశనాన్ని కోరుకున్నారని ఆగ్రహించారు. భస్మాసురుడికి పట్టిన గతే గొడ్డలి పార్టీ అధ్యక్షుడికి పడుతుందని హోం మంత్రి అనిత సెటైర్లు గుప్పించారు. విజనరీ నాయకుడు చంద్రబాబు ఏపీని అభివృద్ధి చేస్తున్నారని ఉద్ఘాటించారు. ఆయన విధ్వంసం, అరాచకాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు.



## ఏపీకి మరో రెండు ఎయిమ్స్ ఇవ్వండి

**కేంద్రానికి జనసేన ఎంపీ విజ్ఞప్తి**

**రాయలసీమ, ఉత్తరాంధ్రలో ఒక్కోటి ఏర్పాటు చేయాలని ప్రతిపాదన**

**మంగళగిరి ఎయిమ్స్‌ను మరింత అభివృద్ధి చేయాలని కోరిన ఎంపీ**

**కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డాకు వినతిపత్రం సమర్పణ**





**అమరావతి, ఆగస్ట్ 6 (నినాదం)**
ఆంధ్రప్రదేశ్‌కు మరో రెండు అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలను (ఎయిమ్స్) మంజూరు చేయాలని జనసేన పార్టీ రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ఒక్కోటి చొప్పున వీటిని ఏర్పాటు చేయడంతో పాటు, ప్రస్తుతం మంగళగిరిలో ఉన్న ఎయిమ్స్‌ను మరింత అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డాను కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర విభజన తర్వాత దాదాపు ఐదు కోట్ల జనాభా ఉన్న ఏపీకి, భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా ఒక్క ఎయిమ్స్ ఏమాత్రం సరిపోదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల ప్రజలు కార్డియాలజీ, క్యాన్సర్, న్యూరాలజీ, అవయవ మార్పిడి, అత్యవసర ట్రామా కేర్ వంటి ప్రత్యేక వైద్య సేవల కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో జమ్ముకశ్మీర్, బిహార్ వంటి రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఒకటి కంటే ఎక్కువ ఎయిమ్స్‌లను మంజూరు చేసిందని, అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌కు కూడా అవకాశం కల్పించాలని లింగమనేని రమేశ్ కోరారు. మంగళగిరి ఎయిమ్స్‌లో సమగ్ర క్యాన్సర్ కేంద్రం, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఇన్‌స్టిట్యూట్, న్యూరో సైన్సెస్, అడ్వాన్స్‌డ్ కార్డియాక్ కేర్ సెంటర్ వంటి అత్యాధునిక విభాగాలను ఏర్పాటు చేయాలని, అలాగే అదనపు పడకలు, బోధనా సిబ్బందిని కేటాయించాలని విన్నవించారు.

# ప్రజా సమస్యలపై శ్రద్ధ పెట్టని పార్లమెంటు !

సంపాదకీయం

పార్లమెంట్ సమావేశాలు నానాటికీ దిగజారి పోతున్నాయి. అధికార, విపక్షాల పట్టుతో సమావేశాలు సాగడం లేదు. గందరగోళం మధ్యనే ప్రభుత్వం బిల్లులు పాస్ చేసుకుంటూ పోతోంది. విపక్షం కూడా తాము పట్టిన కుందేటికి మ డేకాళ్లు అన్నచందంగా సాగుతోంది. చర్చలు జరక్కుండా ప్రజాధనం వృధా చేస్తున్నారు. వర్షాకాల సమావేశాలు కూడా ఎలాంటి పురోగతి లేకుండా ముగింపు దశకు చేరుకున్నాయి. అసలు మోడీ హయాంలో చర్చలు సాగడం లేదని అనుకుంటుంటే విపక్షం అంతకుమించి అన్నట్లుగా పార్లమెంట్ స్తంభనకే పట్టుబుడతోంది. ఇది నిజంగా పార్లమెంట్ చరిత్రలో మాయని మచ్చగా నిలిచిపోవడం ఖాయం. ఎందుకంటే గత కొన్ని ఏళ్లుగా పరిశీలన చేస్తే అసలు చర్చలు సాగడం లేదు. అర్థవంతమైన చర్చలు అస్సలు చేయడం లేదు. విపక్షలు పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి, పార్లమెంట్ బయట ఆందోళనలు చేస్తున్నాయి. పార్లమెంట్‌లో ఎన్నో అవకాశాలు ఉంటాయి. ఎన్నో రూల్స్ ఉంటాయి. వారు చర్చించాల్సన విషయాలను ఈ పద్ధతిలో చర్చించడం లేదు. కేవలం రాజకీయం క ఓసం రచ్చ మార్గాన్ని ఎన్నుకున్నాయి. ఇకపోతే స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్ష పాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరామ్ జాకడ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలకు ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసుకోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది అర్థం అవుతోంది. ఇలాంటి సందర్భాల్లో స్పీకర్ జోక్యం చేసుకుని ప్రతిపక్ష సభ్యులతో మాట్లాడడం, వారిని అనునయించడం జరిగేది. వారు ఏం కోరుకుంటున్నారో మైక్ ఇవ్వడం ద్వారా తెలుసుకోవచ్చు. కానీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన అరోపణ. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారని విపక్ష సభ్యులు పదేపదే అరోపిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఇక ఈ సీజన్‌లో అసలు విపక్ష సభ్యులు కూడా మాట్లాడకుండా పోడియం వద్దకు రావడం, నినాదాలు చేయడం, వెళ్లిపోవడం అలవాటు చేసుకున్నారు. దీంతో స్పీకర్ కూడా సభను వాయిదా వేసి పోతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రధాని మోడీ సభకు హాజరు కావడం లేదు. విద్యార్థుల సమస్యలు కావచ్చు, ఇతర సమస్యలు కావచ్చు..ప్రధాని మాట్లాడడం లేదు. కేవలం సోషల్ విOడియా ద్వారా తన భావాలను వెల్లడిస్తున్నారు. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా అర్థం అవుతోంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. సమావేశాల్లో అనేక అంశాలపై చర్చకు అవకాశం ఉంటుంది.కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నా, పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పుడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో ప్రజల్లో మరింత పలచన కాకుండా చూసుకుంటే మంచిది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రధాని సభకు రావడం మర్యాద. విపక్షాలకు కూడా ఆయన సూచనలు చేయవచ్చు. కానీ మంత్రులతోనే పనికానిచ్చేద్దాఆమంటే సరికాదు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. దీనిని గుర్తించకుంటే ప్రజలు తగిన సమయంలో స్పందిస్తారు.

# చేనేత కళలకు సాంకేతిక రంగులు అద్దలేమా !

**(07 ఆగష్టు "జాతీయ చేనేత దినోత్సవం" సందర్భంగా)**



మానవుడి కనీస అవసరాలు కూడు, గూడు, గుడ్డ అని మనకు తెలుసు. వ్యవసాయం తర్వాత అతి పెద్ద పరిశ్రమగా చేనేత హస్తకళలకు గుర్తింపు ఉన్నది. పుట్టిన నాటి నుండి గిట్టే వరకు మన శరీరం మీద వస్త్రాలు తప్పనిసరి. మనం ధరించే వస్త్రాలు మన మానసిక, శారీరక, ఆర్థిక, సామాజిక, వ్యక్తిత్వ గుణాల స్థాయిని రుజువు చేస్తాయి. పంచె కట్టులో పురుషులు, చీర కట్టులో స్త్రీలు అందంగా, హుందాగా, ఆకర్షణీయంగా, సాంప్రదాయం ఉట్టిపడే విధంగా కనుపిస్తారు. నేతన్న చేతుల్లో మాయాజాలం ఫలితంగా సప్తవర్ణ సింగిడి రంగులు వస్త్రాలకు అందాల విందులు ఆరబోస్తాయి. నేతన్న సృజన, దారం పోగును నాట్యం చేయించగల హస్తకళా నైపుణ్యం సదా అభినందనీయం. నాడు విదేశీ వస్త్రాలను బహిష్కరించి, స్వదేశీ చేనేత వస్త్రాలను ప్రోత్సహించడానికి సంకేతంగా గాంధీ గారు నూలు వడికే రాట్నం ముందు కూర్చొని ప్రచారం చేయడం చూసాం. నాటి చేనేత వస్త్రాల నుంచి నేటి ఆధునిక సాంకేతిక యంత్రాల వినియోగం వరకు వస్త్ర పరిశ్రమ ఊహించనంతగా అభివృద్ధి చెందడం చూస్తున్నాం. సిరిసిల్ల నేతన్న వస్త్రాలు, మంగళగిరి చీరలు, బెనారస్ వస్త్ర వెలుగులు, ధర్మవరం ధగధగలు, కోట చీరల కమనీయాలు కలంకారీ కళాకాంతుల వస్త్ర రంగులు నేటికీ మనల్ని మంత్రముగ్దుల్ని చేస్తూనే ఉన్నాయి.

12వ జాతీయ చేనేత దినోత్సవం–2026:

అనాదిగా గ్రామీణ ప్రజానీకానికి జీవనోపాధిని కల్పిస్తున్నది. ఒక దారపు పోగు భారతీయ సాంస్కృతిక వారసత్వ సంపదకు నిదర్శనంగా నిలుస్తున్నది. దేశ సామాజిక–ఆర్థిక సుస్థిరాభివృద్ధికి చేనేత పరిశ్రమ ఊతం ఇస్తున్నది. స్వతంత్ర భారతంలో చేనేత హస్త కళల ప్రాధాన్యాన్ని అవగాహన పర్చడం, నేతన్నల సమస్యలకు పరిష్కారాలను వెతకడం, మన చేనేతకు అంతర్జాత గుర్తింపుకు ప్రయత్నాలు చేయడం లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని 2015 నుంచి భారత కేంద్ర ప్రభుత్వం చొరవతో ప్రతి ఏట 07 ఆగష్టున "జాతీయ చేనేత దినోత్సవం (నేషనల్ హాండ్లూమ్ డే)" పాటించడం జరుగుతున్నది. 07 ఆగష్టు 1905న బెంగాల్ విభజనలను చేసిన బ్రిటీష్ నిర్ణయానికి వ్యతిరేకంగా కలకత్తాలో మొదలైన "స్వదేశీ ఉద్యమం" ప్రారంభానికి గుర్తుగా ఈ దినోత్సవం 07 ఆగష్టున నిర్వహించుకోవడం ముదావహం. నేడు మన చేనేత హస్తకళల పరిశ్రమతో పాటు దాని అనుబంధ రంగాల్లో దాదాపు 70 శాతం మంది మహిళలు శ్రమ చేయడం జరుగుతున్నది. భారత చేనేత పరిశ్రమపై 32 లక్షల కుటుంబాలు ఆధారపడడంతో పాటు 4.33 మిలియన్ల ఉద్యోగ ఉపాధులు కల్పించడం కొనసాగుతున్నది. నేతన్నల ఆదాయాన్ని మెరుగు పరచడంతో పాటు వారిని శక్తివంతులుగా మార్చడానికి వేదికగా ఈ దినోత్సవం ఉపయోగపడుతున్నది.

చేనేత పరిశ్రమలో 70 శాతం మహిళలు:

దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలకు చెందిన 125 చేనేత సంస్థలు, 1,246 చేనేత క్లస్టర్లు నేటి జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుతుంటున్నాయి. ఆంధ్రలో 98, తెలంగాణలో 34 క్లస్టర్లు ఉన్నాయి. ప్రపంచ వస్త్ర పరిశ్రమ ఉత్పత్తుల్లో 6.9 శాతం భారతదేశమా ఉత్పత్తి చేస్తున్నది. చైనా మాత్రం 52 శాతానికి పైగా సదవస్త్ర మార్కెట్‌ను కైవసం చేసుకున్నది. చేనేత వస్త్రాల ఉత్పత్తుల్లో 95 శాతం భారతదేశమా అందిస్తున్నది. మన దేశ ఆచారాలు, వారసత్వాలను బట్టి నేతన్న చూపిస్తున్న హస్తకళా నైపుణ్యాల ప్రదర్శన వల్ల చేనేత వస్త్రాలకు ఆదరణ పెరుగుతోంది. నేతన్న కళ్లల్లో సంతోషం వర్షించాలంటే ఆయా కుటుంబాలు ఆర్థికంగా బలపడాలి.

నాటి చేనేత పరిశ్రమ తక్కువ పెట్టుబడి, స్వల్ప శక్తి వినియోగం ఉండేది. డిజిటల్ కాలంతో పాటు ఈ రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా తమ డిజైన్లను మార్చడం లాంటివి సానుకూల అంశాలుగా కనిపించేవి.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# విదేశీ విరాళాలపై ఆంక్షల కత్తి

**కొత్త బిల్లుతో దేశంలో సేవాకార్యక్రమాలకు గండి కేంద్రం తీరుపై మండిపడ్డ ఎంపి శశిథరూర్**

న్యూఢిల్లీ :

దేశంలో విదేశీ నిధుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధుల నియంత్రాణ చట్టం సవరణ`2026 బిల్లును తీసుకువచ్చింది. దీనిద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న విదేశీ విరాళాల నియంత్రణ చట్టం మరింత కఠినతరం కానుంది. ఈ బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని కేంద్రం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌సీఆరఏ సవరణ బిల్లు`2026పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న ఈ కొత్త బిల్లు దేశంలోని పౌర సమాజంపై ప్రభుత్వ నియంత్రణను మరింత పెంచేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు.. స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల సంఘాలను సమాజంలో అభివృద్ధి భాగస్వాములుగా కాకుండా, విదేశీ ప్రమేయాలుగా చూపేలా ఉన్నాయని శశిథరూర్ ఆరోపించారు. 'ఎఫ్‌సీఆరఏ రిజిస్ట్రేషన్ రద్దయినా, గడువు ముగిసినా లేదా సరెండర్ చేసినా.. ఆ సంస్థలకు చెందిన విదేశీ విరాళాలు, ఆస్తుల నిర్వహణను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకునేందుకు ఈ కొత్త బిల్లు వీలు కల్పిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక 'అధికార యంత్రాంగం' ఏర్పాటుకు కేంద్రం పావులు కదుపుతోంది. ఈ నిబంధన ద్వారా పాలనా పరమైన నిర్ణయాలతోనే స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడిచే ఆస్పత్రులు, విద్యాసంస్థలు, భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉంది' అని థరూర్ ఆరోపించారు.

# అక్షర సేవలో 'అభినవ వాగనుశాసనుడు'..

## డాక్టర్ గొల్లపల్లి గణేష్



**మాతృభాషకు సాంకేతిక తోరణం: 'తెలంగాణబడి' వెబ్‌సైట్‌తో విద్యా విప్లవం**

..............................

**తెలుగు బోధనకు డిజిటల్ దిక్సూచి: 'తెలంగాణబడి'తో భాషా సేవలో డాక్టర్ గొల్లపల్లి గణేష్ అసమాన కృషి**

ఆధునిక సమాచార సాంకేతిక విప్లవం సమస్త మానవ జీవన విధానాన్ని సుదూర మార్పులకు గురిచేసిన వేళ, విద్యా రంగం కూడా తన సరిహద్దులను సరికొత్తగా నిర్వచించుకుంటోంది. ఒకప్పుడు నాలుగు గోడల తరగతి గది, నల్లబల్ల, చేతిలోని పుస్తకానికే పరిమితమైన అభ్యసన ప్రక్రియ నేడు డిజిటల్ తెరలపై నవ వసంతాన్ని సంతరించుకుంది. ప్రపంచం నలుమూలల నుంచి జ్ఞానాన్ని ఆర్జించే అవకాశాలు అందుబాటులోకి వచ్చిన ఈ కంప్యూటర్ యుగంలో, మాతృభాషా బోధనను ఆధునీకరించి విద్యార్థులకు సులభతరం చేయడం అత్యంత ప్రాధాన్య అంశంగా మారింది. ఈ నూతన సవాలును స్వీకరించి, సంప్రదాయ భాషా సేవకు సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి అపూర్వ విజయాన్ని సాధించారు జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన ఉపాధ్యాయుడు డాక్టర్ గొల్లపల్లి గణేష్. ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా బోధకుడిగా సేవలందిస్తున్న ఆయన రూపొందించిన "తెలంగాణబడి" (telanganabadi.in) వెబ్‌సైట్ నేడు రెండు తెలుగు రాష్ట్రాలలోని వేలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఒక అక్షర నిధిగా, డిజిటల్ విద్యా దిక్సూచిగా విరాజిల్లుతోంది.

తెలుగు భాషలోని సంక్లిష్టమైన వ్యాకరణాంశాలు, సంధులు, సమాసాలు, ఛందస్సు, అలంకారాలు మరియు ప్రాచీన పద్యాలను నవీన తరానికి అర్థమయ్యేలా బోధించడం ఉపాధ్యాయులకు నిరంతరం ఒక పెద్ద సవాలుగానే ఉంటూ వస్తోంది. ఈ అవసరాన్ని ముందే పసిగట్టిన డాక్టర్ గణేష్, విద్యార్థులలో అభ్యాసనం పట్ల ఆసక్తిని పెంచేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆసరాగా చేసుకున్నారు. శారీరక వైకల్యం ఎదురైనప్పటికీ, దానిని ఏనాడూ తన కార్యాచరణకు అవరోధంగా భావించక, "సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదు" అని నిరూపించారు. పాఠశాల పనివేళలు పూర్తయిన అనంతరం కూడా రాత్రింబవళ్లు శ్రమించి, కంప్యూటర్ పరిజ్ఞానంపై ఉన్న పట్టుతో స్వయంగా వెబ్ డిజైనింగ్ నేర్చుకొని ఈ వినూత్న డిజిటల్ వేదికకు ప్రాణం పోశారు.

తెలంగాణ రాష్ట్ర పాఠ్యపుస్తకాల రూపకల్పన సంస్థ (ఎస్‌సీఈఆర్టీ) నిర్దేశించిన నూతన విద్యా ప్రమాణాలకు అనుగుణంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న సమగ్ర తెలుగు పాఠ్యాంశాలను ఈ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ప్రతి పాఠానికి సరళమైన వ్యాఖ్యానం, పద్యాలకు పాదభంగాలు లేకుండా భావాలు, కవుల కాలప్రామాణిక పరిచయాలు, కఠిన పదాలకు అర్థాలు, పర్యాయపదాలు, నానార్థాలు, జాతీయాలు, సామెతలు మరియు వ్యాకరణ విశేషాలను విపులంగా విశ్లేషించారు. అమూర్తమైన విషయాలను సముచితమైన చిత్రాలు, రంగుల గ్రాఫిక్స్, యానిమేషన్లు మరియు వీడియో పాఠాల రూపంలో మలచి విద్యార్థుల ముందుంచడం ఈ వెబ్‌సైట్ ప్రధాన బలం. దీనివల్ల కఠినమైన భాషాంశాలు కూడా సుబోధకంగా మారి, విద్యార్థులలో స్వయంకల్పిత అధ్యయన శక్తి పెరుగుతోంది.

కేవలం కంటెంట్ అందించడమే కాకుండా, ఇంటరాక్టివ్ విద్యా విధానాన్ని ఈ వెబ్‌సైట్‌లో ప్రవేశపెట్టడం అత్యంత ప్రశంసనీయమైన అంశం. విద్యార్థులు పాఠం చదివిన వెంటనే తమ అవగాహనా మట్టాన్ని పరీక్షించుకునేందుకు వీలుగా అధ్యాయాల వారీగా అన్–లైన్ క్విజ్‌లను పొందుపరిచారు. జవాబు సమర్పించిన మరుక్షణమే ఫలితం, మార్కులు, సరైన వివరణలు తెలిసేలా వ్యవస్థను రూపొందించడం వల్ల విద్యార్థులు తమ లోపాలను తామే సరిదిద్దుకో గలుగు తున్నారు. వార్షిక పరీక్షలు, ప్రీ–ఫైనల్, యూనిట్ పరీక్షలతో పాటు ఎస్ఏ–1, ఎస్ఏ–2 ప్రాతిపదికన నమూనా ప్రశ్నపత్రాలను అందుబాటులో ఉంచడం పరీక్షల భయాన్ని పోగొడుతోంది. దీనికి తోడు రామాయణ, మహాభారత ఘట్టాలు, ప్రాచీన–ఆధునిక తెలుగు మహాకవుల జీవిత విశేషాలు, సాహిత్య విమర్శా గ్రంథాల సమాచారాన్ని చేర్చడంతో తెలంగాణ బడి వెబ్‌సైట్ ఒక సమగ్ర విజ్ఞాన సర్వస్వంగా భాసిల్లుతోంది.

డిజిటల్ తరగతుల నిర్వహణలో స్మార్ట్ టీవీలు, ప్రొజెక్టర్లను వినియోగిస్తున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఈ వెబ్‌సైట్ ఒక ఆపద్బాంధవుడిగా మారింది. పాఠ్యాంశాల ప్రదర్శనకు కావలసిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు, వ్యాకరణ పట్టికలు, బోధనా అభ్యాసనా సామగ్రి (TLM) ఉచితంగా లభిస్తుండటంతో బోధనా విధానం మరింత ప్రభావవంతంగా మారింది. ఈ మొత్తం సమాచారాన్ని పైసా రుసుము లేకుండా ఉచితంగా అందించడం డాక్టర్ గణేష్ యొక్క నిష్కామ సేవానిరతికి, సామాజిక బాధ్యతకు ప్రత్యక్ష నిదర్శనం. ఆయన చేస్తున్న ఈ అక్షర యజ్ఞాన్ని రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సులోచనతో పాటు అనేకమంది ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి ఇది ఒక నమూనా అని కొనియాడారు.

డాక్టర్ గొల్లపల్లి గణేష్ ఉపాధ్యాయ వృత్తికే పరిమితం కాకుండా సామాజిక వికాసంలోనూ తనదైన ముద్ర వేశారు. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో నిరుపేద విద్యార్థులను గుర్తించి, సామాజిక మాధ్యమాల ద్వారా మిత్రుల సహకారాన్ని కూడగట్టి ఉచితంగా నోటు పుస్తకాలు, బ్యాగులు, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేస్తున్నారు. కరోనా మహమ్మారి విజృంభించిన తీవ్ర క్లిష్టసమయంలోనూ జ్వర పీడిత కుటుంబాలకు స్వయంగా నిత్యావసరాలు, ఔషధాలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని భాషా వికాసానికి, సామాజిక శ్రేయస్సుకు సాధనంగా మలచుకున్న డాక్టర్ గణేష్ సేవలు నవసమాజ నిర్మాణంలో నేటి తరం ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేసే అక్షర చైతన్యమూర్తిగా చిరస్థాయిగా నిలిచిపోతాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

# ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న విద్యార్థులు..

# విద్యా వ్యవస్థకు హెచ్చరిక



**ప్రభుత్వ పాఠశాలలు ఒకప్పుడు గ్రామీణ భారతానికి విద్యాలయాలు మాత్రమే కాదు, సమాజ నిర్మాణానికి పునాదులు కూడా. వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, అధికారులు, రాజకీయ నాయకులు ఇలా అనేక మంది జీవిత ప్రయాణం ప్రభుత్వ పాఠశాలల నుంచే ప్రారంభమైంది. అయితే నేడు పరిసితి మారుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుండగా, ప్రైవేట్ విద్యాసంసల వైపు తల్లి దండ్రుల మొగ్గు పెరుగుతోంది. ఇది కేవలం విద్యా శాఖ సమస్య కాదు.. సమాజం మొత్తం ఆలోచించాల్సిన అంశం.**

తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని కోరుకోవడం సహజం. ఆంగ్ల మాధ్యమం, సాంకేతిక సౌకర్యాలు, క్రమశిక్షణ, ఫలితాలపై ప్రత్యేక దృష్టి వంటి కారణాలతో ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడంతో ఉపాధ్యాయుల బదిలీలు, పాఠశాలల విలీనాలు, కొన్ని చోట్ల మూసివేతల పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

అయితే ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు మాత్రమే ఉన్నాయనడం కూడా సరైంది కాదు. ఇటీవల ప్రభుత్వం డిజిటల్ తరగతులు, ఆంగ్ల మాధ్యమం, మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, మౌలిక వసతుల మెరుగుదల వంటి అనేక చర్యలు చేపడుతోంది. చాలా ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతి ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా నిలుస్తున్నాయి. అయినప్పటికీ వాటిపై ప్రజల్లో పూర్తి స్థాయి నమ్మకం పెరగడం లేదు.

ఈ పరిస్థితికి ప్రభుత్వం ఒక్కటే బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, గ్రామ సమాజం అందరూ ప్రభుత్వ పాఠశాలలను తమవిగా భావించి అభివృద్ధికి తోడ్పడాలి. పాఠశాల భవనం కంటే బోధన నాణ్యత, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, విలువలతో కూడిన విద్యపై ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వ పాఠశాల బలపడితేనే సామాన్య కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుంది. విద్యలో అసమానతలు తగ్గుతాయి. అందుకే ప్రభుత్వ పాఠశాలలను కాపాడటం అంటే కేవలం ఒక విద్యాసంస్థను కాపాడటం కాదు... సమాన అవకాశాలతో కూడిన సమాజాన్ని నిర్మించడం. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసం పెరిగిన రోజే విద్యా వ్యవస్థ మరింత బలోపేతమవుతుంది.

ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

# తెహల్కా ఎడిటర్‌కు పదేళ్ల జైలు

**లైంగిక దాడి కేసులో శిక్ష ఖరారు చేసిన కోర్టు**
**రెండువారాల్లోగా లొంగిపోవాలని ఆదేశం**
**రాజకీయంగా తనపై కక్షసాధింపు చేపట్టారన్న తేజ్‌పాల్**

**ముంబై:**

తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు పదేళ్ల జైలు శిక్ష పడింది. 2013లో నమోదైన లైంగిక దాడి కేసులో బాంబే హైకోర్టు గోవా బెంచ్ కీలక తీర్పు వెలువరించింది. పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల జరిమానా కూడా విధించింది. అతడు రెండు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. 2013లో జూనియర్ సహోద్యోగినిపై అత్యాచారం చేసిన కేసులో తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు తాజాగా శిక్షను ఖరారు చేసింది. గతంలో ట్రయల్ కోర్టు ఈయనను నిర్దోషిగా ప్రకటించింది. ఆ తీర్పును బాంబే హైకోర్టు రద్దు చేసింది. 2013లో గోవాలో జరిగిన ఒక కార్యక్రమంలో హోటల్ లిఫ్ట్‌లో తనపై తేజ్‌పాల్ లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించారు. దీంతో అదే ఏడాది నవంబర్‌లో అతడిని అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం 2021లో గోవా ట్రయల్ కోర్టు తేజ్‌పాల్‌ను నిర్దోషిగా ప్రకటించింది. అయితే ఆ తీర్పును గోవా ప్రభుత్వం బాంబే హైకోర్టులో సవాలు చేసింది. అప్పీల్‌ను విచారించిన హైకోర్టు ట్రయల్ కోర్టు తీర్పును కొట్టివేస్తూ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. కాగా, ఈ కేసులో తానే బాధితుడినని తేజ్‌పాల్ పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పూ చేయలేదని, తాను నిర్దోషినని పేర్కొంటూ ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేస్తానని వెల్లడించారు. తీర్పు వెలువడిన అనంతరం విడియాతో మాట్లాడిన తేజ్‌పాల్, 'నేను ఎలాంటి నేరమ చేయలేదు. ఈ తీర్పుతో నేను ఏకీభవించడం లేదు. న్యాయం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాను' అని చెప్పారు. ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్, సురేంద్ర గాడ్లింగ్ లాగానే తానూ రాజకీయ కక్షసాధింపునకు గురయ్యానని తేజ్‌పాల్ పేర్కొన్నారు. తెహెల్కా చేసిన దర్యాప్తు కథనాల వల్ల కొందరి రాజకీయ ప్రయోజనాలకు నష్టం కలిగిందని, అందుకే తనపై కేసు పెట్టారని ఆయన ఆరోపించారు. కోర్టు తీర్పు అనంతరం తరుణ్ తేజ్‌పాల్ వి డియాతో మాట్లాడారు. తనపై కొందరు గత 13 ఏళ్లుగా ప్రతీకారంతో రగిలిపోతున్నారని అన్నారు. ఈ కేసులో తనను పదిసార్లు నిర్దోషిగా ప్రకటించి విడుదల చేసే ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, దీనిపై త్వరలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉమర్ ఖాలిద్, షర్జీల్ ఇమామ్, భీమా కోరేగావ్ కేసులో అరెసె న సురేంద్ర గాడ్లింగ్ పేర్లను తేజ్‌పాల్ ప్రస్తావించారు. వారిలాగే తానూ రాజకీయ కక్షసాధింపునకు గురైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, విచారణ సందర్భంగా గోవా ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కీలక వాదనలు వినిపించారు. బాధితురాలు పలుమార్లు నిరాకరించినప్పటికీ తేజ్‌పాల్ వినలేదని, 'నో అంటే నో' అనే ప్రాథమిక సూత్రాన్నే ఆయన పట్టించుకోలేదని కోర్టుకు వివరించారు. నేర తీవ్రత దృష్ట్యా ఆయనకు గరిష్ఠ శిక్ష విధించాలని కోరారు. అయితే, తనకిప్పుడు 62 సంవత్సరాలని, తానూ బాధితుడినేనని నమ్ముతున్నానని కోర్టుకు తేజ్‌పాల్ విన్నవించారు. తనకు భార్య ఉందని, శిక్ష విషయంలో దయచేసి కనికరం చూపాలని కోరారు. విచారణ అనంతరం న్యాయస్థానం తన తీర్పులో కీలక వ్యాఖ్యలు చేసింది. తెహెల్కా ఎడిటర్`ఇన్`చీఫ్‌గా తేజ్‌పాల్ ఉన్న సమయంలో బాధితురాలు ఆయన కింద పని చేసిందని, వారి మధ్య అధికార అసమానత స్పష్టంగా ఉందని పేర్కొంది. ఆ వృత్తిపరమైన ఆధిపత్యాన్ని ఆయన దుర్వినియోగం చేశారని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా బాధితురాలిపై జరిగిన అత్యాచారం నిజమేనని నిర్ధారించి తీర్పు వెలువరించింది. కాగా, గోవాలో 2013 నవంబర్ 7, 8 తేదీల్లో థింక్‌ఫెస్ట్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హోటల్ లిఫ్ట్‌లో తేజ్‌పాల్ తనపై రెండు సార్లు అత్యాచారం చేశాడని పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దాదాపు 13 ఏళ్ల తర్వాత కోర్టు అతనిని దోషిగా తేల్చింది.





# గుండె ఆరోగ్యానికి రోజూ నడవాల్సిందే

**చాలామంది రోజుకు 10 వేల అడుగులు నడిస్తేనే గుండె ఆరోగ్యంగా ఉంటుందని భావిస్తుంటారు. అయితే అది తప్పని సరి కాదని గుండె నిపుణులు చెబుతున్నారు. రోజూ క్రమం తప్పకుండా నడవడమే ముఖ్యమని, ఆరు వేల అడుగులు నడిచినా గుండెకు మంచి ప్రయోజనం ఉంటుందని సూచిస్తున్నారు.**

గుండె జబ్బుల నిపుణుడు డాక్టర్ సమీర్ గుప్తా ప్రకారం.. రోజూ 10 వేల అడుగులు నడవాలన్న నిబంధనేమీ లేదు. ముఖ్యంగా 60 ఏళ్లు దాటిన వారికి రోజుకు ఆరు వేల నుంచి ఎనిమిది వేల అడుగులు నడిస్తే గుండె జబ్బులు, పక్షవాతం ముప్పు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.
10 వేల అడుగుల లక్ష్యం వైద్య పరిశోధనల నుంచి రాలేదని సమీర్ గుప్తా స్పష్టం చేశారు. 1960ల్లో జపాన్‌లో ఓ పెడోమీటర్ ప్రచారంతో అది ప్రాచుర్యం పొందిందని వివరించారు. అయితే అంతకంటే తక్కువ నడిస్తే ఉపయోగం ఉండదనుకోవడం సరైన అభిప్రాయం కాదన్నారు.

"రోజూ నడక వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండెపై ఒత్తిడి తగ్గడంతో పాటు గుండెపోటు, పక్షవాతం ప్రమాదం కూడా తగ్గుతుంది" అని సమీర్ గుప్తా తెలిపారు.
అయితే యువత, మధ్య వయసు వారు రోజుకు 8 వేల నుంచి 10 వేల అడుగులు వేగంగా నడిస్తే అదనపు ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. బరువు నియంత్రణ, రక్తంలో చక్కెర స్థాయులు, ఇన్సులిన్ పనితీరు మెరుగుపడతాయని వివరించారు. 10 నుంచి 12 వేల అడుగులు దాటిన తర్వాత అదనపు ప్రయోజనం పెద్దగా ఉండదని పేర్కొన్నారు.
రోజూ కనీసం 20 నుంచి 30 నిమిషాలు వేగంగా నడవడం, వారం మొత్తంలో 150 నిమిషాల మోస్తరు వ్యాయామం చేయడం మంచిదని సూచించారు. మెట్లు ఎక్కడం, ఫోన్ మాట్లాడేటప్పుడు నడవడం, భోజనం తర్వాత 10 నిమిషాలు నడవడం వంటి అలవాట్లు కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెప్పారు.
అయితే గుండె జబ్బులు, అదుపులో లేని రక్తపోటు, తీవ్రమైన కీళ్ల సమస్యలు ఉన్నవారు ఒక్కసారిగా నడక పెంచకుండా ముందుగా వైద్యుల సలహా తీసుకోవాలని నిపుణులు సూచించారు.

# కాళేశ్వరంలో కన్నీటి క్షణాలు!

## ప్రసిద్ధి గాంచిన పాత గర్భగుడి కూల్చివేత... భావోద్వేగానికి గురైన అర్చకులు, భక్తులు

## వారంలో ఆలయాలు, రాజగోపురాలు, ప్రాకారాలు నేలమట్టం..పునర్నిర్మాణానికి మార్గం సుగమం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** తెలంగాణలో అత్యంత ప్రసిద్ధ గాంచినశైవక్షేత్రాల్లో ఒకటైన కాళేశ్వరంలో గురువారం భావోద్వేగ దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా దశాబ్దాల చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన పాత గర్భగుడిని భారీ యంత్రాల సాయంతో తొలగించడంతో అర్చకులు, స్థానికులు, భక్తులు కన్నీటి పర్యంతమయ్యారు. వారం రోజులుగా కొనసాగుతున్న కూల్చివేత పనుల్లో ఆలయ సముదాయంలోని పలు నిర్మాణాలు ఇప్పటికే నేలమట్టం కాగా, గురువారం గర్భగుడి తొలగింపుతో ఒక చారిత్రక అధ్యాయం ముగిసినట్లైంది.
అధికారులు తొలుత నైరుతి మూల నుంచి ఆలయ తొలగింపు పనులను ప్రారంభించారు. అనంతరం రాజగోపురాలు, ప్రాకారాలు, ఉపాలయాలను దశలవారీగా తొలగించారు. చివరగా ప్రధాన గర్భగుడిని కూడా యంత్రాలతో కూల్చివేయడంతో అక్కడున్న అర్చకులు, గ్రామస్థులు భావోద్వేగానికి లోనయ్యారు. పలువురు భక్తులు పాత ఆలయానికి చివరిసారిగా నమస్కరించి కన్నీళ్లు పెట్టుకున్నారు.

**పునర్నిర్మాణానికి శ్రీకారం**
భక్తుల సంఖ్య ఏటా పెరుగుతుండటంతో కాళేశ్వరం ఆలయాన్ని మరింత విశాలంగా, ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే పాత నిర్మాణాలను తొలగించి కొత్త ఆలయ సముదాయాన్ని నిర్మించే పనులు ప్రారంభమయ్యాయి. కొత్త నిర్మాణంలో సంప్రదాయ ఆలయ శిల్పకళతో పాటు యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించారు.





**శతాబ్దాల చరిత్రకు ముగింపు**
కాళేశ్వరం ఆలయం తెలంగాణ ఆధ్యాత్మిక చరిత్రలో విశిష్ట స్థానం కలిగి ఉంది. ఇక్కడ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించేందుకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. గోదావరి, ప్రాణహిత , అంతర్వాహిని సరస్వతి నది త్రివేణి సంగమ ప్రాంతంలో వెలసిన ఈ క్షేత్రం శైవ భక్తులకు అత్యంత పవిత్రమైన తీర్థక్షేత్రంగా గుర్తింపు పొందింది.

**భక్తుల మనసుల్లో చెరగని జ్ఞాపకం**
పాత గర్భగుడితో అనేక తరాల భక్తులకు ఆధ్యాత్మిక అనుబంధం ఉంది. వివాహాలు, ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి ఉత్సవాలు, శ్రావణ మాస,కార్తీక మాస, వేడుకలు, శని త్రయోదశి పూజలకు ఈ ఆలయంతో ముడిపడి ఉన్నాయి. అందుకే గర్భగుడి తొలగింపు దృశ్యాలు చూసిన అర్చకులు, గ్రామస్థులు, భక్తులు భావోద్వేగానికి గురయ్యారు. మరోవైపు, కొత్త ఆలయం మరింత వైభవంగా నిర్మితమై కాళేశ్వరం మహిమను ప్రపంచానికి చాటాలని భక్తులు ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు.

**కాళేశ్వరం ఆలయం నేపథ్యం**
గోదావరి–ప్రాణహిత–అంతర్వాహిని సరస్వతి నది సంగమంలో వెలసిన ప్రముఖ శైవక్షేత్రం. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంగా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి.
తెలంగాణలోని అత్యంత రద్దీ ఆధ్యాత్మిక



కేంద్రాల్లో ఒకటి. ఏటా మహాశివరాత్రి, కార్తీక మాసంలో లక్షలాది మంది భక్తుల రాక. భక్తుల సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆలయ పునర్నిర్మాణం చేపట్టిన ప్రభుత్వం.

**ఒకే పాన పట్టంపై పూజలు**
కాళేశ్వర ఆలయంలో ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూజలు జరుగుతాయి. ఒకే పానవట్టంపై యముడు, శివుడు కొలువైన ఏకైక ఆలయం ఇది. ఈ ఆలయంలో పుణ్యప్రాప్తి కలగాలంటే మొదట యముడికి పూజలు చేసిన తర్వాత ముక్తీశ్వరుడికి పూజలు చేయటం విశేషం. అందుకే ఈ ఆలయానికి ప్రత్యేకత చాటుకుంది.

# ఎల్ఐసి మొదటి త్రైమాసిక నికర లాభం 22.81 శాతం వృద్ధి

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) 2026–2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బలమైన పనితీరును కనబరిచింది. జూన్ 30, 2026తో ముగిసిన త్రైమాసికానికి ఎల్ఐసి పన్ను తదుపరి లాభం (పిఎటి) 22.81 శాతం పెరిగి ₹13,492 కోట్లకు చేరుకుంది. సంస్థ మొత్తం ప్రీమియం ఆదాయం 6.75 శాతం వృద్ధితో ₹1,27,250 కోట్లుగా నమోదైంది. వ్యక్తిగత నూతన వ్యాపార ప్రీమియం 14.48 శాతం పెరిగి ₹14,351 కోట్లకు ఎగబాకగా, గ్రూప్ బిజినెస్ ప్రీమియం 8.61 శాతం వృద్ధితో ₹51,834 కోట్లకు చేరింది. నూతన వ్యాపార విలువ (విఎన్బి) 61.32 శాతం భారీ వృద్ధితో ₹3,136 కోట్లకు పెరగ్గా, విఎన్బి మార్జిన్ 750 బేసిస్ పాయింట్లు పెరిగి 22.9 శాతానికి చేరుకుంది. భారతీయ జీవిత భీమా రంగంలో ఎల్ఐసి 60.10 శాతం మార్కెట్ వాటాతో తన




అగ్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఈ త్రైమాసికంలో మొత్తం 31,02,281 పాలసీలు విక్రయించగా, నిర్వహణలోని ఆస్తులు (ఎయుఎమ్) 4.10 శాతం పెరిగి ₹59,39,384 కోట్లకు చేరాయి. కంపెనీ సాల్వెన్సీ నిష్పత్తి 2.17 నుండి 2.42 కి మెరుగైంది. సంస్థ ఉత్పత్తి వైవిధ్యం మరియు పంపిణీ వ్యూహాల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఎల్ఐసి సిఇఓ మరియు ఎమ్డి ఆర్ దొరైస్వామి తెలిపారు.




# ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతాయన్న అంచనాలతో చమురు ధరలు దిగిరావడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. ముఖ్యంగా పీఎస్‌యూ, బ్యాంక్ స్టాక్స్ కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. దీంతో వరుసగా రెండో రోజూ సూచీలు లాభపడ్డాయి. సెన్సెక్స్ 350 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ మాత్రం ఫ్లాట్‌గా ముగిసింది. సెన్సెక్స్ 373.76 పాయింట్ల లాభంతో 78,954.76 వద్ద ముగిసింది. నిఫ్టీ 11.35 పాయింట్లు పెరిగి 24,636.00 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.23 వద్ద ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, ఎస్‌బీఐ, బీఈఎల్, ఐసీఐసీఐ, ఎటర్నల్, టైటాన్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్, టీసీఎస్, ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ, ఎన్‌టీపీసీ షేర్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 79.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు ధర 4,269.48 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు

## బిల్లు ఆమోదించిన లోక్‌సభ

యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే బిల్లుకు లోక్‌సభ గురువారం ఆమోదం తెలిపింది. పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్, 2007, సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోద ముద్ర వేసింది. ఎలాంటి చర్చ లేకుండానే ఈ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. యూపీఐ లావాదేవీలపై బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్స్ ఛార్జీలు విధించేందుకు ఈ చట్టం అవకాశం కల్పిస్తుంది. దీని ద్వారా ఇప్పటివరకు యూపీఐ, ఇతర ఎలక్ట్రానిక్ పేమెంట్లపై వ్యాపారులకు బ్యాంకులు అందిస్తున్న మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) రద్దవుతుంది. ఇంతకుముందు ఆర్టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీలపైనే ఛార్జీలు ఉండేవి. యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు లేవు. కానీ, ఇకపై యూపీఐ ట్రాన్సాక్షన్స్‌పై కూడా ఛార్జీలు విధిస్తారు. టాక్సేషన్ అండ్ అదర్ లాస్ (అమెండ్‌మెంట్) బిల్, 2026 పేరిట రూపొందిన ఈ బిల్లును కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు కోసం పేమెంట్స్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్, 2007 బిల్లు, ద ఇన్‌కం ట్యాక్స్ యాక్ట్ 2025 బిల్లు, ద ఫైనాన్స్ యాక్ట్, 2026 బిల్లులకు సవరణలు చేశారు. దీని ద్వారా భవిష్యత్‌లో ఎలక్ట్రానిక్ పేమెంట్లపై ఛార్జీలు వసూలు చేస్తారు. ఏ తరహా పేమెంట్‌పై ఎంత ఛార్జీ అనేది నోటిఫికేషన్ ద్వారా ప్రకటిస్తారు. బ్యాంకులకు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్స్‌కు, పేమెంట్స్ విధానాన్ని నిర్వహించే సంస్థలకు స్థిరమైన ఆదాయం అందాలనే ఉద్దేశంతో ఈ చట్టం



తీసుకొచ్చినట్లు కేంద్రం తెలిపింది. ప్రస్తుతం క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డుల ద్వారా చేసే చెల్లింపులకు మాత్రమే వ్యాపార సంస్థలు పరిమిత ఫీజు చెల్లిస్తున్నాయి. యూపీఐ లావాదేవీలపై వ్యాపార సంస్థలు ఎలాంటి ఛార్జీలు లేవు. కానీ, కొత్త చట్టం ద్వారా యూపీఐ లావాదేవీలపై కూడా వ్యాపారులు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త చట్టం ఇప్పటికిప్పుడు అమలులోకి రాకపోవచ్చు. దీనికి సంబంధించిన నిబంధనలపై పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం ప్రకారం.. ఈ ఛార్జీలు వినియోగదారులు చెల్లించాల్సిన అవసరం లేదు. వ్యాపారులే చెల్లించాలి. అది కూడా వార్షిక టర్నోవర్ రూ.1.5 కోట్లు దాటిన వ్యాపారులు మాత్రమే స్వల్ప మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. ఇక, ఈ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందాలి. తర్వాత రాష్ట్రపతి అంగీకారం తెలపాలి. ఆ తర్వాత ఈ బిల్లు చట్టంగా అమలులోకి వస్తుంది. దీనికి మరికొంత సమయం పడుతుంది.

# బంగారం, వెండి ధరలు మళ్లీ ధరలకు రెక్కలు

బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో వరుసగా మూడో రోజూ ఈ రెండు లోహాల ధరలు పరుగులు పెట్టాయి. మూడు రోజుల వ్యవధిలో బంగారం రూ.6 వేలకు పైగా పెరగ్గా.. వెండి దాదాపు రూ.11 వేల మేర ఎగబాకింది. ప్రస్తుతం కమొడిటీ మార్కెట్‌లో గోల్డ్ ఫ్యూచర్ అక్టోబర్ డెలివరీ 10 గ్రాముల బంగారం ధర రూ.757 పెరిగి రూ.1.49 లక్షల వద్ద ట్రేడవుతోంది. సిల్వర్ ఫ్యూచర్స్ సెప్టెంబర్ డెలివరీ కిలో వెండి ధర రూ.228 పెరిగి రూ.2.27 లక్షల వద్ద కొనసాగుతోంది.
అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,257 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. ఔన్సు వెండి 61.83 డాలర్లుగా ఉంది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.95.23గా ఉంది. దీన్ని అనుసరించి



గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి పసిడి రూ.1.52 లక్షలు (పన్నులు కలుపుకొని) పలుకుతోంది. ఇటీవల కాలంలో చాలా రోజుల పాటు పుత్తడి ధర రూ.1.45 లక్షల వద్ద కొనసాగుతూ వచ్చింది. ఇక, కిలో వెండి రూ.2.31 లక్షలుగా ఉంది.

**ఎందుకీ పెరుగుదల?**
అమెరికా– ఇరాన్ మధ్య యుద్ధంతో బంగారం, వెండి ధరలు భారీగా దిగి వచ్చిన సంగతి తెలిసిందే. యుద్ధం వల్ల ద్రవ్యోల్బణ భయాలు నెలకొనడం, వడ్డీ రేట్లు పెరుగుతాయన్న అంచనాలతో ఈ లోహాల ధరలు క్షీణించాయి. బంగారం ధర గరిష్ఠాల నుంచి దాదాపు 19 శాతం మేర పతనమైంది. అయితే, ప్రస్తుతం పశ్చిమాసియాలో శాంతివైపుగా అడుగులు పడుతున్నాయి. హర్మూజ్ జల సంధిని తెరిచే విషయంలో ఇరాన్, ఒమన్ మధ్య జరుగుతున్న చర్చల్లో పురోగతి కనిపిస్తోంది. దీంతో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 80 డాలర్ల దిగువకు చేరింది. అమెరికా డాలరు బలహీన పడడం, ట్రెజరీ ఈల్డ్స్ తగ్గుముఖం పట్టడం, కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల పెంపు ఉండకపోవచ్చన్న అంచనాలు బలపడడం వంటి పరిస్థితులు బంగారం, వెండికి అనుకూలంగా మారాయి. ఈ క్రమంలోనే వీటికి డిమాండ్ ఏర్పడడంతో మళ్లీ ధరలకు రెక్కలొచ్చాయి.

# ఏఐతో కార్పొరేట్ ఉద్యోగాలు తగ్గొచ్చు

**ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ నందన్ నీలేకని**




ఇన్ఫోసిస్ కో–ఫౌండర్ నందన్ నీలేకని దేశంలో ఉద్యోగాల భవిష్యత్తుపై కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న కాలంలో భారీ కార్పొరేట్ కంపెనీలు కాకుండా లక్షలాది చిన్న వ్యాపారాలే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తాయని ఆయన అన్నారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పెద్ద సంస్థల్లో ఉద్యోగాలు నిర్దిష్ట పనులకే పరిమితమై ఉండటంతో ఏఐ ద్వారా వాటిని ఆటోమేట్ చేయడం సులభమవుతుందని, ఫలితంగా అలాంటి కంపెనీలు నికరంగా ఉద్యోగాలను తగ్గించే పరిస్థితి రావచ్చని చెప్పారు. మరోవైపు చిన్న వ్యాపారాల్లో ఒకే ఉద్యోగి అనేక బాధ్యతలు నిర్వహించడం వల్ల ఏఐ ప్రభావం తక్కువగా ఉంటుందని, భవిష్యత్తులో ఉపాధి వృద్ధికి అవే ప్రధాన కేంద్రాలవుతాయని అభిప్రాయపడ్డారు.

# ఫోన్‌పేలో కొత్త సర్వీస్..

## ఫిక్స్‌డ్ డిపాజిట్, ఆర్‌డీ సేవలు ప్రారంభం

ఫోన్‌పే తన వినియోగదారులకు మరో కొత్త ఆర్థిక సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రముఖ బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల భాగస్వామ్యంతో ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) సేవలను ప్రారంభించింది. అదే సమయంలో 'శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్'తో కలిసి రోజుకు రూ.100 నుంచే పొదుపు చేసే డైలీ రికరింగ్ డిపాజిట్ (డైలీ ఆర్‌డీ) సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తెచ్చింది.
ఫోన్‌పే యాప్‌లోనే వివిధ బ్యాంకుల ఎఫ్‌డీలను పరిశీలించి, పోల్చి, వెంటనే బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. భాగస్వామ్య బ్యాంకుల్లో చేసిన ఎఫ్‌డీలకు ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం 'డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్' (డీఐసీజీసీ) నుంచి రూ.5 లక్షల వరకు బీమా రక్షణ ఉంటుంది.
కొత్తగా తీసుకొచ్చిన డైలీ ఆర్‌డీ ద్వారా రోజుకు రూ.100 నుంచి రూ.1,000 వరకు




ఆటోమేటిక్‌గా పొదుపు చేయొచ్చు. యూపీఐ ఆటోపే ద్వారా ప్రతి రోజు నిర్ణయించిన మొత్తం జమ అవుతుంది. ఏడు రోజుల తర్వాత అవసరమైతే డబ్బు ఉపసంహరించుకోవచ్చు. వరుసగా 15 రోజుల పాటు చెల్లింపులు జరగకపోయినా ఎలాంటి జరిమానా ఉండదని ఫోన్‌పే తెలిపింది. అవసరమైతే ఎప్పుడైనా ఆటోపేను నిలిపివేసే అవకాశం కూడా ఉంది.
ఫోన్‌పే హోమ్ స్క్రీన్‌లోని మ్యూచువల్ ఫండ్స్ అండ్ డిపాజిట్ విభాగంలోకి వెళ్లి ఎఫ్‌డీ లేదా డైలీ ఆర్‌డీని ఎంపిక చేసుకోవచ్చు. అనంతరం బ్యాంకు, కాలపరిమితి, పెట్టుబడి మొత్తాన్ని ఎంచుకుని పాన్, ఆధార్‌తో డిజిటల్ ధ్రువీకరణ పూర్తి చేయాలి. తర్వాత యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లింపు చేసి డిపాజిట్‌ను ప్రారంభించవచ్చు.

# అప్పర్‌లేయర్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా టాటా సన్స్

**లిస్టింగ్‌పై రాని స్పష్టత!**

ముంబయి: టాటా సన్స్‌ను అప్పర్ లేయర్ నాన్–బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుర్తించింది. దీంతో పాటు మరో 16 కంపెనీలనూ అప్పర్ లేయర్ జాబితాలో చేర్చింది. ప్రభుత్వరంగానికి చెందిన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ, ఐఆర్‌ఎఫ్‌సీ, హడ్కోతో పాటు, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఫైనాన్స్, టాటా క్యాపిటల్ ఆ జాబితాలో ఉన్నాయి. జూన్ 1 నుంచి వచ్చిన నిబంధనల ప్రకారం.. రూ.లక్ష కోట్లు ఆస్తులు కలిగిన ఎన్‌బీఎఫ్‌సీని




అప్పర్‌లేయర్ ఎన్‌బీఎఫ్‌సీగా పరిగణిస్తారు. 2026 మార్చి నాటికి టాటా సన్స్ ఆస్తుల విలువ రూ.2 లక్షల కోట్లకు పైబడి ఉండడంతో దీన్ని అప్పర్‌లేయర్ ఎన్‌బీఎఫ్‌సీగా గుర్తించింది. ఇలా గుర్తింపు పొందిన కంపెనీ మూడేళ్లలోపు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయాల్సి ఉంటుంది. టాటా గ్రూప్ కంపెనీలకు ఎన్‌బీఎఫ్‌సీ కేటగిరీలో టాటా సన్స్ ప్రధాన పెట్టుబడి కంపెనీగా ఉంది. లిస్టింగ్ నుంచి తప్పించుకోవడం కోసం పెట్టుబడి కంపెనీగా డీరిజిస్టర్ చేయాలంటూ టాటా సన్స్ గతంలో ఆర్‌బీఐకి దరఖాస్తు చేసుకుంది. ఈ దరఖాస్తు ఇంకా పరిశీలనలోనే ఉందని ఆర్‌బీఐ తాజాగా పేర్కొంది. దీనికి ఆర్‌బీఐ ఆమోదించేది లేనిదీ దాన్ని బట్టి లిస్టింగ్ ఆధారపడి ఉంటుంది.
లిస్టింగ్‌పై తలోమాట: టాటాసన్స్ లిస్టింగ్ విషయంలో టాటా ట్రస్ట్స్‌లోనే విభేదాలు ఉన్నాయి. ఛైర్మన్ నోయల్ టాటా లిస్టింగ్‌కు వ్యతిరేకంగా ఉండగా.. వైస్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ మద్దతుగా ఉన్నారు. అప్పులు చెల్లించుకోవడం కోసం ఎప్పటి నుంచో టాటా సన్స్ లిస్టింగ్‌ను ఎస్‌పీ గ్రూప్ డిమాండ్ చేస్తూ వస్తోంది. లిస్టింగ్ వల్ల సంస్థపై ట్రస్ట్ నియంత్రణ తగ్గి, బయటి వ్యక్తుల జోక్యం పెరుగుతుందనేది ట్రస్ట్ ఛైర్మన్ నోయల్ టాటా, మరికొందరు ట్రస్టీల ఆందోళన.

# అంతర్‌రాష్ట్ర వాహన దొంగ అరెస్ట్

**10 లక్షల విలువైన వాహనాలు స్వాధీనం**

**పోలీస్ సిబ్బందిని అభినందించిన సీపీ రష్మీ పెరుమాళ్**





**సిద్ధిపేట బ్యూరో, ఆగస్టు 6(నినాదం):** వికారాబాద్ జిల్లా, భోంరస్పేట మండలానికి చెందిన ఓలా క్యాబ్ డ్రైవర్ అంగోత్ తుల్జా (34) బాధితుడు 3 జూలై 2026 రోజున కుకునూర్పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయబడింది. ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం.. జూలై 2, 2026 రాత్రి 8:00 గంటల సమయంలో ఎల్‌బి నగర్ ఫ్లైఓవర్ కింద క్యాబ్ బుకింగ్ కోసం వేచి ఉండగా పెండ్యాల సుదర్శన్ (32) తండ్రి కోటయ్య, వృత్తి కారు డ్రైవర్, ఖానాపూర్ గ్రామం, బిజినెపల్లి మండలశీ, నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన నిందితుడు వచ్చి కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వెళ్ళాలని కారు మాట్లాడుకున్నాడు. అక్కడి నుండి కొమురవెల్లి వెళ్ళి దర్శనం ముగించుకున్నాక, అర్ధరాత్రి 01:00 గంటల ప్రాంతంలో ఆకలిగా ఉందనడంతో కుకునూర్పల్లి వైపు హోటల్ వెతుకుతూ ప్రయాణించారు. మంగోల్ ఎక్స్ రోడ్ వద్ద డ్రైవర్ తుల్జా మూత్ర విసర్జన కోసం కారు పక్కన ఆపగా, "ఏసి బంద్ చేయకు" అని చెప్పిన నిందితుడు, డ్రైవర్ కారు దిగగానే కారు (టి ఎస్ 34 టి బి 7506) ను వేగంగా నడుపుకుంటూ పరారయ్యాడు. గజ్వేల్ ఏసిపి నర్సింలు పర్యవేక్షణలో ఎస్ఐ బాలకృష్ణ సిసిటివి కెమెరాల పరిశీలన, సాంకేతిక సమాచారం ఆధారంగా కుకునూర్పల్లి పోలీసులు తీవ్రంగా శ్రమించి నిందితుడు పెండ్యాల సుదర్శన్‌ను అదుపులోకి తీసుకోవడం జరిగింది. విచారణలో నిందితుడు తన పాత నేరాలను మరియు ఇతర దొంగతనాల వివరాలను అంగీకరించినట్లు పోలీసులు పత్రిక ప్రకటనలో తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2019 గజ్వేల్ పరిధిలో ఒక రాజకీయనాయకురాలి వద్ద డ్రైవర్‌గా పనిచేస్తూ రూ. 50,000 దొంగిలించి మొదటిసారి జైలుకు వెళ్లినట్లు తెలిపారు. జైలు నుండి విడుదలయ్యాక గజ్వేల్, నర్సింగి , ఎస్సార్ నగర్, చైతన్యపురి, ఖమ్మం టూ టౌన్, భద్రాచలం, మధురానగర్, మలకపేట, నకిరేకల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాల దొంగతనాలకు పాల్పడి పలుమార్లు చంచల్‌గూడ జైలుకు వెళ్ళాడన్నారు. జైలులో పరిచయమైన మిత్రులతో కలిసి ఖమ్మంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ హంటర్ బైక్‌ను దొంగిలించి ఒడిశాలో రూ. 30,000 కు విక్రయించాడన్నారు. అలాగే సత్యసాయి జిల్లా సోమందేపల్లి పరిధిలో బెంగళూరు వెళ్తామని చెప్పి టోయోటా ఎటియోస్ కారును (ఏ పి 31 టి పి 2556) కూడా డ్రైవర్‌ను మోసం చేసి ఎత్తుకొని వెళ్లినట్లు చెప్పారు.. కుకునూర్పల్లి పోలీసులు నిందితుడు పెండ్యాల సుదర్శన్ నుండి 10 లక్షల విలువైన వాహనాలు అయిన స్విఫ్ట్ డిజైర్ కారు, టోయోటా ఎటియోస్ కారు, మరియు హంటర్ బైక్‌ను స్వాధీనం చేసుకుని, నిందితుడిని న్యాయస్థానం ముందు జుడీషియల్ రిమాండ్ నిమిత్తం తరలిస్తున్నారని తెలియజేయడమైనది. నిందితుడిని పట్టుకోవడంలో కృషిచేసిన తొగుట సీఐ లతీఫ్, ఎస్ఐ బాలకృష్ణ , కానిస్టేబుల్ రమేష్, రాజు, శివ, రాజేష్, రత్నాకర్, చంద్రం, ఐటీ కోర్ కానిస్టేబుల్ శ్రీకాంత్ , నిందితుని పట్టుకోవడం లో సహకరించిన పోలీస్ సిబ్బంది అందరిని సిపి రష్మీ పెరుమాళ్ అభినందించారు.

## తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం
# ప్రొఫెసర్ జయశంకర్

**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ సింహపురి కాలనీలో కాల నీ వాసులు అంజనీ కుమార్ యాదవ్ , వేముల శ్రీనివాస్, దత్తాత్రేయ, ఎస్ శివారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ శ్రీ కె.పీ. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరిం చారు. అనంతరం విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, "మహనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం అన్నారు. ఆయన కలలు కన్న ప్రత్యేక తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడారని, ఆ మహనీయుని ఆశయాలను కార్య రూపంలోకి తీసుకురావడంలో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నాయకత్వం చారిత్రాత్మక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. జయ శంకర్ సార్ ఆశయాలు, కేసీఆర్ కృషి తెలంగాణ చరిత్ర లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఎమ్మెల్యే వివరించా రు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, అభిమానులు పాల్గొన్నారు.

## మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ
# సెల్ వైస్ చైర్మన్‌గా దస్తగిరి ఖాన్ నియామకం

**కొలను హనుమంత రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న దస్తగిరి ఖాన్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (నినాదం):** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్‌గా దస్తగిరి ఖాన్ నియమితులైన సందర్భంగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారిని ఆయన నివాసంలో కలిసి నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం దస్తగిరి ఖాన్, హన్మంతా రెడ్డిని శాలువాతో సత్కరించి ఆశీస్సులు పొందారు. హన్మంత రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతం, మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం డివిజన్ అధ్యక్షులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, టిపిసిసి మైనారిటీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వలి భాయ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయండి

**కీసర సీఐ ఆంజనేయులు**



**కీసర, ఆగస్టు 6, (నినాదం):** కీసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మీసురక్ష సైబర్ నేరాల బారిన పడిన బాధితులు ఆందోళన చెందకుండా వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కీసర పోలీసులు కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే అధికారిక నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే సమాచారం అందిస్తే డబ్బు నిలిపివేసే అవకాశాలు మెరుగుపడతాయని కీసర సిఐ ఆంజనేయులు ఈ సందర్భంగా తెలిపారు.

## నాగారం అభివృద్ధి పనులపై
# ఐఏఎస్ అధికారులతో చర్చ



**కీసర, ఆగస్టు 6, (నినాదం) :** జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి నాగారం డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లసాని భూమయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి, కౌకుంట్ల జీవన్ రెడ్డి, గండి శ్రీశైలం గౌడ్, దొడ్డి బాలనర్సింహ, గండి ఓంప్రకాష్ గౌడ్, అలాగే వివిధ కాలనీల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగారం పరిధిలోని విజయపూర్ కాలనీ, సింహపూర్ కాలనీలకు బ్రిడ్జ్ నిర్మాణానికి పరిపాలనా ఆమోదం (సాంక్షన్) లభించింది. అదేవిధంగా వివిధ కాలనీలలో పార్కుల అభివృద్ధి పనులకు కూడా జోనల్ కమిషనర్ రాధికా గుప్తా ఆమోదం తెలిపారు. నాగారం డివిజన్ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ అభివృద్ధి పనులకు ఆమో దం తెలిపిన జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్ కి నాగారం డివిజన్ ప్రజల తరఫున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నమని తెలిపారు.

## చీటింగ్ కేసులో
# వ్యక్తి రిమాండ్

**వికారాబాద్, ఆగస్టు 6(నినాదం ):** చీటింగ్ కేసు విషయంలో ఓ వ్యక్తిని రిమాండ్ కు తరలించిన సంఘటన జిల్లా పరిధిలోని మోమిన్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఎస్సై భరత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్, మేకల నగేష్, మేకల శోభారాణి గ్రామ పరిధిలోని మంతెన కృష్ణంరాజు భూమిలో పలుమార్లు దౌర్జన్యంగా ప్రవేశించి బెదిరిస్తూ భూమి సాగు చేసుకోకుండా అడ్డుపడినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఈ విషయంపై పలుమార్లు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయినట్లు గుర్తించగా, గురువారం నాడు మేకల శ్రీనివాసును, వికారాబాద్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి సమక్షంలో హాజరపరచగా న్యాయస్థానం ఆ వ్యక్తికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించి జైలుకు పంపించాలని ఆదేశించగా, ఆ వ్యక్తిని జైలుకు పంపించనైనదని ఎస్సై భరత్ భూషణ్ తెలిపారు.

## కొత్తగడి బాలికల గురుకుల పాఠశాలను
# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్, ఆగస్టు 6(నినాదం ):** జిల్లా కేంద్రం పరిధిలోని కొత్తగడి బాలికల గురుకుల పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని టీ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల పాఠశాల, కళాశాలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, పలువురు విద్యార్థులు టీసీలు ఎందుకు తీసుకున్నారని ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు మధ్యలోనే చదువు మానేయడం లేదా ఇతర విద్యాసంస్థలకు వెళ్లే పరిస్థితులు ఎందుకు ఏర్పడ్డాయో సమగ్రంగా సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ప్రవేశాలు, హాజరు, డ్రాపౌట్‌లు, టీసీల జారీకి సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించారు . విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, వసతి, భోజనం తదితర అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిర్యాదులకు కారణమైన అంశాలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి, ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు, హాస్టల్, వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మమేకమై వారి విద్యాభ్యాసం, ఆరోగ్యం, వసతి, మెనూ ప్రకారం భోజనం ఉండాలని, భోజన నాణ్యతపై ఆరా తీశారు. కిచెన్, స్టోర్ రూమ్, టాయిలెట్స్, పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు ప్రతి విద్యార్థినికి అందేలా అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు లెక్చరర్ గా మారి లెక్కలు బోధించి వారితో సమాధానాలు చెప్పించారు. పాఠశాలలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరించి, విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, కళాశాల ప్రిన్సిపాల్ సాయి లత, ఎస్సి వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక
# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

**కలెక్టర్ ప్రతీక్ జైన్**

**కలెక్టరేట్‌లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**





**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 6 ( నినాదం ):** తెలంగాణ రాష్ట్ర సాధనను జీవిత లక్ష్యంగా చేసుకుని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైద్ధాంతిక బలాన్ని అందించి, తన జీవితాన్ని తెలంగాణ ప్రజల హక్కుల కోసం అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన ఆశయాలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటాయని పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని చారిత్రక, సామాజిక, ఆర్థిక ఆధారాలతో ప్రపంచానికి వివరించిన దార్శనికుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, ఉద్యమకారుడిగా ఆయన చేసిన సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తెలిపారు. అదనపు కలెక్టర్ సంగీత మాట్లాడుతూ, జయశంకర్ ఉద్యమ నాయకుడిగానే కాకుండా తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహా మేధావి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సైద్ధాంతిక దిశానిర్దేశం చేసిన ఆయన రచనలు, ఉపన్యాసా లు, పరిశోధనలు ఉద్యమానికి అపారమైన మేధో బలాన్ని అందించాయని పేర్కొన్నారు. విద్యారం గంలో ఆయన చేసిన సేవలు, సమానత్వం, ప్రాంతీయ న్యాయం, సామాజిక చైతన్యంపై చేసిన అధ్యయనాలు నేటి యువతకు మార్గదర్శ కంగా నిలుస్తాయని అన్నారు . అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ చూపిన విలువలు, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి స్ఫూరిదాయ కమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబ డిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**చిట్కుల్ గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ**

**ఘన స్వాగతం పలిగిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.. గ్రామ ప్రజలు**





**పటాన్చెరు, ఆగస్టు 06 (నినాదం):** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలనీ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో నిర్వహించిన గ్రామ దేవతల బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్ వెంకటేష్, ఆంజనేయులు, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, మేరాజ్ ఖాన్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**ఎమ్మెల్యే జిఎంఆర్**

**పటాన్చెరులో ఘనంగా జయంతి వేడుకలు**

**విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు**





**పటాన్చెరు, ఆగస్టు 06 (నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తొలి, మలి విడత ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందిస్తూ, ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా జయశంకర్ సార్ చిరస్మరణీయులని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలన్న ఆకాంక్షతో ఆయన చేసిన కృషి, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుల్లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రగణ్యులని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని పటాన్చెరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, వెంకటేష్, షకీల్, ధనరాజ్ గౌడ్, రామ్మోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో రూ.82 లక్షల సిఎంసి
# నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం

**ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం**

**కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్‌పల్లి 294వ డివిజన్ "డి" పోచంపల్లి గ్రామంలో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో సిఎంసి నిధుల నుండి రూ. 82 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం కొలను హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. మంజూరైన పనుల్లో సురక్ష గ్రీన్ మెడోస్ రోడ్డు అభివృద్ధికి రూ. 20 లక్షలు, గాయత్రీ ఇండస్ట్రీస్ 66 నుండి హోలీ చైల్డ్ స్కూల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 15 లక్షలు, మేడ్చల్ రోడ్డు నుండి గాయత్రీ నగర్ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 32 లక్షలు, యూజీడీ పనులకు రూ. 15 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా హన్మంత రెడ్డి మాట్లాడు తూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, డివిజన్‌లోని ప్రతి కాలనీ, ప్రతి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగు ణంగా మరిన్ని అభివృద్ధి పనులను మంజూ రు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ అమరం ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ రామగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు తిరుపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు సదానంద్, కాలనీ నాయకులు కిషన్ రెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గిరి వర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (నినాదం) :** భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన గిరివర్ధన్ రెడ్డి కి స్థానిక బిజెపి ముఖ్య నేతలు కలిసి శాలువాలు కప్పి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. గిరి వర్ధన్ రెడ్డికి అభినందనలు తెలిపిన వారిలో జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు మల్లారెడ్డి తోపాటు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రం మున్సిపల్ సేల్ కో కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, నందనం దివాకర్, బక్క శంకర్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు జెకె శేఖర్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి నాయకులు జిల్లా నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, బిజేవైఎం నాయ కులు, వివిధ మోర్చా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలియ జేశారు.



# నాగారంలో మహంకాళి బోనాల మహోత్సవాలకు ముఖ్య అతిథులకు ఆహ్వానం





**కీసర, ఆగస్టు 6, (నినాదం):** ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్‌లో ఆగస్టు 9న జరగనున్న శ్రీ మహంకాళి బోనాల మహోత్సవాల సందర్భంగా నిర్వహించే పాలాహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి రామోదర్ రాజనరసింహ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనిల్ రెడ్డి, కందాడి అంజి రెడ్డిని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు, సీనియర్ నాయకులు చిన్నంరాజు, సతీష్ గౌడ్, గణపురం కొండల్ రెడ్డి, తాలీం పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పారమిత విద్యార్థుల ఎంపిక

**జిల్లా స్థాయి పోటీల్లో మూడు స్వర్ణ, ఆరు రజత, ఒక కాంస్య పతకాలతో సత్తాచాటిన పారమిత విద్యార్థులు**

**కరీంనగర్, ఆగస్టు6(నినాదం ):** కరీంనగర్‌లోని పారమిత ఉన్నత పాఠశాల, పారమిత లిటిల్ జీనియస్ విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీ ల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపి యన్‌షిప్‌కు అర్హత సాధించారు. విద్యార్థులు 3స్వర్ణ, ఆరు రజత, ఒక కాంస్య పతకాలు సాధించి విశేష ప్రతిభ చాటారని పాఠశాల ప్రధా నోపాధ్యా యులు ప్రశాంత్, కవిత ప్రసాద్ తెలిపా రు. జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థిని వి. సిరిచందన జావెలిన్ త్రోలో స్వర్ణ పతకం సాధించింది. మొదటి తరగతి విద్యా ర్థిని గాలి శ్రేయాన్షి 150 మీటర్లు, 60 మీటర్ల పరుగు పందేల్లో రెండు స్వర్ణ పతకాలు గెలుచు కోగా, ఇల్లందుల అయాన్ బ్రాడ్‌జంప్‌లో స్వర్ణ పతకం సాధించాడు. ఉమ్మే హని (400 మీటర్ల పరుగు), ఆయేషా పర్వీన్ (60 మీటర్ల పరుగు), శనిగరపు తేజవర్ధన్ (60 మీటర్ల పరుగు, బ్రాడ్ జంప్), ఆరోహి గోనె (200 మీటర్ల పరుగు), విలాస్ కస్తూరి (బ్రాడ్‌జంప్) రజత పతకాలు సాధించగా, తన్వి శ్రీ కాంస్య పతకం దక్కించు కుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వీరు పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్‌రావు, వినోదరావు, వి. యు. ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్,




కవిత ప్రసాద్, బాలాజీ, సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు జిలానీ, చామ నపల్లి మ హేష్, సాదుల రజిత అభినందించారు.

# నగరపాలక సంస్థలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**జయశంకర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి: డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**కరీంనగర్, ఆగస్టు6 (నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్ (మాజీ మేయర్) యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి సైద్ధాంతిక బలాన్ని అందించి, తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో రగిలించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సిద్ధాంతకర్తగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంతో పాటు అంతకుముందు జరిగిన ఉద్యమాల్లోనూ కీలక పాత్ర పోషించారని, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను వివరిస్తూ పలు గ్రంథాలను రచించారని గుర్తుచేశారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్లు సాగాని కొమురయ్య, సరిల్ల రాజకుమారి ప్రసాద్,



అదనపు కమిషనర్ ఆయాజ్, ఉప కమిషనర్లు ఖాదర్ మొహియుద్దీన్, వేణుమాధవ్, పశువైద్య అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్

**జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**



**కరీంనగర్, ఆగస్టు6(నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి మార్గదర్శకుడైన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ టవర్ సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన కృషి, అందించిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో బలంగా నాటడంతో పాటు యువత, విద్యార్థులను ఉద్యమం వైపు నడిపించిన గొప్ప సిద్ధాంతకర్తగా ఆయన నిలిచారని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న సామాజిక తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన మార్గంలో నడవడమే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, కార్పొరేటర్ వంగల పవన్, వాసాల రమేష్, చంద్రశేఖర్, జితేందర్, సహనియమిత సభ్యుడు బల్విందర్ సింగ్, కన్నె కృష్ణ, కటకం లోకేష్, గొట్టిముక్కుల రమణ, నాంపల్లి శ్రీనివాస్, బంగారు రాజేంద్రప్రసాద్, గుజ్జేటి శివ, ఉప్పరపెల్లి శ్రీనివాస్, ఆడిచర్ల రాజు, తనుకు సాయికృష్ణ, పాదం శివరాజ్, దేవరకొండ అజయ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారడైజ్‌లో జయశంకర్ జయంతి

**తెలంగాణ సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఫాతిమారెడ్డి**



**కరీంనగర్, ఆగస్టు6(నినాదం):** రేకుర్తిలోని పారడైజ్ పాఠశాలలో గురువారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో పాఠశాల ఛైర్మన్ డాక్టర్ బి. ఫాతిమా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధననే జీవిత లక్ష్యంగా భావించి, ఆ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. ఆయన ఆశయాలు, సేవలు భావితరాలకు స్ఫూర్తి దాయకమని పేర్కొంటూ, విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జార్జ్--పారడైజ్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ బి. ఫాతిమా రెడ్డి, పారడైజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. వసంత, ఉప ప్రధానోపాధ్యాయుడు ఎ. మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణను

## వంద శాతం పూర్తి చేయాలి

**క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం**



**కరీంనగర్, ఆగస్టు6 (నినాదం):** జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వంద శాతం పూర్తిచేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని జిల్లా కాం గ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో ఆయన భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టిందని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గానికి తొలి విడతలో 3,500, రెండో విడతలో మరో 2,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు, హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా రూ. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే వంటగ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని పార్టీ శ్రేణులు సమర్థంగా తిప్పికొట్టాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. నాయకులంతా ఐకమత్యంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహిస్తా మని ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# శిశు ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష....



**మల్లాపూర్, ఆగస్టు 06 (నినాదం) :** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట అంగన్‌వాడీ కేంద్రం లో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యత, శిశు సంరక్షణ పై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు ఆమెటి శ్రీలత మాట్లాడుతూ, పుట్టిన శిశువుకు రెండు గంటల లోపు ముర్రుపాలు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి, చిన్నారులు అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయని వివరించారు. తల్లిపాలు బిడ్డకు సహజసిద్ధమైన వరమని, ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి శిశువులకు అందించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ తేలు నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణీలు, బాలింతలకు టీహెచ్ఆర్ (టేక్ హోమ్ రేషన్) పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, అంగన్‌వాడీ టీచర్లు ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# జీవితాంతం ఉద్యమించిన మహనీయుడు జయశంకం

**జయశంకర్ చూపిన ఉద్యమ మార్గంలో నడవాలి: బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణరావు**

**కరీంనగర్, ఆగస్టు6(నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త, స్వరాష్ట్ర స్వాప్నికుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణరావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జీవి రామకృష్ణరావు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రొఫెసర్ జయశంకర్ మార్గదర్శకత్వంలోనే ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు.



“నీళ్లు, నిధులు, నియామకాలు” తెలంగాణకే దక్కాలనే లక్ష్యంతో జీవితాంతం ఉద్యమించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, శాతవాహన విశ్వవిద్యాలయం బీఆర్ఎస్వీ ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్, కేమసారం తిరుపతి, నగర బీఆర్ఎస్వీ అధ్యక్షుడు బొంకూరి మోహన్, నారదాసు వసంత్‌రావు, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్, నయీం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో వరుసగా వెలుగులోకి వస్తున్న అవినీతి వ్యవహారాలు..

**ఆత్మకూర్ జీపీఓ ఏసీబీ వలలో..సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించిన కేసులో కొనసాగుతున్న దర్యాప్తు**







**మెట్‌పల్లి, ఆగస్టు 6: (నినాదం) :** మెట్ పల్లి ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన రెండు వేర్వేరు వ్యవహారాలు వరుసగా వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు ఆత్మకూర్ గ్రామపంచాయతీ గ్రామ పాలన అధికారి (జీపీఓ) లంచం స్వీకరిస్తున్న సమయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడినట్లు అధికారులు ప్రకటించగా, మరోవైపు మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో భూ రిజిస్ట్రేషన్ పత్రాల వ్యవహారానికి సంబంధించిన కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఏసీబీ విడుదల చేసిన వివరాల ప్రకారం, జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామపంచాయతీలో గ్రామ పాలన అధికారిగా పనిచేస్తున్న మాతే రాజేష్ (37), ఫిర్యాదుదారుడి పట్టాదారు పాస్‌బుక్‌లో పేరు సవరణకు సంబంధించి ఉన్నత రెవెన్యూ అధికారికి పంపాల్సిన విచారణ నివేదికను అనుకూలంగా సమర్పిస్తానని చెప్పి రూ. 5 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదు ఆధారంగా కరీంనగర్ ఏసీబీ యూనిట్ అధికారులు గురువారం వల పన్ని, జీపీఓ కార్యాలయంలో లంచం స్వీకరిస్తున్న సమయంలో ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అధికారుల కథనం ప్రకారం, ఫిర్యాదుదారుడు సూచన మేరకు లంచం మొత్తాన్ని అధికారి హ్యాండ్‌బ్యాగ్‌లో ఉంచగా, అనంతరం ఆ బ్యాగ్‌లో నుంచి రూ. 5 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిర్వహించిన రసాయన పరీక్షల్లో అనుకూల ఫలితం వచ్చినట్లు ఏసీబీ వెల్లడించింది. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు, ప్రత్యేక ఏసీబీ న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపింది. కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉందని పేర్కొంది. మరోవైపు, ఇటీవల మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో జరిగి నట్లు ఆరోపణలు వచ్చిన భూ రిజిస్ట్రేషన్ వ్యవహా రంలో నకిలీ పత్రాలు, ఫోర్జరీ చేసిన సంతకాలు, నకిలీ ముద్రల వినియోగంపై నమోదైన కేసులో ఒక డాక్యుమెంట్ రైటర్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఇతర అంశాలపై కూడా దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఈ వ్యవహారంలో తుది నిర్ధారణకు రావడం సాధ్యం కాదని అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఈ రెండు వేర్వేరు ఘటనలు వెలుగులోకి రావడంతో ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆరోపణలపై నిష్పాక్షికంగా విచారణ పూర్తి చేసి, చట్టప్రకారం బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**లంచం డిమాండ్ చేస్తే ఏసీబీకి సమాచారం ఇవ్వండి**

ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేసినట్లయితే టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ సూచించింది. అలాగే వాట్సాప్ 9440446106, ఫేస్‌బుక్‌లో తెలంగాణ ఏసీబీ, ఎక్స్ (మాజీ ట్విట్టర్)లో ఏవశ్రీఖఅస్త్రుఖుూజదీ ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని తెలిపింది. ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఏసీబీ వెల్లడించింది.

# జనసేన ఆత్మీయ సభను విజయవంతం చేయాలి

**ఆగస్టు 9న కరీంనగర్‌లో జిల్లా స్థాయి సమావేశం ఉమ్మడి జిల్లా నాయకుడు కందుల రాజిరెడ్డి**

**కరీంనగర్,ఆగస్టు6(నినాదం):** 9న కరీంనగర్‌లో నిర్వహించనున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన ఆత్మీయ సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఉమ్మడి జిల్లా నాయకుడు కందుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక భగత్‌నగర్‌లోని శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహించిన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వాసర గార్డెన్ లో జరగనున్న ఆత్మీయ సభకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్‌కే సాగర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఉదయం 8 గంటలకు చల్మెడ ఆనందరావు ఆస్పత్రి ఎదురుగా నూతన జనసేన పార్టీ పార్లమెంటు స్థాయి



కార్యాలయాన్ని ప్రారంభించి, అనంతరం ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. కోర్టు చౌరస్తాలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, మార్కెట్ రోడ్డులోని అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, అక్కడి నుంచి వాసర గార్డెన్‌కు ర్యాలీగా చేరుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం కరీంనగర్‌కు చెందిన పొలాస వాసు నాగరాజు, ఖమ్మం శ్రీనివాస్, తిరుపతి సాయి గణేష్, అర్జున్ స్వామితో పాటు సుమారు 50 మంది జనసేన పార్టీలో చేరగా, కందుల రాజిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ నాయకులు కాసరాజు, వీర్ల శ్రీనివాసరావు, మహాదేవ్ రాజ్‌కుమార్, పొన్నాల తిరుపతి, వేణుగోపాల్ రెడ్డి, జంగ మహేష్, రేగుల హరీష్, గాలిపెల్లి కుమార్, అన్వేష్ రెడ్డి, కందగట్ల సరూప, వేముల శిరీష, శకుంతల, సుజాతతో పాటు జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెన్ జీ స్టిక్కర్ కాంపెయిన్

**జమ్మికుంటఆగస్టు 6 (నినాదం):** యువజన కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు పంజాల అ- రవింద్ ఆధ్వర్యంలో శాంతియుతంగా జెన్ జీ స్టిక్కర్ క్యాంపైన్ ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కో ఇంచార్జి యశస్వి జైస్వాల్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు థామస్ పాల్గొన్నారు. ప్రజాస్వామ్యం, జవాబుదారీతనం రాజ్యాంగ విలువల కోసం తమ గళాన్ని పెంచి ప్రభుత్వం నుండి సమాధానం వచ్చేవరకు ఈ పోరాటం చేస్తాం . ఈ ప్రచారం ప్రజల గొంతును విస్మరించలేరని కేంద్ర ప్రభుత్వానికి ఒక రిమైండర్. ఉద్యమం కొనసాగుతుంది. యువత మాట్లాడుతూనే ఉంటుంది. ఈ కార్యక్రమనికి యూత్ కాంగ్రెస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు , జిల్లా కార్యదర్శిలు అజయ్ ,రేవంత్, అసెంబ్లీ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, మండల అధ్యక్షులు శ్రీకాంత్, శ్రీకాంత్ , అసెంబ్లీ ఉపాధ్యక్షులు చిన్నల శ్రీకాంత్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శనిగరం తరుణ్ కుమార్, ఉమ్మడి సందీప్, మండల ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ , విష్ణువర్ధన్, అరుణ్, రాచపల్లి సాగర్ , సుమన్, రోహిత్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాచపల్లి వంశీ అజిత్ నాయకులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబాలకు వరం

## సీఎం సహాయనిధి

**ప్రతి గడపకు సంక్షేమం-ప్రతి ఇంటికి అభివృద్ధి**

**సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్..**



**జమ్మికుంట, ఆగస్టు 6 (నినాదం):** ప్రజలకు ఉపయోగపడే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రజలకు త్వరగా అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గడపకు సంక్షేమాన్ని, ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు ప్రజాపాలన ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం ఇల్లంద కుంట మండల పరిధిలోని ఇల్లందకుంట మండలం, చిన్న కోమటిపల్లి, టేకుర్తి, బూజునూరు, రాచపల్లి, మల్లన్నపల్లి, శ్రీ రాముల పల్లి, కనగర్తి, లక్ష్మాజీ పల్లి, మల్యాల, వాగొడ్డు రామన్నపల్లి గ్రామాల్లో 24 చెక్కులను దాదాపు ఎనిమిది లక్షలు విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా ఇంటి, ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పట్టణాల్లో, గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు ప్రజలు తమ వద్దకు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందిస్తున్నామని, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఇదే సూచన చేశామని తెలిపారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడమని, ఈ సందర్భంగా శ్రీరాములపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవాలయ ఛైర్మెన్ రామారావు, మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, జిల్లా అధికార ప్రతినిధులు, డైరక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జయశంకర్‌కు ఘన నివాళులు

**తెలంగాణ సాధనలో ఆయన త్యాగం**

**భావితరాలకు స్ఫూర్తి: మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్, ఆగస్టు6(నినాదం ):** తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలు, ఉద్యమ స్ఫూర్తి, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధననే జీవిత ధ్యేయంగా చేసుకుని నిరంతరం పోరాడిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. తెలంగాణ సమాజానికి ఆయన అందించిన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వంగల పవన్, గొట్టిముక్కల వెంకటరమణ, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామోజు రవీంద్రాచారి, శ్రీమంతుల సదాశ్రీ, తిప్పారపు శ్రీనివాస్, గద్దె జగదీశ్వరాచారి, కట్ట రవీందర్, కనపర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో

## హరిత ఉత్సవం

**పర్యావరణ పరిరక్షణ ప్రతి విద్యార్థి బాధ్యత,**

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, ఆగస్టు6 (నినాదం):** స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాలలో గురువారం హరిత ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లా డుతూ, చెట్లను సంరక్షిం చడం, పెంచడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని, వాటి ద్వారా సమాజంలో కాలుష్యాన్ని నియంత్రించ వచ్చని అన్నారు. ప్రకృతిని ప్రేమించడం, పర్యావర ణాన్ని పరిరక్షించడం ప్రతి విద్యార్థి బాధ్యత అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే హరిత ప్రదర్శన, వ్యర్థ పదార్థాలతో వినూత్న వస్తువుల తయారీ, మొక్కల ప్రదర్శన, హరిత పోస్టర్ల ప్రదర్శన, పర్యావరణ ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలను ఆకట్టుకునేలా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలు, పోస్టర్లను డాక్టర్ నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఆకుపచ్చని దుస్తుల్లో పాల్గొన్న విద్యార్థులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, ప్రాంగణాన్ని హరిత అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు తొలి వరం

- రాజుపేటలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు
- గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలపై అవగాహన



**ములుగు ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం):** వెంకటాపురం మండలం రాజుపేట ఆరోగ్య ఉపకేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉపకేంద్ర వైద్యాధికారి డాక్టర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించడం, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తిని అందిస్తాయని, తల్లికి కూడా పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. కార్యక్రమంలో గర్భిణీలకు రక్తపోటు, బరువు, రక్తహీనత పరీక్షలు నిర్వహించి, పోషకాహారం, ఐరన్-ఫోలిక్ యాసిడ్, కాల్షియం మాత్రల వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య విద్యాధికారి జయశ్రీ, సహాయ నర్సు చంద్రలీల, ఆశా కార్యకర్తలు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చివరగా తల్లిపాల ప్రాధాన్యంపై ప్రమాణం చేయించి కార్యక్రమాన్ని ముగించారు.

## తెలంగాణ యుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి

### - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాళులు



**నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం ):** తెలంగాణ యుద్ధ నౌక ,ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయం(ఇందిరా భవన్)లో గద్దర్ త్రపటానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం రాత్రింబగళ్లు తన గొంతుతో గలమెత్తిన మహోన్నత వ్యక్తి అని ఆయన అన్నారు. గద్దర్ జీవితం మొత్తం తాడిత పీడిత ప్రజల కోసమే పని చేశారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం గద్దర్నీ గోరంగా అవమానించిందని దానికి తెలంగాణ ప్రజానీకం తగిన విధంగా బుద్ధి చెప్పారని ఆయన విమర్శించారు. గద్దర్ కలలుగన్న సామాజిక తెలంగాణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ గార్లు, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కష్టకాలంలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ అండ



**కోదాడ/అనంతగిరి, ఆగస్టు 6(నినాదం):** ఇటీవల మృతి చెందిన పెరుమాళ్ల వెంకన్న కుటుంబానికి చనుపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురు వారం రూ.15 వేల ఆర్థిక సహాయం అందజే శారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు ముస్కు మధుసూదన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబా నికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుంద ని భరోసా ఇచ్చారు. కష్టకా లంలో బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడం కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా భావిస్తామని అన్నారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొ న్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## వెంకట్‌రెడ్డి చిత్రపటానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాళి




**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 6 (నినాదం ):** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దుప్పలపల్లి రోడ్డులో ఉన్న శ్రీ శుభం కన్వెన్షన్ హాల్‌లో మాజీ కౌన్సిలర్ అలుగుబెల్లి వనజాత భర్త, పులిమామిడి మాజీ సర్పంచ్ అలుగుబెల్లి వెంకట్ రెడ్డి దశదిన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై అలుగుబెల్లి వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ జెడ్పీటీసీలు గుమ్మల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అలుగుబెల్లి వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## విద్యార్థులను కించపరిచేలా మాట్లాడడం సరికాదు

### -బిఆర్ఎస్‌వి భాగం నాయకులు బంటు సందీప్



**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 6 (నినాదం ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన క్రిమినల్ వేస్ట్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని టిఆర్ఎస్వి భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు బంటు సందీప్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి హుందాతనంగా మాట్లాడాలని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు రియంబర్స్మెంట్ విడుదల చేయడం చేతకాని ప్రభుత్వం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం సరికాదని విమర్శించారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

### -హనుమకొండ ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి



**హన్మకొండ,ఆగస్టు6, (నినాదం):** ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఇన్చార్జి కలెక్టర్ రవి, డిఆర్వో శ్రీనివాస్, అధికారులు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిదాయకం అని హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదారని, ప్రొఫెసర్ జయశంకర్ అధికారికంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఉద్యమాల వెనుక మేధావుల పాత్ర ప్రధానంగా ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ఎన్నో ఉద్యమాలలో ఉపాధ్యాయుల పాత్ర, సైద్ధాంతిక మార్గదర్శకం ద్వారా విజయవంతం అయ్యాయని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విలీనం అయిన తర్వాత తెలంగాణ ప్రాంత వెనుకబాటుతనాన్ని 1952లోనే గుర్తించి 1969లో వచ్చిన తొలి దశ తెలంగాణ ఉద్యమంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఆచార్య జయశంకర్ క్రియాశీలక పాత్రను పోషించారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి శ్వాసగా నిలిచి, తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకోవడంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సేవలు మనకెంతో స్ఫూర్తిదాయకమన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధి పథంలో ఉద్యోగులు మరింత కష్టపడి పనిచేయాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయం, తదితర అంశాల్లో మిగతా రాష్ట్రాల కంటే ముందంజలో ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు చేయూతనం దిస్తూ ఆచార్య జయశంకర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు ముఖ్యపాత్ర వహించాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మహేందర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**మిర్యాలగూడ ఆగస్టు 6( నినాదం ):** గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి అధికా రులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల మనలను పొందాలని మిర్యాలగూడ శాస నసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. గురు వారం మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని దామర చర్ల, మిర్యాలగూడ, వేములపల్లి మండ లాలలో నిర్వహించిన గ్రామపంచాయతీ అభి వృద్ధి మరియు సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై జరిగిన మండల ప్రజా పరిషత్ సమీక్షా సమావేశాలలో పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీలు గ్రామాభి వృద్ధికి మూలస్తం భాలుగా నిలవా లంటే అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచే యాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, పచ్చదనం పెం పు, ప్రజలకు మెరుగైన సేవలందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారు లకు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభి వృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు గ్రామపంచా యతీల పరిపాలనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.

# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం




**మిర్యాలగూడ ఆగస్టు 6 (నినాదం):** మిర్యాలగూడ రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు గురువారం సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో క్లాస్‌రూమ్ ఫర్నిచర్, క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రోటరీ క్లబ్ మిర్యాలగూడ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు, క్రీడా అవకాశాలు కల్పించడం వారి సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ మిర్యాలగూడ నిరంతరం ముందుండి సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్, పట్టణ అధ్యక్షులు మోయిజ్, కోడిరెక్క ఇంద్ర కుమార్, కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, రోటరీ క్లబ్ ప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ కోసం తల్లిపాలను ప్రోత్సహిద్దాం



**చింతపల్లి, ఆగస్టు 6 (నినాదం):** తల్లిపాలు ప్రతి శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని, పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి బాటలు వేయవచ్చని మండలంలోని గడియ గౌరారం గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పుట్టిన శిశువుకు మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం వైద్యుల సూచనల మేరకు అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలు కొనసాగించడం వల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. తల్లిపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడమే కాకుండా తల్లుల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. ప్రతి కుటుంబం తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి, తల్లులను ప్రోత్సహించాలని ఆమె పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అదిరాల కృష్ణయ్య, అంగన్వాడీ సూపర్వైజర్ ప్రసన్న లక్ష్మి, డా. మనీషా, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, తల్లిపాల అవసరం, శిశు సంరక్షణ, పోషకాహారం, పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగమళ్ళ కవిత యాదగిరి, గుండెబోయిన సైదులు, కంబాలపల్లి మహేశ్వరీ శేఖర్, తంగేళ్ళ ముత్యాలు జంగయ్య, ఉజ్జిని అంజల్ రావు, అంగన్వాడీ టీచర్లు వీణ, లక్ష్మి, వెంకటమ్మ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ సుమలత, అరుణ జ్యోతి, ప్రకాశ్, రమేష్, గ్రామ ప్రజలు, మహిళలు, గర్భిణులు, బాలింతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు తెలంగాణకు శాశ్వత స్ఫూర్తి



**భూపాలపల్లి, ఆగస్టు 6( నినాదం) :** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్తగా, తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సేవలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం భూపాలపల్లి జిల్లాను "జయశంకర్ భూపాలపల్లి జిల్లా"గా నామకరణం చేసిందని, అలాగే ప్రతి సంవత్సరం ఆగస్టు 6న రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించడం ఆయనకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే తెలిపారు. జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్, జిల్లా కలెక్టర్ లోకల్ బాడీస్ విజయలక్ష్మి, జిల్లా అధికారులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్,మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ మరియు ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న భారీ వరద





### 2,42,645 క్యూసెక్కుల ఇన్ ఫ్లో 29 గేట్లు ఎత్తివేత

**అమరచింత, ఆగస్టు 6, (నినాదం):** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి భారీ వరద కొనసాగుతోంది. వరద ఉధృతి పెరగడంతో ప్రాజెక్టు అధికారులు గురువారం ఉదయం 29గేట్లను ఎత్తి కృష్ణానదిలో భారీగా నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 2,42,645 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. ఇందులో అధిక భాగం నీటిని 29 గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే జూరాల జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుండగా, సాగునీటి కాలువలు, లిఫ్ట్ పథకాల ద్వారా కూడా అవసరమైన మేరకు నీటిని వదులుతున్నారు. మొత్తం 2,40,319 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు నుంచి దిగువకు విడుదల అవుతోంది. జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా, ప్రస్తుతం 317.48 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 7.608 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అంటే ప్రాజెక్టు దాదాపు నిండే స్థితికి చేరుకుంది. భారీగా నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. నదిలోకి చేపల వేటకు వెళ్లరాదని, నది ఒడ్డున అనవసరంగా సంచరించవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత విద్యా సామాగ్రి పంపిణీ



**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం):** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సులోచన రాణి బ్యాగు షూస్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం డిజిటల్ బోధన మరియు ఎన్నో ఉచిత సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్ పొందుతున్నారని అన్నారు. అదేవిధంగా ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం ఇటీవల నీటిలో సీటు సాధించిన విద్యార్థిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిజి ఎంట్రన్స్ లో ప్రతిభ చాటిన విద్యార్థిని



**కోదాడ రూరల్,ఆగస్టు 6(నినాదం):** మండలంలోని ఎర్రవరం గ్రామానికి చెందిన బూర బాల భవిత శ్రీ పీజీ ఎంట్రన్స్ ఫుడ్ న్యూట్రిషన్ అండ్ డయాటిక్స్ విభాగంలో రాష్ట్ర 22వ ర్యాంకు సాధించారు . ఇటీవల ఏపీ పీజీ ఫలితాలలో కూడా ఆమె ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదో ర్యాంక్ సాధించారు. భవిత శ్రీ ఇటీవలే హైదరాబాదులోనే కస్తూర్బా గాంధీ మహిళా డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థినీ స్టేట్ ర్యాంక్ సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు, హర్షం వ్యక్తం చేశారు..

## అన్యాయానికి గురి చేస్తున్న కాంట్రాక్టర్లు



**మిర్యాలగూడ ఆగస్టు 6 (నినాదం ):** మిర్యాలగూడలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లో హామాలీలుగా పనిచేస్తున్న వారిని కాంట్రాక్టర్లు అన్యాయం చేస్తున్నారని ఐఎన్టియుసి అధ్యక్ష కార్యదర్శులు విజయ నాయక్, పాండు నాయకులు తెలిపారు. గురువారం స్థానిక ఎఫ్సిఐ గేట్ ముందు కాంట్రాక్టర్ హమాలినితో చేసుకున్న ఒప్పందాన్ని రాతపూర్వకంగా అగ్రిమెంట్ చేయాలని కోరుతూ ధర్నా చేసి నిరసన తెలిపారు. గత ఏడాదిన్నరగా ఎటువంటి రాతపూర్వక ఒప్పందం చేసుకోకుండా కాంట్రాక్టర్ పని చేసుకుని లబ్ధి పొందుతున్నారని హమాలీలను అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణం కాంట్రాక్టర్ ఆమాలులతో ఒప్పందం చేసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎఫ్సిఐ ఏఎంకు సమర్పించారు. కార్యక్రమంలో హామాలి సంఘం నాయకులు మేరావత్ విజయ నాయక్, బాలోజీ నాయక్, పాండు పాల్గొన్నారు.

## ప్రజా భద్రతే లక్ష్యం.. ఓవర్‌లోడ్‌పై కఠిన చర్యలు

### -ఎంవీఐ జిలానీ హెచ్చరిక



**కోదాడ, ఆగస్టు 6(నినాదం):** కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల పరిధిలో ప్రజా భద్రత దృష్ట్యా అధిక లోడుతో సరుకు రవాణా చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ ఎంవీఐ జిలానీ హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ...మోటారు వాహనాల చట్టం ప్రకారం అనుమతించిన పరిమితిలోనే సరుకును లోడ్ చేయాలని, టార్పాలిన్‌తో పూర్తిగా కప్పి భద్రంగా రవాణా చేయాలని సూచించారు. అధిక లోడుతో వాహనాలను రహదారులపైకి పంపితే వాహన యజమానులు, డ్రైవర్లతో పాటు అలాంటి లోడింగ్‌కు సహకరించే సిమెంట్ పరిశ్రమలు, గనులు, క్రషర్లు, గిడ్డంగులు, ఇతర లోడింగ్ కేంద్రాలపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఎంవీఐ జిలానీ తెలిపారు.

# మొక్క నాటితేనే భావి తరాలకు భద్రమైన భవిష్యత్

### కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 6 (నినాదం):** భావితరాలకు ఆరోగ్యకరమైన, కాలుష్య రహిత వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే తదితర అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులకు చెట్లే శాశ్వత పరిష్కారమని పేర్కొంటూ, నేడు నాటిన చిన్న మొక్క రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, చల్లని నీడ, ఆరోగ్యవంతమైన జీవితాన్ని



అందించే మహావృక్షంగా ఎదుగుతుందని అన్నారు.

# జయశంకర్ ఆశయాలే భావితరాలకు దిక్సూచి

### మేయర్ ధర్ని మధుకర్

**మంచిర్యాల, ఆగస్టు 6 (నినాదం):** ఆచార్య తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ మధుకర్ పేర్కొన్నారు. గురువారం జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ కోసం నిస్వార్థంగా పోరాడిన మహనీయుని సేవలను స్మరించుకుంటూ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్ తదితరులు జయశంకర్ చిత్రపటానికి




పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.
ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా వినిపించిన మహనీయుడిగా ఆయనను అభివర్ణించారు. ఆయన ఆశయాలు, త్యాగాలు, విలువలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జీవితం యువతకు ఆదర్శమని, సమాజం కోసం జీవించడం, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించడం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగడం ఆయన జీవితం నేర్పిన గొప్ప సందేశమని మేయర్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
తెలంగాణ కోసం ఒక వ్యక్తి కలగన్న స్వప్నం కోట్లాది ప్రజల ఆకాంక్షగా మారి రాష్ట్ర ఆవిర్భావానికి దారితీసిందని, అలాంటి మహనీయులను స్మరించుకోవడం అంటే వారి ఆశయాలను కొనసాగించడమేనని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్, అసిస్టెంట్ కమిషనర్ రాజ్ కుమార్, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణానికి కోటి 50 లక్షల రూపాయల నిధులు

### టెండర్ ప్రక్రియ పూర్తి త్వరలో పనులు ప్రారంభం

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**నిర్మల్ ప్రతినిధి /ముధోల్ , ఆగస్టు 6 (నినాదం ):** ముధోల్ నియోజకవర్గం లో ఆలయాల నిర్మాణానికి కోటి 50 లక్షల రూపాయల నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ సైతం పూర్తి అయినట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. నిధులు మంజూరు కావడంతో పాటు టెండర్ ప్రక్రియ సైతం పూర్తి కావడం జరిగిందని పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. ముధోల్ మండలంలోని జగదాంబ సేవాలాల్ టెంపుల్ ఎడ్ బిడ్ తండాకు 22 లక్షల 14,311 రూపాయల నిధులు, కుబీర్ మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ కు 8,28,494 నిధులు, బాసర మండలం లోని దోడాపూర్ గ్రామంలో మహాదేవ్ మందిర కళ్యాణ మండపానికి 22 లక్షల 75 వేల రూపాయల నిధులు, నర్సాపూర్ మండలంలోని గొల్లమాడ బీరప్ప ఆలయ పునర్నిర్మాణానికి 18 లక్షల 33 వేల రూపాయల నిధులు, తానూర్ మండలంలోని హంగిర్గా గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి 32 లక్షల 71,963 రూపాయల నిధుల తో పనులు దక్కించుకోవడం జరిగిందన్నారు. గ్రామ ప్రజల కోరిక మేరకు ఆలయాల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని సంబంధిత శాఖ మంత్రి విన్నవించడంతో నిధులు ఇచ్చారన్నారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి మంత్రులకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

# ఘనంగా తుడుం దెబ్బ ఆవిర్భావ దినోత్సవం

### కౌటాలలో జెండా ఆవిష్కరణ

### ఆదివాసీ హక్కుల అమలుకు డిమాండ్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మడావి సంతోష్ తుడుం దెబ్బ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ.. 1996లో ఏర్పాటైన తుడుం దెబ్బ సంస్థ ఆదిమ గిరిజనుల హక్కుల సాధన, పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. జి.ఓ. నెం.3, పోడు భూముల సమస్యల పరిష్కారం, 1/70 భూముల బదిలీ నియంత్రణ చట్టం, ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం, పీసా (PESA) చట్టం, అటవీ హక్కుల చట్టం (FRA-2006)లను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసులపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమ భూ ఆక్రమణలు, హక్కుల ఉల్లంఘనలను అరికట్టి, రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేసి ఆదివాసులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి సిడాం సురేష్, ఆత్రం సత్తయ్య, మరిచాకె బండు, వీర్దండి గ్రామ అధ్యక్షుడు మడావి బాబురావు, తలాండి దిలీప్, తుడుం దెబ్బ కార్యకర్తలు, ఆదివాసి నాయకులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అలాగే కౌటాల మండలంలోని వీర్దండి, తుమ్మిడి హేటి గ్రామాల నుంచి వచ్చిన ఆదివాసులు కూడా కార్యక్రమంలో పాల్గొని ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

# రూ.14 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలి

### చదువు పూర్తయినా చేతికి రాని సర్టిఫికెట్లు

**మంచిర్యాల, ఆగస్టు 6 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాలలో ఫీజుల బకాయిలు బీజేపీ లడాయి పేరుతో యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండె, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌తో పాటు పలువురు విద్యార్థులు కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో రాష్ట్ర ప్రభు



త్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని అన్నారు. చదువు పూర్తయినా తమ శ్రమకు తగిన ఫలితం దక్కక యువత తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం రాజకీయా లకు కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాధాన్యం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. "విద్యార్థి చదువు పూర్తయిన రోజు ఆనందం కావాలి... ఆందోళన కాదు" అనే భావనతో బీజేపీ చేపట్టిన ఈ నిరసనలో పలువురు నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెప్పిందే చేసి చూపించిన రెండో వార్డ్ కౌన్సిలర్ రాజ మల్లయ్య

### ప్రజల సమస్యకు వెంటనే పరిష్కారం

### లో వోల్టేజ్‌కు గుడ్‌బై

### కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్, ఆగస్టు 06 (నినాదం):** సుల్తానాబాద్ మున్సిపాలి టీ 2వ వార్డు రజక్ నగర్‌లో ప్రజలను చాలా కాలంగా వేధిస్తున్న లో వోల్టేజ్ సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. ప్రజల అవస రాలను దృష్టిలో ఉంచు కుని ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫా ర్మర్‌ను మున్సి పల్ చైర్మన్ బిరుదు కృష్ణ, కౌన్సిల ర్లు గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత కుమార్, విద్యుత్ శాఖ ఫోర్‌మెన్ మామిడి శంకర య్య పటేల్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమై న, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందిం చేందుకు మున్సిపాలిటీ, విద్యుత్



శాఖ సమన్వ యంతో పనిచేస్తు న్నట్లు తెలిపారు. కొత్త ట్రాన్స్ ఫార్మర్‌తో లో వోల్టేజ్ సమస్య పూర్తిగా తొలగి గృహాలు, చిన్న వ్యాపారాలు, ఇతర విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని పేర్కొన్నారు. సమస్యను వేగంగా పరిష్కరించిన మున్సిపల్ చైర్మన్, రెండో వార్డ్ కౌన్సిలర్, విద్యుత్ శాఖ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆల్ఫోర్స్‌లో అంబరాన్నంటిన బోనాల సంబరాలు

### పోతరాజు విన్యాసాలు.. అమ్మవారి వేషధారణలో విద్యార్థుల సందడి...

### ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి..







**సుల్తానాబాద్, ఆగస్టు 06 (నినాదం):** సుల్తానాబాద్‌లోని ఆల్ఫో ర్స్ పాఠశాలలో గురు వారం బోనాల పండుగను విద్యార్థులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణ లో విద్యార్థినులు బోనాలను తలపై మోసుకుం టూ ఊరేగింపు గా పాల్గొనగా, పోతరాజు విన్యా సాలు, అమ్మవారి వేషధారణలో విద్యార్థులు ప్ర త్యేక ఆకర్షణగా నిలిచి పాఠశాల ఆవరణను పండుగ వాతావరణంతో నింపేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడు తూ తెలంగాణ ప్రజల ఆ రాధ్య దైవమైన అమ్మవారికి ఆషాఢమాసంలో భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి కుటుంబ సుఖసం తోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించ డం బోనాల పండుగ విశిష్టత అని తెలిపారు. ఒకప్పుడు హైదరాబాద్‌కే పరిమితమై న ఈ పండుగ కు రాష్ట్రవ్యాప్తంగా విశేష ఆదరణ లభించడంతో ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. తె లంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరా లకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది పాఠశాలలో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తు న్నామని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అ ధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొని బోనాల సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి : కలెక్టర్ హరిత

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య జయశంకర్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కలెక్టర్ మాట్లాడుతూ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడిగా జయశంకర్ నిలిచారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్దే అనిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి. అహ్మద్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రతినిధి



అలీబిన్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇక నుంచి కాగిత రహిత విధానంలోనే

# ఐఎఫ్ ఎం ఎస్ బిల్లులు సమర్పించాలి

### జిల్లా ఖజానా అధికారి సరోజ

**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 06 ( నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొ చ్చిన కాగిత రహిత విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐఎఫ్ఎంఎస్ ద్వారా పేపర్‌లెస్ బిల్లుల సమర్పణ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని జిల్లా ఖజానా అధికారి సరోజ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధిన బిల్లులన్నిటినీ ఆగస్ట్ 15 వ తేదీ నుండి ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలని ఆమె వివరించారు. ఈ విధానం అన్ని ప్రభుత్వ శాఖలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. జిల్లా లోని అందరూ డ్రాయింగ్



అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్స్(ఐఐూం) ఇకపై బిల్లులను ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలన్నారు. బిల్లులతో పాటు అవసరమైన స్కాన్ చేసిన ఆధార పత్రాలను తప్పనిసరిగా జత చేయాలి అని తెలిపారు. సమర్పించే పత్రాలన్నీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం - 2000 ప్రకారం చెల్లుబాటు అయ్యే డిజిటల్ సంతకంతో ధృవీకరించాలని పేర్కొన్నారు. 15 ఆగస్టు 2026 నుంచి ట్రెజరీ కార్యాలయాలకు హార్డ్ కాపీ బిల్లులను (కాగిత రూపంలో) సమర్పించరాదని వివరించారు. జిల్లాలోని అన్ని ఉపకోశాధికారి కార్యాలయ అధికారులు (ఎస్టీవో) తమ పరిధిలోని అన్ని కార్యాలయాలకు ఈ ఆదేశాలను తెలియజేసి అమలు చేయాలి అని ఆదేశించారు. ఈ నిర్ణయం ద్వారా బిల్లుల సమర్పణ, పరిశీలన, ఆమోద ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలోనే నిర్వహించబడుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు పౌష్టికాహారం

### ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలి

### గర్రెపల్లిలో ఘనంగా అన్నప్రాశన కార్యక్రమం

### సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్

**సుల్తానాబాద్, ఆగస్టు06 (నినాదం):** అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లలకు పౌష్టికాహారం ల భిస్తుందని గర్రెపల్లి సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామపంచాయతీ ఆధ్వ ర్యంలో చిన్నారుల ఆరో గ్యం, పోషకా హారంపై అవగాహన కల్పించే ఉద్దే శంతో అన్నప్రాశన కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల కు సంప్రదా య బద్ధంగా అన్నప్రాశనం చేయించి ఆశీర్వదిం చారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యకర మైన ఎదుగు దలకు సమతుల్య పోషకాహారం ఎంతో అవసరమని, తల్లిదండ్రులు అంగ న్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్విని యోగం చే సుకో



వాలని సూచిం చారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, సీఏలు, ఆశా కార్యకర్తలు, తల్లులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు స్వర్ణలత, మాధవి, రమాదేవి తదితరులు కార్యక్రమాన్ని విజయ వం తంగా నిర్వహించారు.

# జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా చేపట్టాలి

### అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) :** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు (రేషనలైజేషన్) ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మార్మాట్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్



సమావేశ మందిరంలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి పాఠశాలలో అవసరానికి అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపులు చేపట్టాలని సూచించారు. సర్దుబాటు ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలు, ఉపాధ్యాయుల సీనియారిటీ, విద్యార్థుల సంఖ్య వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని న్యాయబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, జిల్లాలోని వివిధ మండలాల మండల విద్యాధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాలాపై పాగా.. ప్రజలకు శాపంగా కబ్జా..

### కాలువ కబ్జాతో బఫర్ జోన్ గల్లంతు

**మంచిర్యాల, ఆగస్టు 6 (నినాదం):** నస్పూర్ పట్టణంలోని నరసయ్య భవన్ ఎదురుగా ఉన్న ప్రధాన వర్షపు నీటి కాలువ ఇప్పుడు ఆక్రమణల బారిన పడింది. కాలువకు ఇరువైపులా ఉండాల్సిన బఫర్ జోన్ పూర్తిగా కనుమరుగవుతుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల రక్షణ కోసం ఉద్దేశించిన ఖాళీ ప్రదేశం క్రమంగా నిర్మాణాలుగా మారిపోతుండ గా, సంబంధిత అధికారులు మాత్రం ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారనే విమర్శలు వినిపిస్తు న్నాయి. ఒకప్పుడు భారీ వర్షాలు కురిసినా నీరు సాఫీగా వెళ్లిపోయే ఈ కాలువ, ప్రస్తుతం వెడల్పు తగ్గిపోవడంతో నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. స్వల్ప వర్షానికే కాలువ పొంగిపొర్లి



సమీప రహదారులు, ఇళ్లు నీట మునిగే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు చెబుతున్నారు. కాలువ బఫర్ జోన్‌పై అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ వాటిని అడ్డుకునే చర్యలు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో నిర్మాణాలకు అనుమతులు ఎలా లభించాయి? బఫర్ జోన్‌ను ఎవరు కాపాడాలి? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వ్యక్తమవు తున్నాయి. పట్టణాభివృద్ధి పేరుతో సహజ నీటి మార్గాలను ఆక్రమించడం వల్ల భవిష్యత్తులో వరద ముప్పు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాలువల వెడల్పును యథాతథంగా ఉంచడం, బఫర్ జోన్‌ను సంరక్షించడం, ఆక్రమణలను వెంటనే తొలగించడం ద్వారానే ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడవచ్చని వారు సూచిస్తున్నారు. ప్రజల సమస్య తీవ్రరూపం దాల్చకముందే రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి కాలువ అసలు హద్దులను గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని బఫర్ జోన్‌ను పునరుద్ధరిస్తేనే భవిష్యత్తులో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయవ డుతు న్నారు. ప్రజల భద్రత కంటే ఆక్రమణలకే ప్రాధాన్యం ఇస్తే, రానున్న వర్షాకాలాల్లో నస్పూర్‌లోని ఈ కాలువ మరో పెద్ద విపత్తుకు కారణమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# సమాధులపై నిర్మాణాలా..?

## ఆటోనగర్ ఆశలు అడియాశలేనా!... పట్టణ యువతతో వక్ఫ్ కమిటీ చైర్మన్ సమావేశం

## నినాదం వరుస కథనాలపై స్పందన

**నాగర్ కర్నూల్ ఆగస్టు 6 (నినాదం):**
నాగర్‌కర్నూల్: సమాధుల స్థలంలో నిర్మాణాలు చేపట్టడంపై, ఆటోనగర్ నిర్మాణం జాప్యంపై నినాదం దినపత్రికలో వచ్చిన వరుస కథనాలకు స్పందన లభించింది. వక్ఫ్ కమిటీ చైర్మన్ నాసర్ మొయ్యొద్దీన్ పట్టణానికి చెందిన ముస్లిం యువతతో సమావేశమై వారి అభిప్రాయాలు, డిమాండ్లను తెలుసుకున్నారు.





సమావేశంలో యువత పలు డిమాండ్లను కమిటీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. యు-కాంప్లెక్స్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, వక్ఫ్ కార్యాలయాన్ని తరలించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. అలాగే గతంలో హామీ ఇచ్చిన ఆటోనగర్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, అందులో నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన యువతకు, స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటోనగర్ ఏర్పాటుతో ఎంతోమంది యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ ఆశలను నీరుగార్చవద్దని పలువురు యువకులు కోరారు.. వక్ఫ్ బోర్డు కు సంబంధించిన ఏదైనా షాపు నిర్మాణాలు జరిపే ముందు కచ్చితంగా అందరికీ తెలియజేసి టెండర్ పద్ధతి ద్వారా నిర్వహించాలని కోరారు.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణతో పాటు వాటి అభివృద్ధి కూడా పారదర్శకంగా జరగాలని పేర్కొన్నారు. సమాధుల మధ్యన ఉన్న ఈద్గా స్థలంలో యు కాంప్లెక్స్ నిర్మిస్తే రేపటి తరాలకు స్మశాన వాటిక స్థలం సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు.

యువత ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తాం యువత వ్యక్తం చేసిన అభిప్రాయాలను వక్ఫ్ కమిటీ చైర్మన్ నాసర్ మోయొద్దీన్ సానుకూలంగా స్వీకరించారు. యువత ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని, వారి సమస్యలను సంబంధిత స్థాయిలో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఆటోనగర్ నిర్మాణం, యు-కాంప్లెక్స్ ప్రతిపాదన, వక్ఫ్ కార్యాలయం తరలింపు అంశాలపై స్పష్టత ఇవ్వాలని యువత కోరడంతో సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.అనంతరం యు కాంప్లెక్స్ నిర్మాణం వెనక్కి తగ్గాలని ఆటో నగర్ నిర్మాణం వెంటనే చేపట్టి యువతకు ఉపాధి కల్పించాలని ప్రస్తుతం ఉన్న వక్ఫ్ ఆఫీస్ అక్కడే ఉంచి ఆఫీసు పైన ఉన్న షాప్ రెండు కలిపి ఆఫీసును విశాలంగా చేయాలని వక్ఫ్ కమిటీ అధ్యక్షునికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఖాజా బాబా మహమ్మద్ పాషా గౌస్ పాషా ఎండి నసీర్ అసిన్ పాషా మహమ్మద్ గౌస్ మహమ్మద్ రియాజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులందరికీ ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి కృషి

## సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి ఆగష్టు 06 (నినాదం)**
ర్యాలంపాడు, చిన్నోనిపల్లి, నాగర్ దొడ్డి పునరావాస గ్రామాల్లోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు పేర్కొన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆర్ అండ్ ఆర్ కేంద్రాల్లో సదుపాయాలపై కలెక్టర్, ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పునరావాస గ్రామాల్లో నిర్వాసితులందరూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు సహకారం అందిస్తామన్నారు. ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ గ్రామంలో ఇండ్ల నిర్మాణానికి ఇంకా 5 ఎకరాల భూమిని సేకరించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్లాట్లను మంజూరు చేస్తామన్నారు. ఆయా పునరావాస గ్రామాల్లో అంతర్గత రహదారులు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్, తదితర మౌలిక సదుపాయాలన్నీ కల్పించడం జరుగుతుందన్నారు. పాఠశాలల భవన నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఆలయాల నిర్మాణం, ఇతర పనులన్నింటినీ వేగవంతం చేసి నిర్వాసిత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున



వరద నీరు వస్తుండడంతో జూరాల కుడి కాలువ పరిధిలో ఆయకట్టు రైతులు వరి సాగు చేస్తే పంట చేతికొచ్చే వరకు నీటి విడుదల విషయంలో, చివరి డిస్ట్రిబ్యూటరీతో పాటు ఆర్డీఎస్ లింక్ కాలువలకు నీళ్లు అందించే విషయంపై నీటి పారుదల శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు సూచించడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు. నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు స్పందిస్తూ రైతులు వరి సాగు చేయడం, పంటలు చేతికొచ్చే వరకు నీటి లభ్యత ఆధారంగా కాలువలకు నీటిని విడుదల చేసే అంశాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ప్రకటన విడుదల చేస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్డిఓ శ్రీనివాసరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, సర్వే ఏడి నూకరాజు, ఇతర ఇరిగేషన్ అధికారులు, సంబంధిత మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశా నుంచి తెలంగాణకు నైనీ బొగ్గు

## సింగరేణి చరిత్రలో స్వర్ణాధ్యాయం



### 4000 టన్నుల తొలి బొగ్గు చేరిక

### ఎస్టీపీపీలో చారిత్రక వేడుక

### రాష్ట్ర విద్యుత్ అవసరాలకే తొలి ప్రాధాన్యం: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**మంచిర్యాల, ఆగస్టు 6 (నినాదం):**
సింగరేణి చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం ఆవిష్కృతమైంది. ఒడిశా రాష్ట్రంలోని సింగరేణి నైనీ బొగ్గు గని నుంచి లోడ్ చేసిన తొలి బొగ్గు రైల్వే రేకు సుమారు 1,131 కిలోమీటర్ల ప్రయాణం పూర్తి చేసి గురువారం ఉదయం మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్టీపీపీ) కి చేరుకుంది. ఇతర రాష్ట్రంలోని సింగరేణి గని నుంచి తెలంగాణ రాష్ట్రానికి బొగ్గు సరఫరా కావడం సంస్థ చరిత్రలో ఇదే తొలిసారి కావడంతో ఎస్టీపీపీలో పండుగ వాతావరణం నెలకొంది.

**భట్టి విక్రమార్క శుభాకాంక్షలు**
ఈ సందర్భంగా విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు వీడియో సందేశం ద్వారా సింగరేణి యాజమాన్యం, అధికారులు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.
రాష్ట్ర విద్యుత్ అవసరాలే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని, తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తి ద్వారా రాష్ట్ర ప్రగతికి తోడ్పడుతున్న సింగరేణి, ఇప్పుడు ఒడిశాలోని తన నైనీ గని నుంచి కూడా తెలంగాణకు బొగ్గు ను తీసుకురావడం చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. సింగరేణి విస్తరణకు, బలోపేతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డితోపాటు యావత్ క్యాబినెట్ కృషి చేస్తోందన్నారు. సింగరేణి సంస్థ పటిష్టత, విస్తరణకు ప్రజా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ఇటీవల తాడిచెర్ల-2 బ్లాక్, మణుగూరు డిప్‌సైడ్ బ్లాక్ల ను సంస్థకు సాధించామని తెలిపారు. సింగరేణి తెలంగాణకే పరిమితం కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలు, విదేశాలకు విస్తరించాలని, క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ రంగంలోనూ అడుగుపెట్టాలన్నారు. ప్రపంచంలో అత్యుత్తమ మైనింగ్ సంస్థలతో పోటీపడేలా సింగరేణిని అంతర్జాతీయ సంస్థగా తీర్చిదిద్దుతామన్నారు.

**59 బాక్సుల్లో 4000 టన్నుల బొగ్గు**
నైనీ సమీప హిందోల్ రైల్వే సైడింగ్‌లో లోడ్ చేసిన తొలి రైల్వే రేకులో 59 BOXN వేగన్ల ద్వారా సుమారు 4000 టన్నుల జి-10 గ్రేడ్ బొగ్గు తెలంగాణకు చేరింది. ఈ బొగ్గును రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం వినియోగించనున్నారు.
ఒడిశా నుంచి తెలంగాణకు తొలి బొగ్గు రవాణా విజయవంతం కావడంలో సహకరించిన తెలంగాణ ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం, భారతీయ రైల్వేలు, సంబంధిత అధికారులు, ఉద్యోగులకు సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
తొలి రైల్వే రేకుకు ఘన స్వాగతం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి చేరుకున్న తొలి నైనీ బొగ్గు రైల్వే రేకుకు సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ&ఎం) శ్రీ ఎం. తిరుమలరావు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కోల్ యార్డులో బొగ్గు అన్‌లోడింగ్ ప్రక్రియను ప్రారంభించారు.

**రాష్ట్ర ప్రయోజనాలకే పెద్దపీట**
ఈ సందర్భంగా డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) శ్రీ ఎం.తిరుమలరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ విద్యుత్ అవసరాలకు పెద్దపీట వేస్తూ నైనీ గని నుంచి బొగ్గు సరఫరా ప్రారంభించామని చెప్పారు. ఇప్పటి వరకు సింగరేణి ఇతర రాష్ట్రాలకు బొగ్గు సరఫరా చేసిందని, అయితే ఇప్పుడు ఇతర రాష్ట్రంలోని తన గని నుంచి స్వరాష్ట్రానికి బొగ్గు తరలించడం సంస్థ చరిత్రలో అరుదైన ఘట్టమని పేర్కొన్నారు.
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో ఇటీవల తాడిచెర్ల-2, మణుగూరు డిప్‌సైడ్ బ్లాకులు సంస్థకు లభించాయని, త్వరలో మరికొన్ని గనులను కూడా సింగరేణికి సాధించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి సంస్థ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

**800 మెగావాట్ల కొత్త ప్లాంట్ త్వరలో**
డైరెక్టర్ (ఈ&ఎం) శ్రీ ఎం. తిరుమలరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం రాష్ట్ర విద్యుత్ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రస్తుతం మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ యూనిట్ నిర్మాణంలో ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడి శ్రీ సిహెచ్ చిరంజీవి గారు, ఎస్టిపిపి జీఎం శ్రీ ఎం. నరసింహా రావు గారు, జిఎం (ఈ & ఎం) శ్రీ సూర్యనారాయణ రాజు గారు, గుర్తింపు కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ శ్రీ, వీరభద్రం గారు, ప్రాతినిధ్య కార్మిక సంఘం నాయకులు, కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మీపతి గౌడ్, ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



## పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

**నిర్మల్ ప్రతినిధి, ఆగష్టు 06 ( నినాదం ):**
జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొన్నారు. మొదటగా అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా ఆయన మాట్లాడుతూ, ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ఉద్యోగులు, మేధావులు, కళాకారులకు, తెలంగాణ ప్రజానీకానికి తెలియజెప్పి, స్వరాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆనాటి కాలంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముందుండి నడిపించారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధికారులు సమిష్టి కృషితో అభివృద్ధి చేసినప్పుడు ఆయనకి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. తెలంగాణ జాతి హితం కోసం ఎన్నో రచనలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి మేధావుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. నేటి తరం వారికి ప్రొఫెసర్ జయశంకర్ గొప్పతనాన్ని తెలియజేయాలని తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆలోచనలు మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.
ఈ జయంతి వేడుకలలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సి కార్పొరేషన్ శంకర్, డిఈఓ భోజన్న, జిల్లా ఖజానా అధికారి సరోజ, ఎల్డిఎం రామ్ గోపాల్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కింగ్ జాకీ క్వీన్..

## మూవీపై ఆసక్తికర అంశం

### అనుష్క కోసం 12 ఏళ్ల క్రితం- రాసిన కథగా ప్రచారం

ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు.

NINADAM CINEMA

# మెటర్నిటీ బ్రేక్‌లో దీపికా

## చకచకా రాకా మూవీ షూటింగ్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నిటీ బ్రేక కారణంగా అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' షుటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నిటీ బ్రేకనూముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షుటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ప్లాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షుటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పదుకొణెకు సంబంధించిన షుటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సినిమాలో దీపికా పదుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం. ఆమె పాత్ర చుట్టూనే కథలో ప్రధాన మలుపులు తిరుగుతాయని టాక వినిపిస్తోంది. అందుకే షుటింగ్ ప్రారంభ దశలోనే ఆమె సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేసినట్లు తెలుస్తోంది.భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రాకా' ఒకటిగా నిలిచింది. భారీ తారాగణం, హై టెక్నికల్ స్టాండర్డ్స్, భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షుటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుండటంతో, సినిమా విడుదల కూడా నిర్ణయించిన సమయానికే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# తండ్రి నాగబాబుతో వరుణ్ తేజ్ బరి

## కూతురు నిహారిక నిర్మాతగా యదువంశీ మూవీ


మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు ముందు చిత్రబృందం జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తుండగా, తాజాగా ఓ ఇంటర్వ్యూలో వరుణ్ తేజ్ తన తదుపరి సినిమా గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. తొలిసారిగా తన తండ్రి నాగబాబుతో కలిసి ఒకే సినిమాలో నటించబోతున్నట్లు ప్రకటించారు. నాగబాబు నటుడిగా చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్, సాయిధరమ్ తేజ్ సహా మెగా కుటుంబానికి చెందిన పలువురు హీరోలతో కలిసి నటించారు. అయితే ఆశ్చర్యకరంగా తన కుమారుడు వరుణ్ తేజ్‌తో మాత్రం ఇప్పటివరకు పూర్తి స్థాయి సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకోలేదు. గతంలో 'హ్యాండ్స్ అప్' సినిమాలో వరుణ్ తేజ్ చిన్ననాటి పాత్రలో కనిపించినప్పటికీ, తండ్రీకొడుకుల మధ్య ఒక్క కాంబినేషన్ సీన్ కూడా లేదు.ఇప్పుడు ఆ లోటును 'బరి' సినిమా భర్తీ చేయనుంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్, నాగబాబు కలిసి నటించడమే కాకుండా, ఇద్దరి మధ్య కీలకమైన కాంబినేషన్ సీన్లు కూడా ఉంటాయని వరుణ్ వెల్లడించారు. తండ్రితో కలిసి నటించడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభూతిగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇక 'బరి' చిత్రాన్ని నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రాళ్లు' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యదు వంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల కాలికి గాయం కారణంగా విశ్రాంతి తీసుకున్న వరుణ్ తేజ్, పూర్తిగా కోలుకున్న తర్వాత 'బరి' షుటింగ్ ప్రారంభం కానుందని తెలిపారు. తొలిసారి రియల్ లైఫ్ తండ్రీకొడుకులు వెండితెరపై కలిసి కనిపించనున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టపై మెగా అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. 'కొరియన్ కనకరాజు' తర్వాత వరుణ్ తేజ్ కెరీర్‌లో 'బరి' మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# నవంబర్ 6న రామాయణ విడుదల

## అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం




నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందే కథలను సృష్టించగల సామర్థ్యం భారతీయ సినిమాకు ఉందని చెప్పారు. రూ.4000కోట్లతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ నటించగా.. సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు.



# ఆవారపన్‌కు సీక్వెల్ రెడీ

**2007లో విడుదలైన క్లాసిక యాక్షన్ డ్రామా 'ఆవారపన్'. ఇమ్రాన్ హష్మీ, దిశాపటానీ నటించిన ఈ సినిమాకు 19 ఏళ్ల తర్వాత సీక్వెల్ తెరకెక్కింది. ఆగస్టు 14న ఈ 'ఆవారపన్ – 2' థియేటర్‌లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. శివమ్ పండిట్ పాత్రలో ఇమ్రాన్ తిరిగి వస్తున్నాడంటూ వీడియోను పంచుకుంది. నితిన్ కక్కర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది.**

Printed, Published & Owned by B. Srinivas, Printed at RAHNUMA-E-DECCAN PRESS, H.No.12-2-837/A/3, Asifnagar, Hyderabad., Telangana-500028
Published at 6-3-439, Kisannagar, Karimnagar-505001(TS) Editor: B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787